
ఆంధ్రజ్యోతి
www.andhrajyothy.com
నిజామాబాద్
20
ఆదివారం
27 ఆగస్టు 2017



డిసెంబరులోగా భగీరథ పనులు పూర్తికావాలి



హైదరాబాద్‌లో అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్షిస్తున్న మంత్రి

- హైదరాబాద్‌లో మిషన్ భగీరథ పనులపై మంత్రి పోచారం సమీక్ష
- హాజరైన జిల్లా ఎంపీ, ఎమ్మెల్యేలు, అధికారులు
- రెండు జిల్లాల పరిధిలోనూ డిసెంబరు చివరి నాటికి పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం -7లో



ఇందల్వాయి తండా చిన్నవాగు వంతెన తెగిపోయి ఉధృతంగా ప్రవహిస్తున్న వర్షపు నీరు

జిల్లాలో భారీ వర్షం

- పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు
- చెరువుల్లోకి భారీగా చేరిన నీరు
- మంజీరా, హరిద్ర, గోదావరికి పెరిగిన వరద
- ఎస్సారెస్పీకి మళ్లీ మొదలైన ఇన్‌ఫ్లో
- ముందస్తు చర్యలకు సిద్ధమైన యంత్రాంగం

జిల్లాలో శుక్రవారం రాత్రి, శనివారం ఉదయం భారీ వర్షం పడింది. దీంతో జిల్లా వ్యాప్తంగా వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. చెరువుల్లో నీటిమట్టం పెరిగింది. కొన్ని చెరువుల అలుగులు, మత్తళ్లు దుంకుతున్నాయి. భారీ వర్షానికి కొన్ని చోట్ల పంటచేనులలో నీళ్లు నిలువగా, మరికొన్ని చోట్ల పంటలకు ఉపయోగపడే విధంగా వర్షం పడింది. నగరంతోపాటు పలు కాలనీలు జలమయమయ్యాయి. రోడ్లపై నీళ్లు నిలిచాయి. మరోవైపు ఎస్సారెస్పీ, నిజాంసాగర్‌లలోకి వరద ప్రవాహం మళ్లీ మొదలైంది. సింగీతం ప్రాజెక్టు నుంచి గేట్లను ఎత్తివేశారు. పోచారం ప్రాజెక్టు నిండుకుండలా మారింది. భారీ వర్షాలు వచ్చే అవకాశం ఉండడంతో మళ్లీ మంజీరా, హరిద్ర నదులకు భారీగా వరద వస్తోంది. కందకుర్తి వద్ద గోదావరి నదికి వరద పెరిగింది. మరో రెండు రోజుల పాటు ఇదే రీతిలో వర్షాలు పడే అవకాశం ఉండడంతో జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది.



....సెంటర్ స్ప్రెడ్‌లో



జిల్లా కేంద్రంలోని పోచమ్మగల్లిలో రవితేజ గణేష్ మండలి ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన 54 ఫీట్ల మట్టి మహా గణపతి

కొలువైన.. గణనాథుడు

- జిల్లాలో ఘనంగా ప్రారంభమైన గణేష్ నవరాత్రి ఉత్సవాలు
- గణనాథునికి భక్తుల నీరాజనాలు
- శోభాయమానంగా మారిన మండపాలు
- మట్టి గణపతుల ప్రతిష్ఠాపనపై ఆసక్తి చూపిన నిర్వాహకులు

....లోపలి పేజీల్లో

గణపతి నవరాత్రి ఉత్సవాలు శుక్రవారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా ప్రారంభమయ్యాయి. మేళ తాళాలతో ఊరేగింపుగా విఘ్నేశ్వరుడి ప్రతిమలను ప్రత్యేకంగా అలంకరించిన మండపాలకు తరలించి భక్తిశ్రద్ధలతో ప్రతిష్ఠాపన చేశారు. గణనాథుల తరలింపు ఊరేగింపుతో వీధులన్నీ కోలాహలంగా మారాయి. గణపతి బప్ప మోరియా నామస్మరణతో మార్మోగాయి. సర్వవిఘ్నాలను తొలగించు గణనాథా.. అంటూ భక్తులు ప్రత్యేక పూజలు జరిపారు. ప్రభుత్వం, స్వచ్ఛంధ సంస్థల పిలుపుమేరకు చాలా వరకు మట్టి గణపతుల ప్రతిష్ఠాపనకు మండళ్ల నిర్వాహకులు మొగ్గు చూపారు. (నిజామాబాద్ కల్చరల్)



రైల్వే పోలీసులు స్వాధీనం చేసుకున్న 114 కిలోల గంజాయి ప్యాకెట్లు

దేవగిరి ఎక్స్‌ప్రెస్‌లో..

గంజాయి పట్టివేత

- 114 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్న రైల్వే పోలీసులు
- 57 ప్యాకెట్లలో తరలిస్తున్న ఇరువురు మహిళా నిందితులు
- అదుపులోకి తీసుకున్న పోలీసులు -3లో

మున్సిపల్ కార్మికుల

సమ్మె బాట?!

- నిలిచిపోనున్న పారిశుధ్య, చెత్తసేకరణ సేవలు
- ఉమ్మడి జిల్లాలో 300 మంది కాంట్రాక్ట్ కార్మికులు
- న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని వేడుకోలు

2



బోధన్‌లో కమిషనర్‌కు సమ్మె నోటీసు అందజేస్తున్న మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులు

ఇంటర్వ్యూ
I.N.T.E.R.V.I.E.W

వృత్తి విద్యా కోర్సులతో ఉపాధి అవకాశాలు



● దాసరి ఒడ్డెన్న, నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల వృతి విద్యాధికారి..

నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో 13 వృత్తి విద్యా కళాశాలలో 16 కోర్సులు అందుబాటులో ఉన్నాయి. అన్ని కోర్సులకు సరిపడా అధ్యాపకులు ఉన్నారు. వృత్తి విద్యాకోర్సులు నేర్చుకోవడం ద్వారా స్వయం ఉపాధితో హైదరాబాద్, నిజామాబాద్ నగరాలల్లో ఉద్యోగ అవకాశాలు అందిపుచ్చుకోవచ్చు. విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా ప్రయోగాత్మ కంగా వృత్తివిద్యాకోర్సులను అందిస్తున్నామని నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల డీవీఈవో ఒడ్డెన్న 'ఆంధ్రజ్యోతి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

ఆంధ్రజ్యోతి: వృతి విద్యా కోర్సులతో ఎలాంటి ప్రయోజనాలు ఉన్నాయి? ప్రస్తుతం వృతి విద్యా కోర్సులకు డిమాండ్ ఎలా ఉంది?

డీవీఈవో: వృతి విద్యా కోర్సులతో అనేక ప్రయోజనాలు ఉన్నాయి. పోటీ ప్రపంచంలో ఉద్యోగ అవకాశాలు లేక ఎంతోమంది ఉన్నత చదువులు చదివిన వారు ఉద్యోగాల కోసం వెతుకుతున్నారు. వృత్తి విద్యాకోర్సులు నేర్చుకోవడం ద్వారా స్వయం ఉపాధితో ఉద్యోగ అవకాశాలు అందిపుచ్చుకోవచ్చు. ఎంతో మంది వృత్తివిద్యాకోర్సులు పూర్తి చేసుకున్న వారు ఉద్యోగాలలో స్థిరపడ్డారు. ప్రతి ఏటా వృత్తివిద్యాకోర్సుకు డిమాండ్ పెరుగుతుంది.

ఆంధ్రజ్యోతి: వృత్తివిద్యాకళాశాలలో మొత్తం ఎన్ని కోర్సులు అందుబాటులో ఉన్నాయి? కోర్సులకు సరిపడా అధ్యాపకులు ఉన్నారా? వసతుల మాటేంటి?

డీవీఈవో: నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలో అన్ని వృత్తి విద్యాకళాశాలలో అన్ని కోర్సులకు సరిపడా అధ్యాపకులు ఉన్నారు. విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా ప్రయోగాత్మకంగా వృత్తి విద్యాకోర్సులను అందిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలో కలిపి మొత్తం ఎన్ని వృతి విద్యా కళాశాలలు ఉన్నాయి? అవి ప్రత్యేక భవనాలలో కొనసాగుతున్నాయా? లేక ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లోనే కొనసాగుతున్నాయా?

డీవీఈవో: నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో మొత్తం 13వృత్తి విద్యా కళాశాలలు ఉన్నాయి. ఉభయ జిల్లాల్లో కలిపి వృత్తివిద్యా కళాశాల కోర్సులు ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లోనే కొనసాగుతున్నాయి. రెండు జిల్లాల్లో వృత్తి విద్యా కోర్సులకు సంబంధించి ప్రత్యేక కళాశాలలు లేవు.

ఆంధ్రజ్యోతి: ఉభయ జిల్లాలో ప్రతి ఏటా ఎంత మంది విద్యార్థులు ప్రవే శాలు పొందుతున్నారు? దరఖాస్తు చేసుకున్న వారికి సీట్లు కేటాయిస్తున్నారా?

డీఐఈవో: ఉభయ జిల్లాలోని 13 కళాశాలలో ప్రతిఏటా 4వేల మంది విద్యార్థులు వృత్తివిద్యా కోర్సులలో ప్రవేశాలు పొందేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. దరఖాస్తు చేసుకున్న వారందరికి తప్పకుండా సీట్లను కేటాయించి నాణ్యమైన విద్యను అందించేలా చర్యలు తీసుకుంటున్నాం.

ఆంధ్రజ్యోతి: వృత్తివిద్యాకోర్సులలో ప్రవేశం పొందడానికి కావాల్సిన విద్యార్హత ఏమిటీ? కోర్సులు పూర్తి చేయడానికి ఎంత సమయం పడుతుంది?

డీవీఈవో: వృత్తివిద్యాకోర్సులలో ప్రవేశం పొందడానికి పదో తరగతి ఉత్తీర్ణులైన వారు, ఇంటర్మీడియట్ పూర్తి చేసిన వృత్తి విద్యాకోర్సు ప్రవేశాలకు అర్హులు. రెండు నెలల నుంచి రెండు సంవత్సరాల వరకు వివిధ కోర్సులు విద్యార్థులకు అందుబాటులో ఉన్నాయి. తక్కువ సమయంలో ఉద్యోగ అవకాశాలు సంపాదించుకునే అవకాశం వృత్తివిద్యాకోర్సులతోనే సాధ్యం. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి. -బోధన్‌టౌన్



బోధన్‌లో మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు (ఫైల్)

సమ్మె బాటలో మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులు

'ఆంధ్రజ్యోతి' ఫోకస్

● ఉభయ జిల్లాల్లో 300మంది కాంట్రాక్ట్ కార్మికులు ● నిలిచిపోనున్న పారిశుధ్య,చెత్తసేకరణ సేవలు

బోధన్‌టౌన్: ప్రత్యేక రాష్ట్రం వస్తే కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ అన్న మాట వినిపించదు.. సమాన పనికి సమాన వేతనం అందిస్తాం.. ఉద్యోగులతో సమానంతో కార్మికులందరికీ వేతనాలు అందించమే లక్ష్యం.. ఈ మాటలు చెప్పింది ఎవరో కాదు స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సారే.. అంతే కాదు ఇటీవల స్వచ్ఛహైదరాబాద్ పేరిట చేపట్టిన కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు వెళ్లిన సీఎం కేసీఆర్ చెత్తచెదారం కంపును భరించలేక ముక్కుమూసుకుని మున్సిపల్ కార్మికులు దేవుళ్లతో సమానం.. వారి సమస్యలను తక్షణమే పరిష్కరిస్తానని మాటలతో మురిపించి మాయ చేశాడు.. మున్సిపల్ కార్మికులకు అభయం ఇచ్చిన సీఎం కేసీఆరే నేడు ఇచ్చిన హామీలను విస్మరించారని అసహనం వ్యక్తం చేస్తూ కార్మికులు సమ్మెబాట పట్టేలా చేశాయి.. మున్సిపాలిటీలలోని పలు కీలక విభాగాలలో కార్మికులు సంవత్సరాల తరబడి నుంచి పని చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక మాకు కూడా వేతనాలు పెరుగుతాయన్న గంపెడు ఆశతో కష్టాన్ని సైతం లెక్కచేయకుండా ముందున్న మంచిరోజులను దృష్టిలో పెట్టుకుని పనులలో నిమగ్నమయ్యారు. నిత్యం మనం వేసే చెత్తచెదారమే కాదు ఎలాంటి వ్యర్థ పదార్థాలు ఉన్న వాటిని తొలగించి పట్టణాన్ని శుభ్రంగా ఉంచే వారే మున్సిపల్ పారిశుధ్య కార్మికులు.. మున్సిపాలిటీలోని నీటి సర ఫరా విభాగం, చెత్తను తరలించే ట్రాక్టర్, ఆటో, ట్రక్కులు, ఎలక్ట్రికల్, కార్యాలయంలో కాంట్రాక్ట్ కార్మికులు విధులు నిర్వహిస్తున్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు మున్సిపల్ కార్మికుల సేవలు పురప్రజలకు ఎంతో అవసరం. ఉదయం మన వేసే చెత్తచెదారాన్ని ఇంటింటికి వచ్చి సేకరించడం, ప్రతివార్డుకు ఓ వాటర్‌మెన్ ఉండి నీటిసరఫరాను పర్యవేక్షించడం నీటిని అందేలా చూస్తారు. అంతే కాకుండా రాత్రివేళ రహదారుల వెంట వెలుగు ప్రసాధించాలనే స్విచ్‌లు ఆన్ చేయడం కూడా కార్మికుల బాధ్యతనే. కార్యాలయంలో అధికారులకు ఫైళ్ళు, ఇతర సేవలు, పురప్రజలు వస్తే వారికి కాస్తోకూస్తో సమాచారం ఇచ్చి ఇది ఈ సారు పని చెప్పడం ఇలా అనేక విధులలో కాంట్రాక్ట్ కార్మికులు విధులు నిర్వర్తిస్తున్నారు.

ఉభయ జిల్లాలో 300 మంది కాంట్రాక్ట్ కార్మికులు.

జిల్లాలోని నిజామాబాద్ నగరపాలకసంస్థ, బోధన్, ఆర్మూర్ మున్సిపాలిటీలతో పాటు కామారెడ్డి జిల్లాలోని కామారెడ్డి నగరపాలక సంస్థలలో కాంట్రాక్ట్‌కార్మికులు సమ్మెబాట పట్టనున్నారు. ఈ నెల 29,30వ తేదీలలో కార్మికులు విధులకు డుమ్మాకొట్టి తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ సమ్మె చేపట్టనున్నారు. కార్మికులు సమ్మె బాట పట్టడంతో పట్టణ, నగరాలలో సేవలు నిలచిపోనున్నాయి. అంతేకాదు సమాన పనికి సమాన వేతనం అందించాలని సుప్రింకోర్టు సైతం ప్రభుత్వాలను ఆదేశిస్తూ తీర్పు చెప్పింది.

కార్మికుల డిమాండ్లు ఇవే..

- కార్మికులకు ఉద్యోగులతో సమానంగా వేతనాలు అందించాలి.
- జీవోనెంబర్ 14ప్రకారం వేతనాలు చెల్లించాలి.
- పనిముట్లను అందించడంతో పాటు అధికారుల ఒత్తిళ్లను తగ్గించాలి.
- ప్రతినెల వేతనాలు సమయానికి అందించాలి.
- కార్మికులందరికీ ఈఎస్ఐ. పీఎఫ్ సదుపాయాలు
- కార్మికులకు బీమా సౌకర్యాన్ని కల్పించి కార్మికులు చనిపోతే వారి కుటుంబసభ్యులకు ఉద్యోగభద్రత కల్పించాలి.

నిలిచిపోనున్న పారిశుధ్య, చెత్తసేకరణ సేవలు..

నిత్యం మున్సిపల్ పారిశుధ్య కార్మికులు పని చేస్తుంటేనే పలు వార్డులలో చెత్తచెదారం పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతుందని ప్రజలు అధికారులకు ఫిర్యాదులు చేసిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. అలాంటిది కార్మికులు రెండురోజుల పాటు సమ్మెలోకి జారుకుంటే పట్టణాలు దుర్గంధంలో కొట్టుమిట్టడుతాయి. చెత్త సేకరణ సేకరించే వారు లేక మురుగు కాలు వను శుభ్రం చేస్తే కార్మికులు రాక పట్టణాలు దుర్వాసనతో కంపుకొడతాయి. కార్మికుల గోసను ప్రభుత్వం పట్టించుకోక పోవడంతో తమ సేవలు ప్రజలకు ఎంత అవసరమో తెలియజేసేందుకే సమ్మెబాటతో నిరూపించుకునేందుకు సిద్ధమయ్యారు మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులు..

భక్తుల కొంగుబంగారం బొర్రగణపయ్య

ఆధ్యాత్మికం



బొర్రగణపతి ఆలయంలో కొలువుదీరిన గణపయ్య

బోధన్‌టౌన్: బోధన్‌పట్టణ శివారులో గల బొర్రగణపయ్య కొలిచిన వారికి కొంగు బంగారంగా నిలుస్తున్నాడు. వినాయక చవితి ఉత్సవాలలో 11రోజుల పాటు ఆలయంలో గణపయ్యకు ప్రత్యేక పూజలు కొనసాగుతాయి. పరిసరాప్రాంతాల నుంచి భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. 11రోజుల పాటు నిమయ, నిష్టలతో స్వామివారికి పూజలు నిర్వహిస్తే విఘ్నాలు తొలగి మంచి జరుగుతుందని భక్తుల విశ్వాసం. ప్రతి మంగళవారం, సంకట హర చతుర్థి రోజులన గణపయ్యకు విశేష పూజలు నిర్వహిస్తారు. సింధూరం, తమల పాకులతో స్వామివారికి పూజలు నిర్వహించడం ఇక్కడి ప్రత్యేకతగా చెప్పుకోవచ్చు.

Leader Voice

మున్సిపల్ కార్మికుల పట్ల సీఎంది సవతి తల్లి ప్రేమ

-బి.మల్లేష్, మున్సిపల్‌వర్కర్స్ యూనియన్(ఐఎఫ్‌టీయూ)రాష్ట్ర నాయకులు..

లీడర్ వాయిస్



బోధన్‌టౌన్: మున్సిపల్ కార్మికుల పట్ల సీఎం కేసీఆర్‌ది సవతి తల్లి ప్రేమ కనబరుస్తుంది. కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరిస్తామని చెప్పిన సీఎం కేసీఆర్ నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఈ నెల 29,30వ తేదీలలో మున్సిపల్ కార్మికులతో కలిసి సమ్మె నిర్వహించనున్నాం. కార్మికుల వేతన పెంపు, న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని, జీవోనెంబర్ 14ప్రకారం వేతనాలు చెల్లించాలని, ఎన్నికల సమయంలో సీఎం కేసీఆర్ కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ సమ్మె చేపడుతున్నాం. ప్రభుత్వం కార్మికుల సమస్యలపై స్పందించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాం.

దేవగిరి ఎక్స్‌ప్రెస్‌లో భారీగా గంజాయి పట్టివేత

● 114 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్న రైల్వే పోలీసులు


వివరాలు వెల్లడిస్తున్న రైల్వే సీఐ లక్ష్మణ్


పట్టుబడ్డ నిందితులు


స్వాధీనం చేసుకున్న గంజాయి

నిజామాబాద్: దేవగిరి ఎక్స్‌ప్రెస్‌లో శుక్రవారం అక్రమంగా రవాణా చేస్తున్న 114కిలోల గంజాయిని రైల్వే పోలీసులు పట్టుకున్నారు. శనివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని రైల్వే పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేసుకు సంబంధించిన వివరాలను సీఐ లక్ష్మణ్, ఎస్సై సాయినాథ్‌తో కలిసి వెల్లడించారు. సికింద్రాబాద్ నుంచి ముంబైకి వెళ్తున్న దేవగిరి ఎక్స్‌ప్రెస్‌లోని జనరల్ కోచ్‌లో గంజాయి అక్రమ రవాణా చేస్తున్న వారిని రైల్వేపోలీసులు శ్రీనివాస్, పవన్‌లు గుర్తించారన్నారు. అనుమానితుల వద్ద ఉన్న సామాన్‌లను తనిఖీ చేయగా 114కిలోల ఎండు గంజాయిని అక్రమ రవాణా చేస్తున్న విషయం వెలుగులోకి వచ్చిందన్నారు. నిజామాబాద్ స్టేషన్ వద్ద రైలు ఆపి పంజాబ్ రాష్ట్రానికి చెందిన నిందితులు చంద్రవళి, శివపతి అనే ఇద్దరు మహిళలను, వారి వద్ద ఉన్న 57 ప్యాకెట్లను స్వాధీనం చేసుకొని పంచనామా నిర్వహించి కేసు నమోదు చేశామన్నారు. దీని విలువ 11లక్షల 40వేల రూపాయలు ఉంటుందని సీఐ చెప్పారు. ఇప్పటి వరకు పలు రైళ్లలో అక్రమంగా రవాణా చేస్తున్న గంజాయి కేసులలో ఇంతపెద్ద మొత్తంలో గంజాయి పట్టుపడటం ఇదే మొదటిసారి అన్నారు. నిందితులతో పాటు మరో ఇద్దరు పురుషులు ఉన్నారని వారిజాడ కోసం విచారణ చేపడుతామని తెలిపారు. గతంలో 85కిలోలు, 55కిలోలు ఒడిస్సా గ్యాంగ్ ద్వారా అక్రమ రవాణా చేస్తున్న గంజాయిని పట్టుకున్నామన్నారు. నిందితులు గంజాయి ప్యాకెట్లను అనుమానం రాకుండా పాత చీరల మూటలో కట్టి రైళ్లలోని సీట్లకింద పెట్టి ఉంచారన్నారు. తమ సిబ్బంది చాకచక్యంగా వ్యవహరించి రైళ్లలో సోదాలు చేయగా గంజాయి అక్రమ రవాణా బయటపడిందన్నారు. ఇన్‌చార్జి ఎస్పీ రాజేంద్రప్రసాద్ ఆదేశాల మేరకు రూరల్ పరిధిలోని సికింద్రాబాద్ నుంచి ముంబై వరకు వెళ్లే రైళ్లలో ప్రత్యేకంగా బృందాలను ఏర్పాటు చేసి తనిఖీలు చేపడుతున్నామన్నారు. నిందితులు గంజాయి అక్రమ రవాణా చేస్తే 5వేల రూపాయలు ఇస్తారని చెబుతున్నారని తెలిపారు. అసలు నిందితులను త్వరలోనే పట్టుకుంటామని అన్నారు. భారీ స్థాయిలో గంజాయిని అక్రమ రవాణా చేస్తున్న వారిని పట్టుకున్న జీఆర్‌పీ ఎస్సై సాయినాథ్, సిబ్బందికి రివార్డు కోసం సిఫార్సు చేస్తామన్నారు.

ఆర్మూర్‌లో చైన్ స్నాచర్ అరెస్టు

ఆర్మూర్ రూరల్: పట్టణంలోని మహిళ మెడలో నుంచి బంగారు గొలుసు చోరి చేసిన చైన్ స్నాచర్‌ను శుక్రవారం పట్టుకున్నట్టు ఎస్‌హెచ్‌వో సీతారాం తెలిపారు. వివరాలిలా ఉన్నాయి. ఆర్మూర్‌లోని పెద్దబజార్‌కు చెందిన బండారి భాగ్యలక్ష్మి, రాంమందిర్ హైస్కూల్‌లో మధ్యాహ్న భోజన కార్మికురాలిగా పనిచేస్తోంది. ఈ నెల 23న పనులు ముగించుకుని ఇంటికి వెళ్తుండగా వెనక నుంచి బైక్ పై వచ్చిన అగంతకుడు ఆమె మెడలో నుంచి బంగారు గోలుసు ఎత్తుకెళ్ళాడు. కేసు దర్యాప్తులో సీసీ కెమెర పుటేజీలో బాధితురాలు దొంగను గుర్తించిందన్నారు. 25న తేదీనా గోవింద్‌పేట్ రోడ్డు ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద ఎస్సై సంతోష్ కుమార్ వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమాన స్పదంగా కనిపించిన వ్యక్తిని విచారించగా గొలుసు చోరి చేశానని ఒప్పుకున్నారని ఎస్‌హెచ్‌వో తెలిపారు. అతని వద్ద నుంచి 27 గ్రాముల బంగారు గొలుసు, బైక్ స్వాదీనం చేసుకుని రిమాండ్‌కు తరలించినట్టు ఎస్‌హెచ్‌వో తెలిపారు.

మహిళపట్ల వ్యక్తి అసభ్య ప్రవర్తన.. కేసు నమోదు

వర్ని: మండలంలోని తగిలేపల్లి గ్రామంలోగల దళితకాలనీకి చెందిన వివాహిత పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన అదే గ్రామానికి చెందిన గోపీ అనే వ్యక్తిపై కేసు నమోదు చేసినట్టు సీఐ తెలిపారు. బాధిత మహిళ ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో గోపీ వెళ్లి అసభ్యంగా ప్రవర్తించాడని బాధితురాలి ఫిర్యాదు మేరకు బాధిత కుటుంబాన్ని విచారించి నిందితుడిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు సీఐ వివరించారు.

ఎస్సారెస్పీ ఎస్ఈ కార్యాలయం ఎదుట రైతుల ఆందోళన

● లక్ష్మీ కాలువకు నీటిని విడుదల చేయాలని ఆయకట్టు అన్నదాతల డిమాండ్


కార్యాలయం ముందు బైఠాయించిన రైతులు

మెండోర: మండలంలోని పోచంపాడు గ్రామ పరిధిలోని శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుంచి లక్ష్మీకాలువకు నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ కాలువ ఆయకట్టు రైతులు శనివారం ఎస్సారెస్పీ ఎస్ఈ కార్యాలయం ముందు బైఠాయించారు. లక్ష్మీ కాలువ ఆయకట్టు పరిధిలోని ముప్కాల్, రెంజర్ల, వెంచిర్యాల్, నాగంపేట్, కొత్తపల్లి, బోదపల్లి, శెట్‌పల్లి, ధర్మోరా, మెండోర, వెన్నెల్(బీ) గ్రామాల నుంచి వందలాది మంది రైతులు తరలివచ్చి ఈ ఆందోళనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ప్రాజెక్టు ఎగువ ప్రాంతాల్లో భారీగా కురిసిన వర్షాలకు ప్రాజెక్టు నీటిమట్టం పెరిగింది కాబట్టి లక్ష్మీ కాలువకు నీటిని విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. లక్ష్మీకాలువ ఆయకట్టు కింద సుమారు 64 చెరువులున్నాయని, అవి పూర్తిగా ఎండిపోయాయని వారు తెలిపారు. నీటిని విడుదల చేస్తే తాము పంటలు సాగు చేసుకుంటామని వారు అన్నారు. పక్కనే ప్రాజెక్టు ఉన్నా లక్ష్మీ కాలువకు నీటిని ఎందుకు విడుదల చేయడం లేదని రైతులు ప్రశ్నించారు. తక్షణమే లక్ష్మీకాలువకు నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్టు అధికారులు వచ్చి సమాధానం చెప్పే వరకు కదిలేది లేదని భీష్మించుకు కూర్చున్నారు. విషయం తెలుసుకున్న ప్రాజెక్టు ఈఈ రామారావు కార్యాలయానికి చేరుకొని ఆయకట్టు రైతులతో మాట్లాడారు. ప్రాజెక్టులోకి నీరు పుష్కలంగా వచ్చిందని, వినతి పత్రం ఇస్తే తాను పైఅధికారులకు పంపుతానన్నారు. వారి నిర్ణయం తర్వాత మూడు, నాలుగు రోజుల్లో లక్ష్మీ కాలువకు నీటిని విడుదల చేసేలా చూస్తానని ఆయన హామీ ఇవ్వడంతో రైతులు శాంతించారు. అనంతరం ఈఈ రామారావుకు వినతి పత్రం అందజేశారు.

●●● ప్రాజెక్టుల సమాచారం ●●●



	గరిష్ఠ మట్టం (అడుగుల్లో)	ప్రస్తుత మట్టం (అడుగుల్లో)	గరిష్ఠ నిల్వ (టీఎంసీల్లో)	ప్రస్తుత నిల్వ (టీఎంసీల్లో)	నీటి చేరిక (క్యూసెక్కుల్లో)	విడుదల (క్యూసెక్కుల్లో)
శ్రీరాంసాగర్	1,091.90	1,068.80	90.31	26.645	2,334	50
నిజాంసాగర్	1,405.00	1,384.42	17.802	2.225	1029	1,454



బంగారం ధరలు

బిస్కెట్ బంగారం	10 గ్రాములకు	రూ. 30,200
ఆర్నమెంట్ బంగారం	10 గ్రాములకు	రూ. 29,800
వెండి	10 గ్రాములకు	రూ. 425

ఏఎన్ఎంలకు మెమోలు

నవీపేట: నవీపేట బీ సబ్‌సెంటర్‌లో ఏఎన్ఎంలుగా పని చేస్తున్న సవిత, దీపలకు మెమోలు జారీ చేయనున్నట్లు డీఎంహెచ్‌వో వెంకట్ పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని స్కాలర్స్ పాఠశాలలో విద్యార్థులకు మీజిల్స్, రూబెల్లా టీకాల పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలో సుమారు 1600మంది విద్యార్థులకు గాను కేవలం 990మంది విద్యార్థుల వివరాలు మాత్రమే సేకరించడం పట్ల ఏఎన్ఎంలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే ఇద్దరు ఏఎన్ఎంలకు మెమోలు జారీ చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. అలాగే విద్యార్థుల వివరాలను వైద్యసిబ్బందికి సక్రమంగా అందించనందుకు పాఠశాల యాజమాన్యంపై కలెక్టర్, డీఈవోలకు ఫిర్యాదు చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. అనంతరం మండలంలోని ఫత్తేనగర్ పంచాయతీ పరిధిలోని ఫస్ట్‌ఫ్లాటులో ఉన్న మదర్‌సాలో మీజిల్స్, రూబెల్లా టీకాలపై సిబ్బందికి అవగాహన కల్పించారు.

సినిమా గైడ్ నిజామాబాద్



లలితమహల్ : జయ జానకి నాయక 11.15, 2.15, 6.15, 9.15
అశోక్ : వివేకం - 11.15, 2.15, 6.15, 9.15
నటరాజ్ : నేనే రాజు నేనే మంత్రి - 11.15, 2.15, 6.15, 9.15
విజయ్ : ఫిదా - 11.15, 2.15, 6.15, 9.15
శ్రీదేవి : ఆనందోబ్రహ్మ - 11.15, 2.15, 6.15, 9.15
దేవి : అర్జున్‌రెడ్డి - 11.15, 2.15, 6.15, 9.15
తిరుమల : టాయిలెట్ (హిందీ) - 11.15, 2.15, 6.15, 9.15

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్
స్క్రీన్ 1 - వీఐపీ-2 - 10.50, 7.35, 10.35
ఆనందో బ్రహ్మ - 1.30.. అర్జున్‌రెడ్డి - 4.00
స్క్రీన్ 2 - అర్జున్‌రెడ్డి - 10.20 వివేకం - 04.40
జయ జానకి నాయక - 1.40, 7.40
ఆనందోబ్రహ్మ - 10.30
స్క్రీన్ 3 - అర్జున్‌రెడ్డి - 9.50, 1.20, 7.25, 10.45
నేనే రాజు - నేనే మంత్రి - 4.35

- నిజామాబాద్ అర్బన్



హలో..హలో..

ఆర్మూర్ పట్టణ అధికారుల ఫోన్ నెంబర్లు

కమిషనర్	9849904276	ఆర్వో	9849981964	ఏసీపీ	9440795404
మేనేజర్	9849981643	టీపీబీవో	9849370736	ఎస్‌హెచ్‌వో	9440795411
డీవైఈఈ	9849371147	ఏటీవో	8099867771	ఎస్సై	9440795434
ఎంఏఈ	9849981642	ఎస్‌టీవో	9866809387	ఎంపీడీవో	9849900107
టీపీవో	9849981642	సబ్ రిజిస్ట్రార్	9849031470	ఎంఈవో	9440899033

ఇంటర్వ్యూ

రూ.30లక్షల విలువ చేసే 50 ద్విచక్రవాహనాలకు రుణాలు



పిస్క నారాయణ
సీఈవో పీఏసీఎస్, డొంకేశ్వర్

ఆంధ్రజ్యోతి: ఒక్కొక్క రైతు వద్ద ద్విచక్ర వాహనం కోసం ఎంత డబ్బును డిపాజిట్‌గా పెట్టుకున్నారు?

సీఈవో: రు.15 నుంచి 25వేలు వరకు డిపాజిట్ చేయించుకున్నాం.

ఆంధ్ర జ్యోతి:ద్విచక్రవాహనాలు తీసుకున్న రైతులకు ఎంత వరకు రుణం ఇచ్చారు?

సీఈవో:వాహనం ఖర్చును బట్టి రూ. 50 నుంచి 80వేల వరకు రుణం ఇచ్చాం.

ఆంధ్రజ్యోతి: మీ సొసైటీ పరిధిలో ఎన్ని గ్రామాలున్నాయి? ఎంత మంది రైతులకు వాహనాలు ఇచ్చారు?

సీఈవో: 10 గ్రామాలు ఉన్నాయి. సుమారు 50 మంది రైతులకు బైక్‌లు ఇచ్చాం.

ఆంధ్రజ్యోతి: వాహనాలకు ఇచ్చిన రుణాల రికవరీ ఎలా చేపడతారు?

సీఈవో: ఆరు మాసాలకు ఒక కిస్తూ చెల్లిస్తూ,3సంవత్సరాలలో పూర్తి చేయాలి.

ఆంధ్రజ్యోతి: వాహనాలకు రుణాలు ఇవ్వడం ద్వారా సొసైటీకి ఎంత డిపాజిట్‌లు వచ్చాయి?వడ్డీ రేటు ఎంత?

సీఈవో:రూ.10లక్షలు డిపాజిట్ రూపంలో వచ్చాయి. వాటికి 9.75శాతం వడ్డీ చెల్లిస్తాం.

ఆంధ్రజ్యోతి:ఇంకాఎటువంటి వాటికిరుణాలు ఇవ్వాలని భావిస్తున్నారు?

సీఈవో:సొసైటీలో డిపాజిట్లు పెరిగితే కార్లకు లోన్లు ఇవ్వలనుకుంటున్నాం.

-నందిపేట

లెన్స్ స్టోరీ

డ్రైనేజీని నిర్మించండి



నందిపేట మండల కేంద్రంలోని ఆర్మూర్ బైపాస్ రోడ్డులో అంబేద్కర్ చౌరస్తా వద్ద ఉన్న దుర్గంధం కంపుకొడుతోంది. అక్కడ ఉన్న వ్యాపారులు, ఇంటి యజమానులు మురికి కాలువలో చెత్త పారేయ్యడంతో పందులు సంచరిస్తున్నాయి. దీంతో దుర్వాసన వస్తోంది. అక్కడి నుంచి వెళ్లాలంటే ముక్కున వేలేసుకోవడం తప్పనిసరి. పంచాయతీ పాలక వర్గం చెత్త కుండీలు ఏర్పాటు చేయాలని గ్రామస్థులు కోరతున్నారు.

-నందిపేట

గ్రామాల్లో ఇంకా తెరుచుకోని ఏటీఎంలు



తల్వేదలో మూతపడ్డ కార్పొరేషన్ బ్యాంకు ఏటీఎం

జర దేఖో!!



డొంకేశ్వర్‌లో మూసి ఉంచిన సిండికేట్ బ్యాంకు ఏటీఎం

- బ్యాంకులకు వరుసగా మూడు రోజుల సెలవులు
- నగదుకోసం ఏటీఎంల చుట్టూ జనం
- రెండురోజులకే నిండుకున్న డబ్బులు
- పలు చోట్ల నోక్యాష్, అవుట్ ఆఫ్ సర్వీస్ బోర్డులు

నందిపేట: పలు గ్రామాల్లో ఏటీఎంలు మూత పడ్డాయి. శనివారం ఏ ఏటీఎం వద్దకు వెళ్ళినా 'నో క్యాష్' లేదా అవుట్ ఆఫ్ సర్వీస్' అని బోర్డులే అగుపించాయి. ఇందుకు బ్యాంకులకు వరుసగా మూడు రోజుల పాటు సెలవులు రావడమే కారణం. ఈ విషయం తెలిసిన కొంత మంది మాత్రమే ముందస్తుగా అవసరాలకు సరిపడా నగదును డ్రా చేశారు. దింతో ఏటీఎంలు అన్ని ఖాళీ అయిపోయాయి. ఏజెన్సీలు, బ్యాంకు అధికారులు తిరిగి నగదును నింపకుండా'నోక్యాష్' లేదా అవుట్ ఆఫ్ సర్వీస్' అని బోర్డులు తగిలించి చేతులు దులుపుకున్నారు. మండల కేంద్రంలోని హెచ్‌డీఎఫ్‌సీ, ఆంధ్రబ్యాంకు, ఇండికాం, ఇండియా తధితర బ్యాంకుల ఏటీఎంలలో డబ్బులు లేవు. కొన్ని చోట్ల షట్టర్లు వేసేశారు. బ్యాంకులకు వరుస సెలవులు, ఏటీఎంలలో డబ్బులు లేవన్న విషయం తెలియక ఎంతో మంది ఏటీఎంల నుంచి నిరాశతో వెనుదిరిగారు. ఏటీఎంల నుంచి డబ్బులు డ్రా చేయడానికి చుట్టు పక్కల గ్రామాల నుంచి వచ్చిన జనం తీవ్ర అసంతృప్తితో వెళ్ళారు. ఆదివారం కూడా బ్యాంకులకు సెలవు ఉండడంతో నగదుకు మరింత కటకట ఏర్పడుతుందని బావిస్తు న్నారు.

మండలంలో 12 ఏటీఎంలు

నందిపేట మండలంలోని వివిధ గ్రామాల్లో 12 ఏటీఎంలు ఉన్నాయి. బ్యాంకులకు వరుస సెలవులు రావడంతో శనివారం నాటికే నగదు నిండుకున్నాయి. ఆయా బ్యాంకుల ఖతాదారులు కార్డులు పట్టుకొని ఏటీఎం కేంద్రాల చుట్టూ తిరిగారు. పక్క గ్రామాలు, మండలాల్లో ఉన్న తమ మిత్రులకు ఫోన్ చేసి ఏటీఎంలు బందున్నాయా? చాలున్నాయా? అయితే అందులో అసలు డబ్బులు ఉన్నాయా లేవా అని ఆరా తీశారు. మండలంలోని డొంకేశ్వర్‌లో సిండికేట్ బ్యాంకు ఏటీఎం, ఆంధ్రనగర్‌లో కెనరా, ఖుద్వాన్‌పూర్ లో ఎస్‌బీహెచ్, చింరాజ్ఎల్లి, వన్నెల్(కె)లో హెచ్‌డీఎఫ్‌సీ, తల్వేద, అయిలాపూర్‌లో కార్పోరేషన్ బ్యాంకుల ఏటీఎంలు మూత పడ్డాయి. నందిపేట, నూత్‌పల్లిలో ఉన్న ఆంధ్రబ్యాంకు ఏటీఎంలు మాత్రం తెరిచి ఉన్నప్పటికి నూత్‌పల్లి ఏటీఎంలో మాత్రమే నగదు నిల్వలు కనిపించాయి. నందిపేట మండల కేంద్రంలో ఉన్న మరో రెండు ఏటీఎంలలో సైతం డబ్బులు ఖాళీ అయ్యాయి.

ఐదు ఏటీఎంలకు తిరిగినా ఫలితం శూన్యం..



ఇంటి అవసరాల కోసమని బ్యాంకులో దాచుకున్న డబ్బులు డ్రా చేద్దామనుకుంటే బ్యాంకులకు మూడు రోజుల పాటు సెలవులు వచ్చాయి. ఏటీఎంలలో డ్రా చేద్దామని వెళితే అన్ని ఖాళీగానే కనిపించాయి. కొన్ని మాత్రమే మూసేశారు. ఐదు ఏటీఎంలు తిరిగాను. ఏ ఒక్కదాంట్లో డబ్బులు రాలేవు. గంటల తరబడి శ్రమించాను.

- నాగ తారక, నందిపేట,

కూలి డబ్బులు చెల్లించడానికి ఇబ్బంది పడ్డా..



పొలంలో పని చేసిన వ్యవసాయ కూలీలకు డబ్బులు చెల్లించడానికి చాలా ఇబ్బంది పడ్డా. బ్యాంకులు బంద్ కావడంతో ఏటీఎంల వద్దకు వెళ్లాను. అవి నందిపేటలో మూసి ఉంచడంతో డొంకేశ్వర్, అయిలాపూర్, తల్వేద ఏటీఎంల వద్దకు వెళ్లాను. అక్కడ సైతం అవి మూసి ఉంచడంతో వెనక్కి వచ్చాను. డబ్బులు లేక ఇబ్బందులు ఎదుర్కొన్నాం.

- వాసరి రాంచందర్, నందిపేట

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మదర్‌థెరిసా జయంతి

ఆర్మూర్ రూరల్ : లయన్స్ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ వారి ఆధ్వర్యంలో శనివారం మధర్ థెరిసా జయంతి నిర్వహించారు. ఆర్మూర్ మండలం పెర్కిట్‌లోని దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రం (మహిళాప్రాంగణం)లో మధర్ థెరిసా విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు గడ్డం గంగారెడ్డి, ఆకుల రాజు మాట్లాడుతూ మధర్‌థెరిసా పేద ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. అనంతరం ప్రాంగణంలో విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు.



మదర్ థెరిసా విగ్రహానికి పూలమాల వేస్తున్న లయన్స్ సభ్యులు

వెంకటాపూర్‌లో గ్రామసభ

మాక్లూర్: మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో శనివారం రెవెన్యూ అధికారులు గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ప్రసాద్ మాట్లాడుతూ భూమి ఉండి చనిపోయిన వారి వారసులు తమ పేర్లను రెవెన్యూ రికార్డులలో నమోదు చేసుకోవాలన్నారు. ఇంతవరకు గ్రామంలో 25 మందిని గుర్తించామన్నారు. అట్టి వారికి సంబంధించిన వివరాలను పంచాయతీ కార్యాలయంలోని నోటీస్ బోర్డులో అతికిస్తామని ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే తమకు తెలియజేయాలన్నారు.ప్రతి ఒక్కరు భూమికి సంబంధించిన వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌వో తిరుపతిరెడ్డి, గ్రామస్తులు,పాల్గొన్నారు.

'ప్రతి ఒక్కరూ భక్తి భావన అలవర్చుకోవాలి'

ఆర్మూర్ : ప్రతి ఒక్కరు భక్తి భావన , ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలని త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజా దేవనాథ్ జీయర్ స్వామి అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని విజయ్ .జూనియర్ కళాశాలకు శనివారం వచ్చిన స్వాగతంగా ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో మానవులంత ఒకటేనన్నా భావనను ప్రజల్లోకి తీసుకెళ్లిన శ్రీరామానుజ చార్యులు మహోన్నత వ్యక్తి అన్నారు. కుల మత వర్గాలను నిరసిస్తూ మానవులందిరిలో దైవం ఒక్కరే అని హిందువులు రాముడని, ముస్లింలు అల్లాను, క్రైస్తవులు ఏసు క్రీస్తును ఆరాధించిన మానవులందరు సమానమనే భావనను ప్రచారం చేశారన్నారు. దేశానికి సమానత్వాన్ని అందించిన రామనుజ చార్యులు అందరికి స్ఫూర్తిదాయకుడన్నారు. రామనుజ చార్యల వెయ్యి వసంతాల సందర్భంగా శంషాబాద్ వెయ్యి కోట్లతో సమతాస్ఫూర్తి కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇందులో 216 అడుగుల రామానుజాచార్యుల పంచలోహ విగ్రహన్నా నెలకొల్పనున్నాట్లు తెలిపారు. సహస్రాబ్ధి ఉత్సవాలలో భక్తులు భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజ్ఞ విద్యాసంస్థల చైర్మన్ ప్రజ్ఞా గంగామోహన్, లాలన వృద్ధాశ్రమ వ్యవస్థాపకులు పైపుల రాజరెడ్డి, డైరెక్టర్ వంశీ, మాజి కౌన్సిలర్ గంగామోహన్ చక్రు, విద్యార్థులు పాల్గొన్నారు.

'అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని వినతి'

ఆర్మూర్ రూరల్ : అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ ఆర్మూర్ మండలంలోని వివిధ గ్రామాల సర్పంచ్‌లు శనివారం ఎమెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డిని కలిశారు. హైదరాబాద్‌లో ఎమ్మెల్యేను కలిసి పుష్పగుచ్చం అందజేసి సర్పంచ్‌లు గ్రామాలలో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరారు. ఇప్పటి వరకు గ్రామాలలో చేపట్టిన అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి సర్పంచులతో చర్చించారు. గ్రామాలలో ఎన్ని నిధులైన కేటాయిస్తానని సర్పంచ్‌లకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో సర్పంచ్‌లు రాసజదీష్, బియాంక్ గణేష్, మెట్టు నరేశ్, లక్కారం విజయలక్ష్మీ, సిరిసిల్ల పుష్ప, మెట్టు మౌనిక , అనురాధ, పెంబర్తి మమత, గంగామణి, వెంకట్రావ్, బోడ్డు గంగాధర్,



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న ఆర్మూర్ మండల సర్పంచ్‌లు

కళాశ్రీప్రసాద్, ఇట్టెడి భారతి, ఉప సర్పంచ్‌లు బొడ్డు నారాయణ, సంతోష్, మోహన్‌రెడ్డి, లక్కారం నారాయణ, క్రాంతి, లక్ష్మీనారాయణ గౌడ్ వున్నారు.

విద్యార్థులకు బుక్స్, బ్యాగ్‌ల పంపిణీ

ఆర్మూర్ అర్బన్ : ఆర్మూర్ పట్టణంలోని కమలా నెహ్రూ కాలనీలో ప్రభుత్వ పాఠశాలలో శనివారం ఆశా జ్యోతి ట్రస్టు ఆధ్వర్యంలో విద్యార్థులకు బుక్స్, బ్యాగులు, బూట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మున్సిపల్ చైర్ పర్సన్ కశ్యాప్ స్వాతిసింగ్, తహసీల్దార్ రాజగంగారాం చేతుల మీదుగా విద్యార్థులకు బుక్స్, బ్యాగులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మల్యాల, హెచ్‌ఎంపాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలను నిలపివేయాలని వినతి

ఆర్మూర్ అర్బన్ : మండలంలోని మామిడిపల్లి చౌరస్తాలో నిర్మిస్తున్న అక్రమ కట్టడాలను నిలిపి వేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో శనివారం ఆర్మూర్ తహసీల్దార్ రాజేందర్ వినతి పత్రం అందజేవారు. మామిడిపల్లి చౌరస్తాలోని రాజారమేష్ థియేటర్ ముందు భాగంలో డ్రైనేజీపై అక్రమంగా షట్టర్స్ నిర్మిస్తున్నారని ఆర్‌అండ్‌బీ అధికారులు నోటీసును జారీ చేసిన ప్రభుత్వ అధికారులు పట్టించుకోవడం లేదని వెంటనే పనులను నిలిపి వేసి యజమానులపై చర్యలు తీసుకోవాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ డివిజన్ కార్యదర్శి ఆరెపల్లి సాయిలు పాల్గొన్నారు.

గౌడ సంఘ భవన నిర్మాణానికి నిధులివ్వాలని వినతి

ఆర్మూర్ రూరల్ : ఆర్మూర్ మండలం ఫత్తేపూర్‌లో గౌడసంఘ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ శనివారం ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డికి సంఘ సభ్యులు వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఆర్మూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ మోత్కూరి లింగాగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

హలో..హలో..

నందిపేట్ మండల అధికారుల ఫోన్ నెంబర్లు

తహసీల్దార్	9491036913	వైద్యాధికారి	8897969543	ఎస్ఐ	9440795436
ఎంపీడీవో	9989050838	పశువైద్యాధికారి	9491377744	హౌసింగ్ ఏఈఈ	7799722949
ట్రాన్స్‌కో ఏడీఏ	9440811622	ట్రాన్స్‌కోఏఈ	9440811621	డిప్యూటీ తహసీల్దార్	984842003
ఎంఈవో	9949966300	ట్రాన్స్‌కోఏఈ నూత్‌పల్లి	9440811622	మండల వ్యవసాయాధికారి	8886613133
ఆర్‌డబ్ల్యూఎస్ఏఈ	9959558287				

ఓ బొజ్జ గణపయ్య.. నీబంటు మేమయ్య..


పాతూర్ యూత్ గణేష్ ఊరేగింపు దృశ్యం


ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో గణపయ్య


పూజలు చేస్తున్న దృశ్యం

ఆర్మూర్ అర్బన్: ఆర్మూర్ పట్టణం రామాలయంలో సిద్ధివినాయకుని ఆలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి వేదమంత్రోచ్చారణాల మధ్య యజ్ఞం నిర్వహించారు. భక్తులు యజ్ఞంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు గంగామోహన్ చక్రు, భగవన్‌రావ్, గుద్దెటి రమేష్, సుధాకర్, లింబగిరి, సుద్దాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆర్మూర్ అర్బన్: ఆర్మూర్ పట్టణంలో వాడవాడల గణనాథులు కొలువుదీరాయి. శుక్రవారం వినాయక చవితి పర్వదినాన్ని ప్రజలు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. కుల సంఘాలు, యువజన సంఘాలు చిన్నారులు పెద్ద ఎత్తున మండపాలలో వినాయకడి ప్రతిమలను ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక జంబిహనుమాన్ ఆలయం ప్రాంగణం నుంచి యువకులు నృత్యాలు చేస్తూ వినాయక విగ్రహాలను ఉరేగింపుగా మండపం వరకు తీసుకెళ్లారు.

వివిధ గ్రామాలలో..

ఆర్మూర్ మండలంలోని వివిధ గ్రామాలలో శుక్రవారం వినాయక చవితి పర్వదినాన్ని భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. యువకులు, కుల సంఘాల వారు ఏర్పాటు చేసిన గణేష్ మండపాల వద్ద గణనాథులను ప్రతిష్టించారు. పెర్కిట్ లోని దేవాంఘ సంఘంలో ఏర్పాటు చేసిన మండపం వద్ద సంఘ సభ్యులు పూజలు, భజనలు చేశారు. ఆలూర్‌లో యువసేన యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని వద్ద భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. యూత్ సభ్యులు నవీన్, సంజీవ్, రంజిత్, గంగాధర్, రాకేశ్, జీవన్, సూరి, అశోక్, అనిల్ పాల్గొన్నారు.

నందిపేట: దేశంలో నిర్వహించుకునే ముఖ్యమైన పండుగల్లో వినాయక చవితి ఒకటి. ఈ పండగను ప్రతీ యేడు భాద్రపద మాసంలో శుక్ల చతుర్థి రోజున నిర్వహిస్తారు. ఇందులో భాగంగానే శుక్రవారం రాత్రి బొజ్జ గణపయ్యలు కొలువుదీరాయి. ముందుగా మహరాష్ట్రలోని నాందేడ్, తెలంగాణలోని జగిత్యాల తదితర జిల్లాల నుంచి వివిధ రకాల భంగిమలు కలిగిన వినాయక ప్రతిమలను ఒక రోజు ముందే నందిపేట మండల కేంద్రంలోని శ్రీ కేదారేశ్వర ఆశ్రమం, నందికేశ్వర ఆలయంకు చేర్చారు. నవరాత్రి, గణేష్ ఉత్సవాలను నిర్వహించేందకు యువకులు, పిల్లలు ఉవ్విళ్లూరుతూ విఘ్నేశ్వరులను సిద్ధం చేశారు. అందుకు మండపాలలో డెకోరేషన్‌కు ఏర్పాట్లు పూర్తి చేస్తూనే భక్తులు భక్తి, శ్రద్ధలతో పూజలు, అభిషేకాల మధ్య వినాయకులను మండపాలకు చేర్చారు. డప్పు వాయిద్యాలు, డీజే సౌండ్‌లతో ఊరేగింపుగా తీసుకువెళ్ళారు. బ్రాహ్మణులమంత్రోచ్చార మధ్య వినాయకులను ప్రతిష్టించారు. అయితే ఆయా గ్రామాల్లో ప్రజలు బొజ్జ గణపయ్యలను ఇళ్ళలో నిలిపారు. ఉండ్రాళ్ల పాశం చేసుకొని ఆరగించారు. అయితే సాయంత్రం నుంచి అర్ధరాత్రి వరకు వివిధ యువజన సంఘాలు, కుల సంఘాలు వినాయక మండపాళ్లో గణపయ్యలను నిలిపారు. పోలీసులు డీజే సౌండ్ బాక్స్‌లను నిషేధించడంతో డప్పు వాయిద్యాలు, సౌడ్ డప్పులు, బ్యాండు బాజేలు, మ్యూజిక్ సిస్టమ్ ద్వారా వినాయ విగ్రహలను మండపాలకు తరలించారు. గణపయ్యలు కొలువు దీరిన తర్వాత మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. వెల్మల్‌లో నవయుగ ఫౌండేషన్ సభ్యులు మాల ధారణ స్వీకరించారు.

మాక్లూర్: అన్ని గ్రామాల్లో గత రెండు రోజులుగా వినాయక చవితి పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆయా గ్రామాల్లోని మండపాలకు వివిధ ఆకులతో ఉన్న గణపతులను జిల్లా కేంద్రం నుంచి ట్రాక్టర్లు, వ్యాన్‌లలో పోటాపోటీగా తమ గ్రామాలకు తీసుకువచ్చి ప్రతిష్టించారు. ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్సై రాము నాయుడు ఆధ్వర్యంలో గ్రామాల్లో శాంతి కమిటీలను ఏర్పాటు చేశారు. మండపాల వద్ద డీజేలు వినియోగించవద్దన్నారు. భక్తులు మండపాల వద్ద ప్రత్యేక పూజలతో పాటు భజన సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూన్నారు.

మృతుడి కుటుంబానికి రూ. 4 లక్షల ఎక్స్ గ్రేషియా

ఆర్మూర్ అర్బన్ : సిరికొండ మండలం చిమన్‌పల్లి గ్రామానికి చెందిన సిరడిరెడ్డి ఎల్లయ్య కరెంట్ షాక్‌తో మృతిచెందగా ఎన్‌పీడీసీఎల్ నుంచి మంజూరైన 4 లక్ష రూపాయల చెక్కును మృతుని కుటుంబానికి శనివారం ఆర్మూర్‌లో ఏడీఈ లక్ష్మణ్ నాయక్ అందజేశారు. 2016 లో ప్రమాదవశాత్తు కరెంట్‌షాక్‌తో ఎల్లయ్య మృతిచెందడంతో ఆయన భార్య లచ్చవ్వ చెక్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో సిరికొండ విద్యుత్ ఏఈ, నరేందర్, ఆర్మూర్ ఏఇ, నటరాజ్, నరేందర్ నాయక్ పాల్గొన్నారు.

'అక్రమంగా విద్యుత్ వినియోగిస్తే కేసులే'

ఆర్మూర్ అర్బన్ : గణేష్ మండపాల వద్ద అనుమతి లేకుండా విద్యుత్ వినియోగిస్తే శాఖపరంగా కేసులు నమోదు చేస్తామని ట్రాన్స్‌కో ఏడీఈ లక్ష్మణ్ నాయక్ అన్నారు. ఆర్మూర్‌లోని విద్యుత్ కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ ఆర్మూర్, భీమ్‌గల్ సబ్ డివిజన్ పరిధిలోని గణేష్ మండపాళ్ల నిర్వాహకులు మండపాలకు తాత్కాలిక విద్యుత్ కనెక్షన్ కోసం విద్యుత్ కార్యాలయంలో అనుమతి పొందాలన్నారు. ఒక కిలో వాట్ విద్యుత్‌కు 1410 రూ. 1.5 కిలో వాట్‌కు 2085. 2 కిలో వాట్ 2745 రూపాయల సంబంధిత ఏఈ కార్యాలయంలో డబ్బులు చెల్లించి రశీదు పొందలన్నారు. రశీదు పొందిన మండపాలకు నేరుగా లైన్‌మెన్ విద్యుత్ కనెక్షన్ అమరుస్తారన్నారు. మండప నిర్వాహకులు నేరుగా విద్యుత్ పోలనుంచి కనెక్షన్ తీసుకుని ఏదైన ప్రమాదం జరిగితే విద్యుత్ అధికారులకు ఎలాంటి సంబంధం లేదన్నారు. విద్యుత్ సమస్యలు ఉంటే ఆర్మూర్ ఎఈ సీతారం 9440811629, పెర్కిట్ 9440811630,ఏడీఈ 9440811604, ఆర్మూర్ లైన్ ఇన్స్‌పెక్టర్ 9493546612 నంబర్‌లను సంప్రదించాలన్నారు.

29న మండల సాధారణ సర్వసభ్య సమావేశం

నందిపేట: మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం ఈ నెల 29న మండల పరిషత్ అధ్యక్షురాలు అంకంపల్లి యమున అధ్యక్షతన జరుగుతుందని ఎంపీడీవో నాగవర్దన్ తెలిపారు. ఏజెండా అంశాలు, భవిషత్య అభివద్ధి పనుల ప్రణాళిక, పనుల పురోగతిపై చర్చించబడుతుందని ఎంపీడీవో చెప్పారు. ఈ సర్వసభ్య సమావేశానికి జడ్పీటీసీ సభ్యులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, సోసైటీ చైర్మన్‌లు, వివిధ శాఖల అధికారులు సకాలంలో హాజరు కావాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి నాగవర్ధన్ కోరారు.

దుబాయిలో వినాయక చవితి పూజలు

నందిపేట: దుబాయి దేశంలో శుక్రవారం వినాయక చవితి పూజలు నిర్వహించారు. ఎప్ఎస్‌సీ కాంట్రాక్టింగ్ కంపెనీలో ఉద్యోగులు బొజ్జ గణపయ్యను నిలిపారు. భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. మంత్ర, తంత్రాలు నెమరేసుకున్నారు. గణపతి పండపాన్ని అందంగా అలంకరించారు. ఉండ్రాళ్ల పాయాసంతో ప్రసాద వితరణ చేశారు. అనంరతం ఉపవాస దీక్షను విరమించారు. ఐదు రోజుల నుంచి వారం రోజులు పాటు పూజలు నిర్వహిస్తున్నట్లు తెలంగాణ వాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎర్రం శేఖర్, లోలం భాజన్న, నడ్కుడ రాకేష్ తదితరులు ఉన్నారు.

బాల్కొండలో బడి బయటి పిల్లల గుర్తింపు

బాల్కొండ: బాల్కొండ మండల పరిసర ప్రాంతంలో ఉన్న బడి బయటి పిల్లలను శనివారం అధికారులు గుర్తించారు. తహసీల్దార్ పండరినాథ్, మండల విద్యాధికారి బట్టు రాజేశ్వర్, హెడ్‌కానిస్టేబుల్ కర్తన్ రవీందర్, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సీతయ్య పిల్లలను గుర్తించి కస్తూర్బా పాఠశాలలో చేర్పించారు. మండల కేంద్రంలో బడిబయట ఉన్న పిల్లల సమాచారం తెలుసుకున్న అధికారులు ఇంటింటికీ తిరుగుతూ పిల్లల వివరాలను సేకరించారు. ప్రభుత్వం పిల్లల కోసం అన్ని సదుపాయాలు కల్పిస్తోందని, పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. బడీడు పిల్లలను పనిలో చేర్పించుకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ రాము ఉన్నారు.

విత్తనోత్పత్తితో అధిక దిగుబడి

బాల్కొండ: ప్రస్తుత పరిస్థితులతో రైతులు విత్తనోత్పత్తి చేసి అధిక దిగుబడులను సాధించాలని మండల వ్యవసాయాధికారి మహెంధర్‌రెడ్డి అన్నారు. శనివారం బాల్కొండ మండలం ఇత్వార్‌పేట్‌లో నిర్వహించిన రైతు శిక్షణ కార్యక్రమంలో మాట్లాడారు. ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో 50 శాతం సబ్సిడీ పై మైల విత్తనాలను పంపిణీ చేస్తోందని, రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అధిక లాభాలు సాధించాలని అన్నారు. అలాగే కాండం తొలుచు పురుగు, పల్లాకు తెగుళ్ల సస్య రక్షణ చర్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుజాతలింగన్న, ఉప సర్పంచ్ శ్రీనివాస్, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, ఏఈవో వసుధం, వీఆర్వో నాగరాజు, రైతులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో కాడెద్దు మృతి

నందిపేట: మండలంలోని జీజీ నడ్కుడ గ్రామంలో శుక్రవారం సాయంత్రం విద్యుదాఘాతంతో కాడెద్దు మృతి చెందింది. ఒడిసెర సాయరెడ్డి అనే రైతుకు చెందిన కాడెద్దు ఇంటికి తిరిగి వస్తుండగా ఎస్ఎస్-2 ట్రాన్స్‌ఫార్మ్‌కు తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. అంతకు ముందు గ్రామంలో వర్షం కురిసింది. అక్కడ ఉన్న వైర్లకు ఎత్తింగ్ రావడంతో కాడెద్దుకు కరెంట్ సరఫరా జరిగింది. దింతో ఎద్దు మృతి చెందిందని గ్రామస్తులు తెలిపారు. ఎద్దు విలువ రూ.50వేలకు పైగా ఉంటుందని, ట్రాన్స్‌కో, పశు వైద్య అధికారులు స్పందించి నష్టపరిహారం ఇవ్వాలని గ్రామస్థులు కోరారు. ట్రాన్స్‌కో అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఇప్పటి వరకు 25 నుంచి 50 వరకు గేదేలు కరెంట్ షాక్‌తో మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. ఇప్పటికైనా సిబ్బంది స్పందించి మరమ్మతులు చేపట్టాలని కోరారు.


జీజీ నడ్కుడలో
కరెంట్ షాక్‌తో మృతి చెందిన ఎద్దు

వివిధ పాఠశాలల్లో విద్యార్థులకు ఎంఆర్ టీకాలు


విద్యార్థులకు టీకా వేస్తున్న వైద్యాధికారి


కొత్తపల్లిలో టీకాలు వేస్తున్న దృశ్యం

ఆర్మూర్ రూరల్ : ఆర్మూర్ మండలంలోని వివిధ గ్రామాల పాఠశాలల్లో శనివారం దేగాం ప్రాథమి ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థులకు మీజిల్స్, రుబెల్లా టీకాలు వేశారు. ఇస్సాపల్లిలోని ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో 230 మంది విద్యార్థులకు ఎంఆర్ టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శెట్‌పల్లి ముత్యం ,ఎంపీటీసీ సభ్యుడు జీవన్,హెచ్‌ఈవో నాగరాజు, హెచ్‌ఎం లక్ష్మారెడ్డి, పీఆర్టీయూ నాయకులు జలందర్, ఎఎన్‌ఎంలు నాగమణి, ఆశవర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు. అదే విధంగా అంకాపూర్‌లోని భార్గవి హైస్కూల్‌లో విద్యార్థులకు టీకాలు వేశారు. హెల్త్ సూపర్ వైజర్ శంకర్, ఏఎన్‌ఎంలు సుల్తానా, సుమతి, సిబ్బంది విజయ, జయ, మేరి, అనూష, సుమ, జ్యోతి పాల్గొన్నారు.

నందిపేటలో..

నందిపేట: మండలంలో చింరాజ్‌పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని మల్లారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు శనివారం మండల వైద్యాధికారి డాక్టర్ రాజ్‌కుమార్ మీజిల్స్, రూబెల్లా టీకాలు వేశారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ రాజ్‌కుమార్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులపై వివరించారు. మీజిల్స్, రూబెల్ల టీకాల గురించి తెలిపారు. టీకాలు వేసుకునే పద్ధతుల గురించి వివరించారు. 9నెలల నుంచి 15 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న పిల్లలు తప్పని సరిగా టీకాలు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం ఉపాధ్యాయులు, ఉన్నారు.

మాక్లూర్‌లో..

మాక్లూర్: ప్రభుత్వ ఆదేశాల మేరకు తొమ్మిది నెలల నుంచి 15 సంవత్సరాలలోపు పిల్లలకు మిజిల్స్ రూబెల్లా వ్యాధినిరోధక టీకాలను తప్పనిసరిగా వేయించాలని వైద్యాధికారి సంజీవ్‌రెడ్డి కోరారు. శనివారం మండలంలోని కొత్తపల్లి గ్రామంలోగల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, ఆశవర్కర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రంగులు అద్దండి



టంగ్ ట్విస్టర్స్

1. She saw Sherif's shoes on the sofa. But was she so sure she saw Sherif's shoes on the sofa?
2. Rory the warrior and Roger the worrier were reared wrongly in a rural brewery.
3. Rhys watched Ross switch his Irish wrist-watch for a Swiss wristwatch.

సూక్తి

ఆయుధాలతో గెలవలేని దాన్ని, చిరునవ్వుతో గెలవగలం.

- ఎమర్సన్


జంబ్లింగ్ వర్డ్స్

1. VFIE ▸ ....
2. BSTE ▸ ....
3. TYCI ▸ ....
4. KTEI ▸ ....

జంతర్‌మంతర్

1. స్వవంభా ▸ ....
2. నంపీడ ▸ ....
3. విర్ణంస్తీ ▸ ....
4. ర్లనిక్ష్యం ▸ ....

బొమ్మ గీయండి





పదకొండేళ్లకే నవలా రచన

చిన్నారుల ఆలోచనలన్నీ.. పుస్తకాలు, స్కూలు, స్నేహితులు, ఆటలు వీటి చుట్టూనే తిరుగుతుంటాయి. పదకొండేళ్ల అమ్మాయి ఆ పరిధి దాటి ఓ పుస్తకం రాయాలని ఆలోచిస్తే? నిత్య జీవితంలో తారసపడిన మనుషులనే 'పాత్రలు' (క్యారెక్టర్లు)గా మలుచుకుంటే? వీడియోగేమ్‌లోని ఓ రాక్షస రూపమే 'విలన్'గా ఊహించుకుంటే?

'నేను పుస్తకాలు ఎక్కువగా చదువుతుంటాను. పుస్తకాలు నా ఆలోచనలను విస్తృతం చేశాయి. ఎన్నో కొత్త కొత్త విషయాలు తెలిశాయి. ఇక కాల్పనిక నవలలు నాకో మరో కొత్త లోకాన్ని పరిచయం చేశాయి. అవన్నీ నాపైన ప్రభావం చూపాయి. ఒకానొక సమయంలో నేను ఓ కథ రాయాలని నిశ్చయించుకున్నాను. నా ఆలోచనలను ఎప్పటికప్పుడు డైరీలో రాసుకునేదాన్ని. నా స్నేహితులు, ఇంకా మా చుట్టపక్కలవాళ్లు, బంధువులు ఇలా ఎంతోమందిని స్ఫూర్తిగా తీసుకుని క్యారెక్టర్లను డిజైన్ చేసుకుంటూ వచ్చాను. నా ఇష్టాన్ని గమనించిన నాన్న నాకో కంప్యూటర్ కొనిచ్చాడు. నా మైండ్‌లో ఏ ఆలోచన వచ్చినా.. వెంటనే దాన్ని టైప్ చేసేదాన్ని. దాన్నంతా ఓ కథ రూపానికి తీసుకు వచ్చాను. ఎడిటింగ్‌లో అమ్మ నాకు సాయం చేసింది. మొత్తానికి 185 పేజీల నవలగా అది రూపొందింది. అదే 'కైరోస్- ద పర్‌సెప్షన్'. 'ఎడ్యుక్రియేషన్స్' నా నవలను పబ్లిష్ చేసింది. పుస్తకంతో పాటు, 'శ్రద్ధ ఎస్ ఆంగిరస్, ఆథర్' అనే బిజినెస్ కార్డు కూడా ప్రింట్ చేశారు. పుస్తకం అచ్చయిన ఆనందం కంటే ఆ బిజినెస్ కార్డుపై నా పేరు చూసుకున్నప్పుడు మరెంతో ఆనందం కలిగింది. త్వరలోనే ఈ పుస్తకానికి సీక్వెల్ కూడా తీసుకు రావాలని అనుకుంటున్నాను'

- శ్రద్ధ

చిన్నారుల కోసం 'శ్రద్ధ ఎస్ ఆంగిరస్' అనే పదకొండేళ్ల చిన్నారి ఒక నవల రాసింది. తన తోటి స్నేహితులు, తాను చూసిన మనుషులే ఈ నవలలో పాత్రలుగా ప్రాణం పోసుకున్నారు. తన తొలి పుస్తకానికి 'కైరోస్- ద పర్‌సెప్షన్' అని పేరు పెట్టింది. 'కైరోస్' అనేది గ్రీకు పదం. 'ఏదో ఒకటి చేయడానికి ఇదే మంచి సమయం' అని ఆ పదానికి అర్థం. కేవలం నాలుగున్నర నెలల్లోనే శ్రద్ధ ఈ నవల రాసింది. బెంగళూరులో నివాసముండే శ్రద్ధకు పుస్తకాలు చదవడమంటే ఎంతో ఇష్టం. అన్నం తినే సమయంలో కూడా జామ్, కెచప్, పికిల్ సీసాలపై ఉండే లేబుళ్లను చదువుతుంది. అందులో ఏమేం 'పదార్థాలు' వాడతారో తెలుసుకుంటుంది. భారతదేశపు అతి పిన్న వయస్కురాలైన నవలాకారిణిగా శ్రద్ధను అందరూ అభినందిస్తున్నారు.

పేరు : శ్రద్ధ ఎస్ ఆంగిరస్
స్వస్థలం : బెంగళూరు, కర్ణాటక
అలవాట్లు : పుస్తకాలు చదవడం, రాయడం, పియానో వాయించడం.
ఈ-మెయిల్ : shraddhaaangaras@outlook.com
వెబ్‌సైట్ : shraddhasaangiras.blogspot.in



నవ్వుల్ నవ్వుల్

మంత్రి : నేను మంత్రిని అయ్యాక ఊళ్లో పేదోళ్లు ఎంతో అభివృద్ధి చెందారు.
పీఏ : అవును సార్. ఇంతకుముందు లక్ష మంది పేదోళ్లు ఉండేవాళ్లు. ఇప్పుడు రెండు లక్షలయ్యారు.

ఔనా!



● జీబ్రాలు గంటకు 60 కిలోమీటర్ల వేగంతో పరుగెత్తగలవు.
● ఏ రెండు జీబ్రాల చారలూ ఒకేలా ఉండవు.

పదాలు కనుక్కోండి


i	z	p	p	x	c	k	y	b	h	i	r	o	x	k
w	c	o	l	x	m	l	g	o	k	k	c	m	o	p
w	y	r	g	n	u	h	o	k	u	r	j	o	c	s
g	o	a	e	t	s	d	r	a	j	f	r	o	w	d
r	t	o	m	e	r	x	r	t	k	b	t	y	o	o
a	t	e	d	j	o	x	n	l	e	t	r	m	l	o
n	z	t	k	s	s	n	q	r	a	t	h	f	f	w
d	p	z	v	s	m	n	i	g	h	t	g	o	w	n
m	y	l	s	f	a	a	e	j	v	b	v	w	t	d
a	c	n	l	j	u	b	n	l	u	n	c	h	w	o

basket, brook, cloak, cottage, grandma, hood
hungry, lunch, nightgown, wolf, woods, woodsman



మీకు తెలుసా?

ప్రపంచంలోని పార్లమెంట్ భవనాల్లో ఐస్‌లాండ్‌లోది అత్యంత ప్రాచీనమైంది. దీన్ని క్రీ.శ. 930లో నిర్మించారు.



చెప్పగలరా?

పాలులో ఉన్నా కానీ
వాలులో లేను
లతలో ఉన్నా కానీ
గీతలో లేను
నదిలో ఉన్నా కానీ
మదిలో లేను
అయితే ఇంతకీ
నేనెవర్నో చెప్పగలరా?

జవాబులు

చెప్పగలరా? : పాలన
జంతర్‌మంతర్ : 1. స్వభావం 2.పీడనం 3. విస్తీర్ణం 4. నిర్లక్ష్యం
జంబ్లింగ్ వర్డ్స్ : 1. FIVE 2. BEST 3. CITY 4. KITE

డిసెంబరులోగా మిషన్ భగీరథ పనులు పూర్తి చేయాలి

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి

(ఆంధ్రజ్యోతి - నిజామాబాద్)

నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల పరిధిలోని మిషన్ భగీరథ పనులను ఈ ఏడాది డిసెంబర్‌లోగా పూర్తి చేయాలని మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో శనివారం రెండు జిల్లాల ఎంపీ, ఎమ్మెల్యేలతో కలిసి అధికారులతో మిషన్ భగీరథ పనులపై సమీక్షించారు. పనుల ప్రగతి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. సీఎం కేసీఆర్ ఆదేశాలకు అనుగుణంగా పనులను వేగంగా పూర్తి చేయాలన్నారు. నాణ్యతతో పనులు చేయాలన్నారు. డిసెంబర్ చివరి నాటికి పైప్‌లైన్‌లతో పాటు ఉపరితల ట్యాంకుల నిర్మాణాలను పూర్తి చేయాలన్నారు. అదనంగా అవసరమైన ట్యాంకుల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. ప్రధాన పైప్‌లైన్‌లను త్వరగా పూర్తిచేసి గ్రామాలపై దృష్టి పెట్టాలన్నారు. గ్రామాల్లోని ఇంటర్‌లింక్ పైపుల నిర్మాణంపై దృష్టిపెట్టాలన్నారు. వచ్చే జనవరి నుంచి అన్ని పట్టణాలు, గ్రామాల్లో మంచినీటిని సరఫరా చేసే విధంగా ఈ పనులను పూర్తి చేయాలన్నారు. పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేదిలేదన్నారు. టార్గెట్‌లకు అనుగుణంగా పనులు పూర్తిచేసి ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం నీళ్లు అందించే విధంగా అధికారులు కృషి చేయాలన్నారు. అవసరమైన ప్రతిపాదనలు త్వరగా చేయాలన్నారు. వాటికి అనుగుణంగా నిధులు కేటాయించే విధంగా సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకువెళ్తామ న్నారు. ప్రతి గ్రామానికి కావాల్సినంత నీటిని సరఫరా చేసే విధంగా ట్యాంకుల నిర్మాణం ఉండాలన్నారు. గ్రామాల్లో పనులు ఎలా చే స్తున్నారో వంటి విషయాలను ఎమ్మెల్యేలు, ఎంపీలు అడిగి తెలుసుకున్నారు. ఆయా నియోజకవర్గాల్లో చేస్తున్న పనులపై వారు సమీక్షించారు. నాణ్యతగా ఎక్క డెక్కడ జరగడం లేదో ఆ విషయాలను అధికారులకు వివరించారు. ప్రధాన పైప్‌లైన్‌ల నిర్మాణం సక్రమంగా జరిగే విధంగా చూడాలని వారు కోరారు. మంత్రి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో జహిరాబాద్ ఎంపీ బీబీపాటిల్, ప్రభుత్వ విప్ గంపగోవర్దన్, శాసన సభ్యులు హన్మంత్‌షిండే, షకీల్, జీవన్‌రెడ్డి, బిగాల గణేష్‌గుప్తతో పాటు మిషన్‌భగీరథ, గ్రామీణ నీటిసరఫరా విభాగం అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో అధికారులతో మాట్లాడుతున్న మంత్రి పోచారం

శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి స్వల్పంగా వరద నీరు



1069 అడుగుల వద్ద శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో నీటిమట్టం

మెండోర : ఉత్తర తెలంగాణ జిల్లాలకు వరప్రదాయని శ్రీరాంసాగర్ ప్రాజెక్టులకో వరద నీరు స్వల్పంగా చేరుతోందని ప్రాజెక్టు ఏఈఈ రామారావు శనివారం తెలిపారు. మహారాష్ట్రలో కురుస్తున్న వర్షాలకు విష్ణుపురి, బాలేగావు చిన్న చిన్న ప్రాజెక్టులు పూర్తిగా నిండయని తెలిపారు. దీంతో ఆ ప్రాజెక్టుల నుంచి వచ్చే వరద నీరు శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి వచ్చి చేరుతోందని తెలిపారు. ఒక జైక్వాడ్ ప్రాజెక్ట్ పూర్తి స్థాయి నీటి మట్టం 102 టీఎంసీలు కాగా శనివారం సాయంత్రానికి 77 టీఎంసీలు నీటి మట్టం చేరిందని అన్నారు. జైకాడ్ ప్రాజెక్టు నిండితేనే శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి వరద నీరు భారీగా వచ్చే చేరే అవకాశాలు ఉంటాయని చెప్పారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1091 అడుగుల (90 టీఎంసీలు) కాగా శనివారం సాయంత్రానికి 1069 అడుగుల (26.645 టీఎంసీలు) నీటి నిల్వ ఉందని తెలిపారు. గత ఏడాది ఇదే సమయానికి 1074.30(38.076 టీఎంసీలు) అడుగుల నీటి నిల్వ ఉందని తెలిపారు. జూన్ 1వ తేదీ నుండి ప్రాజెక్టులోకి 19.676 టీఎంసీల నీరు వచ్చి చేరిందని వివరించారు.

పాలజ్ గణేష్ మందిరంలో మెండోర విద్యార్థిని నాట్య ప్రదర్శన

భీంగల్ : మహారాష్ట్రలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పాలజ్‌లో శుక్రవారం రాత్రి భీమ్‌గల్ మండలం మెండోర గ్రామానికి చెందిన కుంట హర్షిత భరత నాట్యం చేసి అక్కడి ప్రజల్ని ఆకట్టుకుంది. నిజామాబాద్‌కు చెందిన అభినయ నాట్యమండలికి చెందిన దేవులపల్లి ప్రశాంత్‌కుమార్ ఆధ్వర్యంలో పాలజ్ చెక్క గణపతి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక నాట్యప్రదర్శన నిర్వహించినట్లు హర్షిత తండ్రి కుంట శ్రీనివాస్ తెలిపారు. నాట్య ప్రదర్శనతో భక్తుల్ని, ప్రజల్ని అలరించడంతో ప్రత్యేక ప్రతిభ కనబర్చిన హర్షితకు ఆలయ, గణేష్ మండలి సభ్యులు మెమొంటోతో సత్కరించినట్లు తెలిపారు.



నాట్య ప్రదర్శనలో హర్షిత

రాష్ట్రస్థాయి సెపక్‌తక్ర పోటీలకు జిల్లా క్రీడాకారుల ఎంపిక

నిజామాబాద్ అర్బన్: ఈనెల 20న హైదరాబాద్‌లోని విక్టరీప్లే గ్రౌండ్‌లో జరిగిన సౌత్‌జోన్ సెపక్‌తక్ర సెలక్షన్‌లలో జిల్లాకు చెందిన నలుగురు క్రీడాకారాలు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. మహిళా విభాగంలో సీహెచ్ రిక్కిరెడ్డి, ఎం.నందిని, సీహెచ్ సాయిశ్రీ, పురుషుల విభాగంలో అభినవరెడ్డిలు ఎంపికయ్యారు. ఈనెల 28,29,30 తేదీలలో విజయవాడలో సౌత్‌జోన్ పోటీలు జరగనున్నాయి. ఈ సందర్భంగా క్రీడాకారులను జిల్లా సెపక్‌తక్ర అధ్యక్షుడు గాదారి సంజీవ్‌రెడ్డి, అంతర్జాతీయ క్రీడాకారిణి దీపిక, తదితరులు అభినందించారు.

జూనియర్ లెక్చరర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

ఆంధ్రజ్యోతి : బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి పథకం ద్వారా తీసుకున్న రుణాల రికవరి ఏ విధంగా ఉంది ?

ఏపీఎం:బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి ద్వారా తీసుకున్న రుణాలు రికవరి బాగుంది.

ఆంధ్రజ్యోతి : ఉపాధి కోసం యువతకు మీశాఖ ద్వారా శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారా ?

ఏపీఎం: ఈజీఎంఎల్ పథకం ద్వారా నిరుద్యోగులైన 60 మంది యువతులను పెర్కిట్‌లోనిహైదరాబాద్‌లో శిక్షణ ఇప్పించారు.

ఆంధ్రజ్యోతి: మండలంలో ఇప్పటి వరకు మహిళ సంఘాల సొంతభవనాలు ఎన్ని నిర్మించారు ?

ఏపీఎం: 16 గ్రామ పంచాయితీ పరిధిలో ఇప్పటి వరకు 24 గ్రామ మహిళ సంఘాలకు సొంత భవనాలున్నాయి.

- వేల్పూర్

లెన్స్ స్టోరీ

పొంచి ఉన్న ప్రమాదం



మండలంలోని జాన్కంపేట్ గ్రామ మల్లాడి చెరువు సమీపంలో గోవిందపేట్, జాన్కంపేట్ గ్రామాల మధ్య ప్రధాన రహదారిపై ఉన్న విద్యుత్ స్తంభం ప్రమాదకరంగా మారింది. కొన్నేళ్ల క్రితం ఏర్పాటు చేసిన ఇనుప విద్యుత్ స్తంభం ప్రదాన రోడ్డును ఆనుకొని ఉన్నందున తరుచు ప్రమాదాలు జరుగుతున్నాయి.ప్రమాదం జరగక ముందే స్తంభాన్ని తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

- వేల్పూర్

మినీ బ్రిడ్జికి రక్షణ గోడలు కరువు

- మండల కేంద్రానికి నిత్యం ఈ బ్రిడ్జి మీదుగానే వందలాది మంది ప్రయాణం
- ఈ పాటికే పలు ప్రమాదాలు జరిగినా పట్టించుకోని వైనం



బ్రిడ్జి వద్ద రోడ్డు పై ఏర్పడిన గుంతలు

వేల్పూర్: మండలంలోని జాన్కంపేట్ , సాహెబ్‌పేట్‌లో గ్రామాల మధ్య వేల్పూర్ మండల కేంద్రానికి వెళ్లే రోడ్డులోని మినీ బ్రిడ్జికి ఇప్పటి వరకు రక్షణ గోడలు నిర్మించ లేదు.మండల కేంద్రానికి నాలుగు గ్రామాల ప్రజలతో పాటు ఇతర మండలాల గ్రామాల వారు కూడా వెళ్లాలంటే ఈ ప్రధాన రోడ్డుగుండానే వెళ్తుంటారు. ఆటోలు, స్కూల్ బస్సులు, ద్విచక్ర వాహనాలు నిత్యం వెళ్త వస్తుంటారు. రాత్రి సమయంలో వెళ్తున్నప్పుడు ప్రయాణికులు ఈ బ్రిడ్జి వద్ద జాగ్రత్తగా వెళ్లాల్సిన పరిస్థితి ఉంది. బ్రిడ్జికి ఇరువైపులా రక్షణ గోడలు ఏర్పాటు చేయకపోవడం వల్ల ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనన్న భయంవాహనదారులను వెంటాడుతుంది.బ్రిడ్జి వద్ద ఎదురెదురుగా వాహనాలు వస్తే ఇబ్బందులు తప్పడం లేదని వాహనదారులు వాపోతున్నారు. బ్రిడ్జి వద్ద వాహనదారులు ఏమాత్రం ఆదమరిచి పై నుంచి ఒర్రె లోయలో పడిపోయే అవకాశలు ఉన్నాయి. కాంగ్రెస్ హయంలో ఇప్పటి ఎమ్మెల్యే అనిల్ ఈ బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేయగా గత రెండేళ్ల క్రితం ఇప్పటి ఎమ్మెల్యేప్రశాంత్‌రెడ్డి ప్రారంభోత్సవం చేశారు. అయినప్పటికీ బ్రిడ్జికి ఇరు వైపులా రక్షణ గోడలు నిర్మించకపోవడం పట్ల జాన్కంపేట్ , సాహెబ్‌పేట్ గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాహనదారులు అదుపు తప్పి బ్రిడ్జిపై నుంచిపడిపోయే ఆకాశం ఉన్నందున సంబంధిత అధికారులు తక్షణమే బ్రిడ్జికి ఇరువైపులా రక్షణ గోడను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు. బ్రిడ్జికి సమీపంలో పైన రోడ్డు గుంత లుగా మారి ప్రయాణికులను ఇబ్బందులకు గురి చేస్తోంది.

బ్రిడ్జికి వెంటనే రక్షణ గోడలు నిర్మించాలి..



బ్రిడ్జీకి రెండు వైపులా రక్షణ గోడలు లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం ఈ రోడ్డు బ్రిడ్జిగుండా మండల కేంద్రానికి ప్రజలు ప్రయాణిస్తుంటారు. ఇప్పటి వరకు వాహన దారులు పలు ప్రమాదాలకు గురయ్యారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే బ్రిడ్జికి రక్షణ గోడలు ఏర్పాటు చేయాలి.

- స్టీఫెన్, జాన్కంపేట్

ప్రమాదం జరగక ముందే గోడలు ఏర్పాటు చేయాలి..



ప్రమాదాలు జరిగేందుకు మెండుగా అవకాశాలున్నాందున వెంటనే రక్షణ గోడను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. నిత్యం వాహనాలు ముఖ్యంగా స్కూల్ బస్సులు ఈ రోడ్డు బ్రిడ్జి పై నుంచి వెళ్తుంటాయి. ప్రమాదం జరకముందే అధికారులు స్పందించి రక్షణ గోడలు ఏర్పాటు తో పాటు బిడ్జి పై రోడ్డును బాగు చేయాలి.

- కరెంటు బాలయ్య, సాహెబ్‌పేట్

వేల్పూర్ పీహెచ్‌సీలో కేసీఆర్ కిట్ల పంపిణీ

వేల్పూర్: వేల్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రసవం చేసుకున్న నక్క అనితకు శనివారం స్థానిక డాక్టర్ అశోక్ కేసీఆర్ కిట్టును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణులు ప్రభుత్వఆసుపత్రికి ప్రతి నెల వస్తూ అన్ని విధాల ఆరోగ్య పరీక్షలు చేయించుకుంటు అవసరమైన మందులను తీసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీ చేయించుకొని ప్రభుత్వ పరంగావచ్చే సౌకర్యాలు, నగదులను పొందాలన్నారు.కార్యక్రమంలో సూపర్‌వైజర్ ప్రభాకర్,ఆరోగ్యకార్యకర్తలు సిబ్బంది పాల్గొన్నారు.

'సర్వీస్ రూల్స్ కేసు ప్రభుత్వమే పరిష్కరించాలి '

భీమ్‌గల్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చొరవచూపి సర్వీస్ రూల్స్ హై కోర్టులో నడుస్తున్న వ్యాజ్యం పరిష్కారానికి కృషి చేయాలని యూటీఎఫ్ నాయకుడు జనార్ధన్ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దసరా సెలవుల్లో ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు చేపడతామని ఉపముఖ్యమంత్రి ఇచ్చిన హామీకి నిలుపుకోవాలన్నారు. రాష్ట్రంలోని 20 వేయిల మంది ఉద్యోగ, ఉపాధ్యాయుల కుటుంబాలను ఆందోళనకు గురి చేస్తున్న సీపీఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలన్నారు. సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినంగా పాటించాలని నల్లబ్యాడ్జీలు ధరించి జిల్లా కేంద్రంలో నిర్వహించే ధర్నాలో ఉపాధ్యాయులు పాల్గొనాలని జనార్ధన్ కోరారు.

లింబాద్రి గుట్టపై భక్తుల రద్దీ


అన్నదానంలో పాల్గొన్న భక్తులు

భీమ్‌గల్: భీమ్‌గల్ శ్రీలక్ష్మీ నర్సింహ స్వామి గట్టపై శనివారం భక్తుల రద్దీ బాగా పెరిగింది. ఉదయం నుంచి స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ప్రత్యేక మొక్కులు ఉన్న వారు కాలినడకన లింబాద్రి గుట్ట వరకు వచ్చి క్యూలో నిల్చొని ఆలస్యమైనా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటయిన ఉచిత అన్నదాన కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేఉసిన అన్నదానంలో వేలాదిగా భక్తులు పాల్గొన్నారు.

వినాయక మండళ్ల వద్ద అన్నసత్రాలు..

మండల కేంద్రంలోని పలు వినాయక మడపాళ్ల వద్ద శనివారం నిర్వహించిన ప్రత్యేక పూజలు, అన్నదాన సత్రాల వద్ద పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. కొన్ని గణేష్ మండపాల వద్ద నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రతి రోజు అన్నదాన సత్రాలు ఏర్పాటు చేస్తున్నామని, భక్తులు ప్రత్యేక పూజలు, అన్నదాన సత్రాల వద్ద పాల్గొనాలని కమిటీలవారు కోరారు.

'గుమ్మిర్యాల్‌లో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత'


చెక్కును అందజేస్తున్న టీఆర్ఎస్ నాయకులు

ఏర్గట్ల: మండలంలోని గుమ్మిర్యాల్ గ్రామంలో సీఎం సహాయ నిధి నుంచి మంజూరు అయిన చెక్కును శుక్రవారం టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎనుగందుల పూర్ణానందం చెక్కును అందజేశారు. గ్రామానికి చెందిన బుర్ర లలిత అనే మహిళ ఇటీవలే కడుపులో ఉన్న 3 కిలోల కణితతో భాధతో హాస్పిటల్‌లో చికిత్స చేయించుకోగా టీఆర్ఎస్ నాయకులు ఈ విషయాన్ని మిషన్ భగీరథ వైస్ చైర్మన్ బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళగా ఆయన స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి డబ్బులు మంజూరు ఇప్పించారని తెలిపారు. బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు సోమిరెడ్డి శ్రీనివాస్, యువజన విభాగం అధ్యక్షుడు నాగులపెల్లి అంజిరెడ్డి, నాయకులుతదితరులు పాల్గొన్నారు.

వేల్పూర్‌లో..

వేల్పూర్: మండలంలోని ఏడు గ్రామాలలో పదిమంది బాధితులకు సీఎం రిలీప్ పండ్ చెక్కులను శనివారం వేల్పూర్ లో వైస్ ఎంపీపీ రేగుల్ల రాములు, టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మిట్టపల్లి మహిపాల్ అందజేశారు. వేల్పూర్‌కు చెందిన ఆర్, రాములుకు రూ. 70 వేలు, అంక్సాపూర్‌లో ఎ. సాంబయ్యకు రూన 15 వేలు, పి. రాజన్నకు రూ. 40 వేలు, మోతెకు చెందిన సిహెచ్ పెద్ద గంగారెడ్డికి రూ. 75 వేలు, పచ్చల నడ్కుడ ఇర్. రాధిక రూ. 35 వేలు, సిహెచ్ రాజేందర్‌కు రూ. 75 వేలు, కె. రాజన్నకు రూ. 37 వేలు, రామన్నపేట్ కు చెందిన ఆర్. లక్ష్మీ రూ. 20 వేలు, వాడి గ్రామానికి చెందిన బి. మల్లయ్య కు రూ. 35 వేలు, అమినాపూర్ కు చెందిన వై. పద్మకు రూ. 50 వేలు చొప్పున మంజూరైన సీఎం కేసీఆర్ రిలీఫ్ పండ్ చెక్కుల ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మోహన్‌రెడ్డి, టీఆర్ఎస్ నాయకులు దయాకర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

సెన్సార్‌బోర్డు సభ్యుడికి సన్మానం


సెన్సార్ బోర్డు సభ్యుడు వేణుగోపాల్ యాదవ్‌ను సన్మానిస్తున్న ఉప్లూర్ టీడీపీ నాయకులు

కమ్మర్‌పల్లి: సెన్సార్ బోర్డు సభ్యుడు వేణుగోపాల్ యాదవ్‌ను ఉప్లూర్ గ్రామ టీడీపీ నాయకులు శనివారం ఘనంగా సన్మానించారు. మండంలోని ఉప్లూర్ గ్రామానికి చెందిన బాస వేణుగోపాల్‌యాదవ్ తెలుగు చిత్రపరిశ్రమ సెన్సార్ బోర్డు సభ్యుడిగా నియామితులైనందున ఈ సన్మాన కార్యక్రమాన్ని ఘనంగ నిర్వహించారు. పార్టీకితాను అందించిన సేవలకుగాను పార్టీ గుర్తించి ఈ అవకాశం కల్పించిందని, ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి తనవంతు కృషిచేయాలని కష్టపడ్డ వారికి పార్టీ గుర్తింపు తప్పక ఉంటుందని వేణుగోపాల్ యాదవ్ అన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ గ్రామశాఖ అధ్యక్షుడు అవారి భూమోల్ల దేవన్న, సీనియర్ నాయకులు బద్దం మురళిరెడ్డి, బద్దం నగేష్ రెడ్డి, మోహన్ ముదిరాజ్, కుమ్మరి గంగారాం, క్యాతం ప్రతాప్ రెడ్డి గుంటి రమేష్ యాదవ్, శంక్ యాదవ్, నీరడి హరీష్, బైడ్ల శుభాష్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో ఎంఆర్ టీకాలు

వేల్పూర్ : వేల్పూర్ బీసీ కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం ఎంఆర్ టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. పీహెచ్‌సీ సూపర్ వైజర్ ప్రభాకర్ పిల్లలకు ఎంఆర్ వాక్సిన్ ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ మీజిల్స్, రుబెల్లా వ్యాధులు రాకుండా ఉండేందుకు ప్రభుత్వం ముందు జాగ్రత చర్యగా ఈ ఎంఆర్ టీకాను ప్రవేశపెట్టారన్నారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు వేణు, రాధిక, స్వరూప, అంగన్‌వాడీ టీచర్లు స్వరూప, మీన, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

హలో..హలో..

వేల్పూర్ మండల అధికారుల ఫోన్ నెంబర్లు

ఎంపీడీవో	7095510983	ఏపీఎం	8790990142	మం.పశువైద్యాధికారి	9603625163
తహసీల్దార్	9491036905	పీహెచ్‌సీ డాక్టర్	9440795469	ఈజీఎస్‌ఏపీవో	7095510130
ఈవోపీఆర్డీ	9347356708	ఎంఈవో	8341146834	ట్రాన్స్‌కో ఈవో	9440811636
ఎస్సై	9440795469	ఐకేపీ ఏపీఎం	8790990142	ఆర్‌డబ్ల్యూఎస్ ఈవో	8885553302
వ్యవసాయాధికారి	7288894585	ఇరిగేషన్ ఏవో	9701367502		

ఘనంగా వినాయక చవితి వేడుకలు ప్రారంభం



ఏర్గట్లలోని ఫ్రెండ్స్ యూత్ గణపతి



కిసాన్‌నగర్‌లో గణపయ్యను ఊరేగింపుగా తీసుకెళ్తున్న యువకులు



వేల్పూర్‌లో..



రైజింగ్ ఫ్రెండ్స్‌యూత్ ఆధ్వర్యంలో భారీ గణపతి

బాల్కొండ: వినాయక చవితి పండుగ పర్వదినం పురస్కరించుకుని వివిధ ప్రాంతాల్లో గణేష్ ఉత్సవ మండపాల్లో వినాయక విగ్రహాలు కొలువుదీరాయి. బాల్కొండ, ముప్కాల్ మండలాల్లోని గ్రామాల్లో ఉత్సవ సమితులు, యువజన సంఘాలు, కాలనీ అసోసియేషన్, వాణిజ్య, వ్యాపార సంఘాల ఆధ్వర్యంలో ఎక్కడికక్కడ బొజ్జగణపయ్యలను ప్రతిష్టించారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా యువజన సంఘాలు మండపాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. స్థానిక దేవాలయాల నుంచి మండపాల వరకు డప్పు చప్పుల్లతో, మహిళలు మంగళహారతులతో వినాయకుని ప్రతిమలను ఊరేగించారు. ఈ కార్యక్రమాల్లో యువకులు, ఉత్సవ నిర్వాహకులు, మహిళలు పాల్గొన్నారు.

వేల్పూర్ :మండల గ్రామాలలో శుక్రవారం వినాయకుని విగ్రహ ప్రతిష్టాపన భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. వినాయకుని విగ్రహలను డప్పు వాయిద్యాలతో, భక్తి శ్రద్ధలతో భక్తి పాటలతో నృత్యాలు చేస్తు, డప్పు వాయిద్యాలతో ఊరేగింపుగా తీసుకవచ్చి ప్రతిష్టించారు. గ్రామ కమిటీ యూత్ కుల సంఘాల ఆధ్వర్యంలో వినాయక మండపాలు ఏర్పాటు చేశారు.

పూజలు చేసిన సునీల్‌రెడ్డి..

వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా వేల్పూర్ లెవన్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపం వద్ద వినాయక టీఆర్ఎస్ నాయకుడు ముత్యాల సునీల్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఈయన వెంట టిఆర్ఎస్ నాయకులు మోతె రాజరెడ్డి, ప్రసాద్, అశోక్, యాదవ్, పన్నాల రాజేశ్వర్, బాజన్న, తదితరులున్నారు.

మెండోర: మండలంలో వినాయక చవితి పండగను మెండోర, బుస్సాపూర్ , పోచంపాడ్, కోడిచర్ల, సావెల్, వెల్కటూర్ సోన్‌పేట్ , దూదిగాం, చాకిర్యాల్ గ్రామాల ప్రజలు శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జాగిత్యాల్, నిర్మల్ జిల్లాల నుంచి భారీ గణపతిలను తీసుకవచ్చి వాడవాడలా గణేష్ విగ్రహాలను ప్రతిష్టించి భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు. మెండోరలో రెడ్డి, చైతన్య, నెహ్రూ, అంబేద్కర్, రాక్‌స్టార్ యూత్ ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా వేడుకలను గ్రామ విధులు గుండా ఊరేగింపుగా బజాభత్రీలతో మండపాల వద్దకు తీసుకు వచ్చి గణపయ్యాలను ప్రతిష్టించారు. ఈ కార్యక్ర మంలో గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, యువజన సంఘసభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి: పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతిఒక్కరు మట్టివినాయక విగ్రహాలనే ఏర్పాటు చేయాలన్న సందేశాలను తూచాతప్పకుండా అమలుపరుస్తున్నారు మండంలోని చౌట్‌పల్లి గ్రామానికి చెందిన శరత్ యూత్ సభ్యులు. పర్యావరణానికి ఎలాంటి హానికలిగించని మట్టి, వినాయకుడి విగ్రహాన్ని తయారు చేసి, మండపలంలో ప్రతిష్టించి నవరాత్రి పూజలు నిర్వహిస్తు శభాష్ అనిపిస్తున్నారు. ప్లాస్టర్‌ఆఫ్ ప్యారిస్‌తో తయారుచేసిన వినాయక విగ్రహలను నీళ్లలో నిమజ్జనం చేయడంతో నీటి కాలుష్యం, వాతావరణ కాలుష్యం ఏర్పడి మానవ మనవమనుగడకు ముప్పువాటిల్లడంతో పాటు, జీవరాసులు, పశుపక్షాదులకు హానికలిగిస్తుందని గ్రహిచి తమ యూత్ సభ్యులందరు ఆలోచించి పర్యావరణానికి ఎలాంటి హానికలిగించని మట్టి, వినాయక విగ్రహాన్ని తయారు చేయించి పర్యవరణా పరిరక్షనకు తమవంతు ప్రయత్నం చేస్తున్నట్లు యూత్ సభ్యులు తెలిపారు.

భీమ్‌గల్‌లో..

భీమ్‌గల్ : భీమ్‌గల్ మండల కేంద్రంలోని పలు మండపాల్లో శుక్రవారం గణనాథుడు కొలువుదీరి ప్రజలచేత ప్రత్యేక పూజలందుకుంటున్నారు. వినాయక చవితిని పురస్కరించుకుని వివిధ రూపాల్లో వున్న గణనాథుల విగ్రహాలను పట్టణ పొలిమేరల్లో నుండి భక్తులు మేళతాళలు, మంగళ వాయిద్యాలు, గణపతి బొప్పామోరియో అంటూ భజనాలు చేస్తూ మండపాల వరకు భక్తిశ్రద్దలతో తరిలించారు.

ఏర్గట్లలో..

ఏర్గట్ల: వినాయక చవితి పండుగ ఉత్సవాలు శుక్రవారం మండలంలో వివిధ గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. గ్రామాల్లో వివిధ కుల సంఘాలు, యువజన సభ్యులు, వ్యాపార సముదాయాల్లో గణేష్ మండలపాలను రంగురంగులతో తీర్చిదిద్దారు. గ్రామాల్లో వివిధ కళాకృతుల్లో తయారు చేసిన గణేష్ ప్రతిమలు, భారీ సెట్టింగ్‌లు పలువురిని ఆకట్టుకున్నాయి. మండపాల వద్ద నిర్వాహాకులు పూజలు చేశారు.

కమ్మర్‌పల్లి: వినాయక చవితి పర్వదిన సందర్భంగా శుక్రవారం మండపాలలో కొలువుదీరిన వినాయక విగ్రహాలు ఉదయం, సాయంత్రం రెండు పూటల ప్రత్యేక పూజలందుకుంటున్నాయి. శుక్రవారం రాత్రి వరకు వినాయక విగ్రహాలు మేళతాళలు మంగళవాయిద్యాలు గణపతిబోప్పమోరియా నినాదాలతో మండపాలకు చేరాయి. ముందు నుంచి అలంకరణ మాత్రమే కనిపించగా లోపలికి వెలితేనే విఘ్నేశ్వరుడి దర్శనమవుతుంది. కాగా మండల కేంద్రంలోని ముదిరాజ్ యూత్ వినాయకుడు భారీగణపతిగా దర్శనమిస్తాడు.

ఎలిఫెంట్ యూత్ ఆధ్వర్యంలో మట్టి గణపతుల పంపిణీ

వేల్పూర్ : మండలంలోని జాన్కంపేట్ గ్రామ ఎలిఫెంట్ యూత్ ఆధ్వర్యంలో తయారు చేసిన మట్టి గణపతులను శుక్రవారం బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు పెద్దోల గంగారెడ్డి శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్శంగా ఆయన మాట్లాడుతూ పీవోపీతో తయారు చేసిన గణపతుల విగ్రహాలను చెరువులో నిమజ్జనం చేయడం వల్ల పర్యావరణ దెబ్బ తినడంతో నీటి కాలుష్యం ఏర్పడి ప్రజలు పలు వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందన్నారు. మట్టితో తయారు చేసిన గణపతి విగ్రహలను ప్రతిష్టించిన నిమజ్జనం చేస్తే అన్ని విధాల శ్రేయోష్కర మన్నారు. మట్టి గణపతుల వల్ల వాతావరణ మసతూల్యం కాపాడిన వారవుతారన్నారు. మట్టి గణపతులను తయారు చేసి గ్రామస్థులకు పంపిణీ చేస్తున్న యూత్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అనిల్ గౌడ్, ఉపాధ్యాయుడు శంకర్; యూత్ సభ్యులు పాల్గొన్నారు.

మూఢ నమ్మకాలపై జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

మోర్తాడ్: మండలంలోని అన్నీ గ్రామాలలో మూఢ నమ్మకాలపై ప్రజలకు అవగాహన కల్పించేదుకు జన విజ్ఞాన వేదిక ద్వారా అవగాహన కల్పిస్తామని మండల కన్వీనర్ ధర్మన్నొల్ల నర్సయ్య తెలిపారు. ఈ అవగాహన సదస్సులకు జిల్లా అధ్యక్షుడు నర్సింలు గౌడ్, జాతీయ గౌరవ అధ్యక్షుడు డాక్టర్ రాంమోహన్ రావ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్ర రామారావ్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొంటారిని ఆయన తెలిపారు.

చౌట్‌పల్లి కోటి లింగేశ్వరస్వామి ఆలయంలో పూజలు

కమ్మర్‌పల్లి: మండంలోని చౌట్‌పల్లి శివారులోని శ్రీకోటిలింగేశ్వరస్వామి ఆలయలో శనివారం స్త్రీశిశుసంక్షేమం, వృద్ధుల, దివ్యాంగుల శాఖ ఉమ్మడి జిల్ల కోఆర్డినేటర్ బంగారు నవనీత ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలోని ప్రఖ్యాత ప్రత్యాంగిరిమాత అలయంలో ఆలయ అర్చకులు వేద పండితులు గంగాప్రసాద్ దీక్షితులు ఆధ్వర్యంలోశ్రీగణపతి హోమం, శ్రీచక్రకుంకుమార్చన ప్రత్యేక పూజలు నిర్వహించగా బంగారు నవనీత, బంగారు సాయిలు దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హన్మాండ్లు పంతులు, ప్రణవేశ్వరి మాతా తదితరులు పాల్గొన్నారు.



పూజల్లో పాల్గొన్న బంగారు నవనీత దంపతులు

ముప్కాల్‌లో అక్రమ నిర్మాణాల నిలిపివేత

బాల్కొండ: ముప్కాల్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ స్థలంలో చేపడుతున్న అక్రమ నిర్మాణాలను శనివారం తహసీల్దార్ , ఎంపీడీవో అడ్డుకున్నారు. గ్రామ పంచాయతీకి చెందిన సర్వే నెం. 310/2 స్థలంలో కొందరు అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని ఫిర్యాదు రావడంతో జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాలతో గ్రామ పంచాయతీకి చెందిన స్థలంగా పోలీస్ బందోబస్తుతో సూచిక బోర్డును ఏర్పాటు చేశారు.స్థలంలో ఎవరూ నిర్మాణాలు చేపట్ట వద్దని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడితే తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



ముప్కాల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ బోర్డు

'మట్టిగణపతులను ప్రతిష్ఠించి పర్యావరణాన్ని కాపాడాలి'

కమ్మర్‌పల్లి: ప్రతి ఒక్కరు మట్టిగణపతులను ప్రతిష్టించి పర్యావరణాన్ని కాపాడాలని కమ్మర్‌పల్లి ఎస్సై ప్రభాకర్ అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని మిసిమి ఉన్నత పాఠశాల విద్యార్థులు తయారు చేసిన మట్టిగణపతులను ఆయన పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బాలి రవీందర్, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒకరి మృతి

వేల్పూర్: వేల్పూర్ గ్రామ శివారులోని ప్రధాన రహదారిపై శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వాహనం ఢీకొని వేల్పూర్‌కు చెందిన హన్మంత్‌గారి నవీన్ (26) మృతి చెందినట్టు ఎస్సై కృష్ణ తెలిపారు. రాత్రిసమయంలో నవీన్ తన బైక్ పై పొలంవద్దకు వెళ్ళి తిరిగి వస్తుండగా ఎదురుగా వస్తున్న గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టింది. దీంతో తలకు బలమైన గాయం తగలడం వల్ల అక్కడిక్కడే మృతి చెందాడని ఎస్సై తెలిపారు. మృతుడు నవీన్‌కు భార్య లాస్య ఉంది. ఆమె ప్రస్తుతం 5 నెలల గర్భిణి మృతుని భార్య లాస్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం నవీన్ మృతదేహన్ని ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై కృష్ణ తెలిపారు.

వన్నెల్(బి)లో లయన్స్ కంటి శిబిరం విజయవంతం

బాల్కొండ: బాల్కొండ మండలం వన్నెల్(బి)లో బాల్కొండ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఉచిత కంటి శిబిరం విజయవంతం అయింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ తాళ్లభూషన్ కంటి శిబిరాన్ని ప్రారంభించారు. లయన్స్ క్లబ్ గ్రామాల్లో ఉచితంగా కంటి వైద్యశిబిరాలు నిర్వహించి, వందల సంఖ్యలో ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయడం అభినందనీయమన్నారు. మరిన్ని వైద్య శిబిరాలను గ్రామీణ స్థాయిలో విస్తరింపజేయాలని కోరారు. ఆప్తాల్మిక్ వైద్యుడు జైపాల్ కాలే 30 మందికి కంటి పరీక్షలు చేయగా,14 మందిని కంటి ఆపరేషన్ నిమిత్తం జిల్లా కేంద్ర లయన్స్ ఆసుపత్రికి తరలించామని నిర్వాహాకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీపీ కార్యదర్శి చంద్రశేఖర్, గ్రామస్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాలు, నోట్‌బుక్‌ల పంపిణీ

ఏర్గట్ల: మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల విద్యాలయంలో శనివారం విద్యార్థిలను పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్‌లను గ్రామ కమిటీ సభ్యులు పంపిణీ చేశారు. నూతనంగా ప్రారంభించబడిన పాఠశాలలో చదువుతున్న విద్యార్థిలకు వీడీసీ అధ్యక్షుడు దండెవోయిన సాయన్న పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో క్యాషియర్ చిన్న బాలయ్య, టీచర్లు పాల్గొన్నారు.

పక్షవాత బాధితునికి ఆర్థిక సహాయం

వేల్పూర్: మండలంలోని రామన్నపేట్ గ్రామానికి చెందిన పక్షవాత బాధితుడు పఠాని సాయన్నకు శనివారం టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ముత్యాల సునీల్‌రెడ్డి ఆర్థిక సహయాన్ని అందజేశారు. గల్ఫ్‌కు వెళ్లిన సాయన్న పక్షవాతానికి గురై ఇటీవలే తిరిగి స్వగ్రామానికి చేరుకున్నాడు. పేద కుటుంబానికి చెందిన సాయన్న స్థితిగతులను తెలుసుకున్న సునీల్‌రెడ్డి శనివారం రామన్నపేట్‌లోని సాయన్న ఇంటికి వచ్చి వ్యాధి తీవ్రతను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మందుల ఖర్చుల నిమిత్తం సాయన్నకు రూ. 10 వేల నగదు ఆర్థిక సహయాన్ని అందజేశారు. ఈయన వెంట రాజరెడ్డి, సంఘం అనిల్, నర్సయ్య, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

'పెన్షన్ భిక్ష కాదు ఉద్యోగి హక్కు'

మోర్తాడ్:మండల కేంద్రంలోని విద్యావనరుల కేంద్రంలో సీపీఎస్ ఆధ్వర్యంలో పోస్టర్‌లను ఆవిష్కరించారు. అంతేకాక రాష్ట్ర యూటీఎఫ్ ఆధ్వర్యంలో కూడా స్థానిక పాఠశాలలో పోస్టర్‌లను ఆవిష్కరించారు. విద్యావనరుల కేంద్రంలో ఎంఈవో రాజేశ్వర్ ఆధ్వర్యంలో పోస్టర్‌లను ఆవిష్కరించగా స్థానిక ప్రాథమిక పాఠశాలలో యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు రమేష్ ఆధ్వర్యంలో పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ పెన్షన్ భిక్ష కాదని ఉద్యోగి హక్కు అని అన్నారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకలు మల్లేష్, దండు గంగాధర్, రాజేశ్వర్, రమణ, సరోజ, ఎంఈవో కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పీఆర్టీయూ నాయకులు మగ్గిడి శంకర్, ప్రవీణ్, పఠాని గంగాధర్, లక్ష్మీ నారాయణ, గణేష్, రాజేంధర్, సతీష్, దయాకర్, పాల్గొన్నారు.

భీమ్‌గల్‌లో 8.4 మిల్లి మీటర్ల వర్షపాతం నమోదు

భీమ్‌గల్ : భీమ్‌గల్ మండలంలో 8.4 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదయినట్లు తహసీల్దార్ బావయ్య తెలిపారు. మండలంలో గతరెండు రోజులుగా చెదురు ముదురుగా వర్షాలు కురుస్తున్నాయి. శనివారం ఉదయం 8 గంటల వరకు 8.4 మి, మీటర్ల వర్షపాతం నమోదయినట్లు తహసీల్దార్ బావయ్య తెలిపారు.

ఐఐసీటీ శాస్త్రవేత్తలకు 'నైనా సక్సేనా'


కరెంట్ అఫైర్స్



రామచంద్రారెడ్డి ఉప్పుల

జాతీయం

కొత్త నోట్ల విడుదల



గాంధీ సిరీస్‌కు చెందిన కొత్త 50 రూపాయల నీలం రంగు నోట్లను ఆర్‌బిఐ ఆగస్టు 18న విడుదల చేసింది. దీనిపై చారిత్రక నగరం హంపి రాతి రథం చిత్రాన్ని ముద్రించారు. రూ.200 నోటును కూడా ఆగస్టు 25న విడుదల చేసింది. 50 కోట్ల రూ.200 నోట్లను ముద్రించినట్లు ఆర్‌బిఐ ప్రకటించింది.

ట్రిపుల్ తలాక్ చెల్లదు

ట్రిపుల్ తలాక్ చెల్లదని సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది. ఈ విధానం రాజ్యాంగానికి, ఖురాన్ మూల సూత్రాలకు విరుద్ధంగా ఉందని వ్యాఖ్యానించింది. ఆగస్టు 22న సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. తలాక్‌పై సుప్రీంను ఆశ్రయించిన ఐదుగురు మహిళలు సాయరా బానో, ఇష్రత్ జహాన్, గుల్షన్ పర్వీన్, అఫ్రీన్ రెహ్మాన్, అతియా సబ్రీ. ముంబైకి చెందిన భారతీయ ముస్లిం మహిళా ఆందోళన్ సంస్థ ఆరో పిటిషనర్‌గా న్యాయ పోరాటంలో భాగస్వామి అయ్యారు. ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం లోని న్యాయమూర్తులు సీజే జస్టిస్ ఖేహార్, జస్టిస్ నారిమన్, జస్టిస్ జోసెఫ్, జస్టిస్ లలిత్, జస్టిస్ నజీర్. ముమ్మారు తలాక్ అనేది మతపరమైన ఆచారమని, దాన్ని ఆరు నెలల పాటు నిలుపుదల చేసి, ప్రభుత్వం ఒక చట్టం చేయడం మేలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఖేహార్, జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్‌లు తమ తీర్పులో అభిప్రాయపడ్డారు. మిగతావారు దీనితో ఏకీభవించలేదు. ముమ్మారు తలాక్ రాజ్యాంగ అతిక్రమణేనని వారు పేర్కొన్నారు. ఈ మేరకు 3-2 ఆధిక్యంతో సీజేఐ తీర్పు వెలువరించారు.

అంతర్జాతీయం

'బ్రిటన్ చైల్డ్ జీనియస్' రాహుల్

ప్రఖ్యాత భౌతిక శాస్త్రవేత్తలు ఐన్‌స్టీన్, స్టీఫెన్ హాకింగ్‌లకు మించిన మేధస్సు కలిగినవాడిగా మన్ననలు పొందిన బ్రిటన్‌లోని భారత సంతతి బాలుడు(12) రాహుల్ దోషి బాల మేధావి కిరీటాన్ని దక్కించుకొన్నాడు. చానల్ 4 చైల్డ్ జీనియస్ పేరుతో నిర్వహించిన పోటీలో రాహుల్ విజేతగా నిలిచాడు. 9 ఏళ్ల రోనన్‌తో పోటీ పడి 10-4తో విజయం సాధించాడు.

చైనాలో వేగవంతమైన బుల్లెట్ రైలు



ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన బుల్లెట్ రైలును చైనా 2017 సెప్టెంబరు 21 నుంచి నడపనుంది. బీజింగ్ నుంచి వాణిజ్య రాజధాని షాంఘైకి 1250 కి.మీ. దూరాన్ని ఈ రైలు కేవలం నాలుగున్నర గంటల్లోనే చేరుకోగలదు. 'ఫక్సింగ్' పేరుతో ప్రవేశపెట్టనున్న ఈ బుల్లెట్ రైళ్లు గంటకు 350 కి.మీ. వేగంతో ప్రయాణించగలవు.

రాష్ట్రీయం

ఎలిమినేడులో వైమానిక పార్కు

తెలంగాణలో మూడో వైమానిక పార్కును రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడులో ఏర్పాటు చేయనున్నారు. ప్రస్తుతం ఆదిభట్ల, శంషాబాద్‌లలో ఉన్నాయి. కొత్తగా వైమానిక, రక్షణ పరికరాలు తయారీ పరిశ్రమల ఏర్పాటుకు మరికొన్ని సంస్థలు ముందుకొచ్చాయి. ఈ నేపథ్యంలో ఎలిమినేడులో మూడో పార్కు ఏర్పాటు చేయనుంది.

దేశంలోనే అతి పెద్ద ఎఫ్‌డిఐ

ఎస్సార్ ఆయిల్‌ను మాస్కోకు చెందిన చమురు దిగ్గజం రాస్‌నెఫ్ట్‌కు విక్రయించే ప్రక్రియ పూర్తి అయింది. ఎస్సార్‌కు ఈ విక్రయం వల్ల రూ.83850 కోట్లు లభించాయి. భారత్‌లోకి అతి పెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి ఇదే. రష్యా నుంచి ఏ దేశానికైనా వెళ్లిన భారీ పెట్టుబడి కూడా ఇదే.

పురస్కారం

జాతీయ క్రీడా అవార్డులు

కేంద్ర ప్రభుత్వం 2017 ఆగస్టు 22న జాతీయ క్రీడా అవార్డులను ప్రకటించింది. ఇద్దరికి ఖేల్ రత్న, 17 మందికి అర్జున, ముగ్గురిని ధ్యాన్‌చంద్, ఏడుగురిని ద్రోణాచార్య అవార్డులకు ఎంపిక చేసింది. ఆగస్టు 29న రాష్ట్రపతిభవన్‌లో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఈ అవార్డులను క్రీడాకారులకు అందజేస్తారు.

రాజీవ్ ఖేల్‌రత్న..



దేశంలో అత్యున్నత క్రీడా పురస్కారం. ఈ అవార్డు కింద రూ.7.5 లక్షల నగదు ఇస్తారు. దేవేంద్ర ఝఝూరియా (పారా అథ్లెట్ - జావెలిన్ త్రో), సర్దార్‌సింగ్ - హాకీ

ద్రోణాచార్య...

కోచ్‌లకు ఇచ్చే అత్యున్నత పురస్కారం. ఈ అవార్డు కింద రూ. 5 లక్షల నగదు బహుమతి ఇస్తారు. ఆర్.గాంధీ (మరణానంతరం) - అథ్లెటిక్స్, హీరానంద్ కటారియా - కబడ్డీ, జీఎస్ఎస్‌వి ప్రసాద్ - బ్యాడ్మింటన్, బ్రిజ్‌భూషణ్ మొహంతి - బాక్సింగ్, పి.ఎ.రాఫెల్ - హాకీ, సంజయ్ చక్రోబర్తి - షూటింగ్, రోషన్ లాల్ - రెజ్లింగ్

అర్జున..

17 మందిని అర్జున అవార్డుకి ఎంపిక చేశారు. అవార్డు కింద రూ.5లక్షల నగదు అందిస్తారు. సురేఖ - ఆర్చరీ, కౌష్బీర్ కౌర్ - అథ్లెటిక్స్, అరోకియా రాజీవ్ - అథ్లెటిక్స్, ప్రశాంతి సింగ్ - బాస్కెట్‌బాల్, లైష్రాం దేవేంద్రోసింగ్ - బాక్సింగ్, చటేశ్వర్ పూజరా - క్రికెట్, హర్మన్‌ప్రీత్ కౌర్ - క్రికెట్, ఓయినమ్ బెంబెందేవి - ఫుట్‌బాల్, ఎస్ఎస్‌పి చౌరాసియా - గోల్ఫ్, ఎస్‌వి సునీల్ - హాకీ, జస్వీర్‌సింగ్ - కబడ్డీ, ప్రకాశ్ - షూటింగ్, అమల్‌రాజ్ - టేబుల్ టెన్నిస్, సాకేత్ మైనేని - టెన్నిస్, సత్య వ్రత్ కడియన్ - రెజ్లింగ్, మరియప్పన్ తంగవేలు - పారా అథ్లెట్, వరుణ్ సింగ్ భాటి - పారా అథ్లెట్

ధ్యాన్‌చంద్..

క్రీడా రంగానికి విశేష సేవలు అందించినవారికి ఈ జీవిత సాఫల్య పురస్కారాన్ని బహూకరిస్తారు. ఈ అవార్డు కింద రూ.5 లక్షల నగదు అందజేస్తారు. భూపేంద్రసింగ్ - అథ్లెటిక్స్, సయ్యద్ షహీద్ హకీం - ఫుట్‌బాల్, సుమరాయ్ టెటె - హాకీ

కెసిఆర్‌కి 'గ్లోబల్ అగ్రికల్చర్ లీడర్‌షిప్'



తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు ప్రతిష్ఠాత్మక గ్లోబల్ అగ్రికల్చర్ లీడర్‌షిప్- 2017 అవార్డుకు ఎంపిక య్యారు. తెలంగాణలో రైతులు, వ్యవసాయరంగం అభివృద్ధికి సీఎం తీసుకొంటున్న చర్యలు, రైతుల సంక్షేమానికి చేసిన విశేష సేవలకు ఈ అవార్డు దక్కింది. రైతులకు దాదాపు 17 వేల కోట్ల రుణాలు మాఫీ చేశారు. ఎరువుల కొనుగోలుకు ఎకరానికి ప్రతి పంట కాలానికి రూ.నాలుగు వేలు అందించడం వంటి నూతన పథకాలను ప్రవేశపెట్టారు. 2008లో 'ఇండియన్ కౌన్సెల్ ఆఫ్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్' ఈ అవార్డును ఏర్పాటు చేసింది. 2009లో స్వామినాథన్, 2011లో శరద్‌పవార్, 2013లో రమణ్‌సింగ్, 2014లో ప్రకాశ్‌సింగ్ బాదల్, 2015లో అఖిలేష్ యాదవ్, 2016లో శివరాజ్‌సింగ్ చౌహాన్, రతన్ టాటాలకు ఈ అవార్డును అందించారు.

ఐఐసీటీ శాస్త్రవేత్తలకు 'నైనా సక్సేనా'

హైదరాబాద్‌కు చెందిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ సంస్థకు చెందిన శాస్త్రవేత్తల బృందానికి ప్రతిష్ఠాత్మక నైనా సక్సేనా అవార్డు దక్కింది. సామాజిక సంక్షేమం, పారిశ్రామిక పురోగతి కోసం మెంబ్రేన్ టెక్నాలజీని వృద్ధి చేయడంలో చేసిన కృషికి ఖరగ్‌పూర్ ఐఐటీ 'నైనా సక్సేనా ఎక్సలెన్స్ ఇన్ టెక్నాలజీ అవార్డు- 2017'ను అందజేసింది. కెమికల్ ఇంజనీరింగ్ విభాగం ముఖ్య శాస్త్రవేత్త శ్రీధర్ ఆధ్వర్యంలోని బృంద సభ్యులు పావని వాద్యా, సిద్ధార్థ మాలిక్, వైవిఎల్. రవికుమార్, గోవర్ధన్, చంద్రశేఖర్ ఈ పురస్కారాన్ని అందుకొన్నారు. ఔషధ, ఉక్కు, వస్త్ర, పెట్రో కెమికల్ విభాగాల్లో అవసరమయ్యే ఎలక్ట్రోడయాలసిస్, నానోఫిల్ట్రేషన్ ప్లాంట్లను రూపొందించడంలో ఈ బృందం కీలకంగా వ్యవహరించింది. సామాజిక సంక్షేమంలో భాగంగా 14 అధునాతన ఆర్వో ప్లాంట్లను వీరు రూపొందించారు.

కపిలవాయి లింగమూర్తికి 'దేవులపల్లి'

దేవులపల్లి రామానుజరావు పురస్కారానికి ప్రముఖ కవి పండితుడు, పరిశోధకుడు కపిలవాయి లింగమూర్తి ఎంపికయ్యారు. రామానుజరావు శత జయంతిని పురస్కరించుకొని తెలంగాణ సారస్వత పరిషత్ ఈ అవార్డును అందిస్తోంది. పాలమూరు జిల్లాలో 1928లో జన్మించిన లింగమూర్తి కవితలు, గీతాలు, వచనాలు, శతకాలు, కావ్యాలు, నాటకాలు, స్థల చరిత్రలు, బాల సాహిత్యం వంటి అనేక ప్రక్రియల్లో శతాధిక గ్రంథాలు రచించారు.

స్వయం ఉపాధి



మైనంపాటి శ్రీనివాసరావు
బిజినెస్ కన్సల్టెంట్
సెల్: 9866119816

సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధితో వివిధ రంగాల్లో నూతన ఉత్పత్తుల ఆవిష్కారం సర్వ సాధారణమైంది. ఇదే కోవలో భవన నిర్మాణ రంగం కూడా విభిన్నమైన ఉత్పత్తులకు నాంది పలికింది. కృత్రిమ ఇసుక, కృత్రిమ కంకర, కృత్రిమ చెక్క బోర్డులు, యుపివిసి ద్వారబంధాలు, తలుపులు, ఎఎసి బ్లాకులు వంటి అనేక రకాలు తరాల నాటి సంప్రదాయ ఉత్పత్తులకు ప్రత్యామ్నాయాలుగా వాడుకలోకి వచ్చాయి. అలాగే ప్రస్తుతం నిర్మాణ రంగంలో పర్యావరణానికి అనుకూలంగా ఉండే ఫైబర్ సిమెంట్ బోర్డులు వచ్చి చేరాయి.

ఫైబర్ సిమెంట్ బోర్డులు: పోర్టులాండ్ సిమెంట్, ఫ్లైయాష్, రంపపు మిల్లు పొట్టు/ చెక్కపొడి, ఉడ్ పల్ప్, సిలికా / క్వార్జ్ పొడి, ఇసుక, కొన్ని

ఫైబర్ సిమెంట్ బోర్డులు



రసాయనాలను నిర్ణీత నిష్పత్తిలో బాగా కలిపి 4, 6, 8, 10, 12, 14, 16 మిల్లీ మీటర్ల మందంతో బోర్డులు తయారు చేస్తారు. వీటిని నునుపుగా ఉండేలా వివిధ డిజైన్లలో సిమెంటు రంగు/ ఇతర రంగుల్లో కూడా తయారు చేస్తున్నారు. సాధారణంగా ఈ బోర్డులు 122 సెం.మీ. వెడల్పు, 244 సెం.మీ. పొడవుతో ఉంటాయి. అవసరాన్ని బట్టి పొడవు / వెడల్పులను మార్చుకోవచ్చు.

లక్షణాలు: ● నీటిని పీల్చుకొనే లక్షణం తక్కువగా ఉంటుంది. త్వరగా ఎండుతుంది. ● మంటలను తట్టుకొనే లక్షణాలు ఉంటాయి. ● పర్యావరణానికి హాని చేకూర్చే ఆస్‌బెస్టాస్‌కు ప్రత్యామ్నాయంగా వినియోగించవచ్చు. ● ధృఢంగా ఉండి దీర్ఘకాలం మన్నికతో ఉంటాయి. ● మేకులు కొట్టడానికి, సిమెంట్‌తో అతికించడానికి అనుకూలంగా ఉంటాయి. ● వాతావరణ పరిస్థితులను తట్టుకొని నిలబడతాయి. ● శబ్దాన్ని, వేడిని ప్రసరించవు. అంటే ఇన్సులేటర్‌గా పనిచేస్తాయి. దీని వల్ల భవన విద్యుత్ ఆదా అవుతుంది. ● వీటి అమరిక వల్ల భవనం లోపలి, బయటి భాగాలు అందంగా, రిచ్‌గా కనిపిస్తాయి.

వినియోగం: ● ఫైబర్ సిమెంట్ బోర్డులను భవనం లోపలి భాగాల్లో ప్లై ఉడ్‌కు ప్రత్యామ్నాయంగా వినియోగించవచ్చు. అరల విభజనకు వాడవచ్చు. ● కిచెన్, బాత్ రూమ్స్‌లో టేబుల్ టాప్‌గా వాడవచ్చు. ● గోడల ప్లాస్టరింగ్‌కు బదులు వీటిని అమర్చడం ద్వారా భవన లోపలి భాగాలను అందంగా మార్చవచ్చు ● నేలమీద టైల్స్ వేయడానికి ముందు ఈ బోర్డులను పరచి వాటిపై ఉడెన్ టైల్స్, సిరామిక్ టైల్స్ అతికించవచ్చు. ● వాణిజ్య ప్రదేశాల్లో తక్కువ మందం పార్టిషన్స్ కోసం ఇనుప లేదా చెక్క చట్రాల్లో ఈ బోర్డులను బిగించి తక్కువ ఖర్చుతో కేబిన్స్ ఏర్పరచవచ్చు. ● రూఫ్ సీలింగ్ కోసం వీటిని వాడవచ్చు ● భవనం లోపలి గోడలకు సగం వరకు లేదా మొత్తంగా వీటిని అంటించవచ్చు. ● ప్రి ఫ్యాబ్రికేటెడ్ గృహాల నిర్మాణంలో విస్తృతంగా వాడవచ్చు. ● భవనం బయటి గోడలకు వీటిని అతికించడం ద్వారా గోడలను వాతావరణ ప్రభావ మార్పుల నుంచి రక్షించడమే కాకుండా ఆకర్షణీయంగా కనిపించేలా ఉంచవచ్చు. ● అన్ని రకాల భవన నిర్మాణాల్లో అంటే నివాస గృహాలు, కార్యాలయాలు, వాణిజ్య భవనాలు, షాపింగ్ కాంప్లెక్స్‌లు, హోటళ్లు, వంటి అన్ని రకాల భవన నిర్మాణాలకు ఈ బోర్డులను వినియోగించవచ్చు.

యంత్ర పరికరాలు: ఆటోమేటిక్ ఫైబర్ సిమెంట్ బోర్డ్ ప్రొడక్షన్ ప్లాంట్, బోర్డ్ కటింగ్ పరికరాలు, లిఫ్టింగ్ యంత్రాలు, ఇతర పరికరాలు

ముడి పదార్థాలు

● పోర్టులాండ్ సిమెంట్ ● ఫ్లైయాష్ ● రంపపు పొట్టు ● ఇసక ● సిలికా పొడి ● రసాయనాలు

తయారీ: నిర్ణీత నిష్పత్తిలో ముడి పదార్థాలను నీటితో కలిపి జావగా తయారుచేసి మౌల్డ్‌లో వేసి బోర్డులను తయారు చేస్తారు. తరవాత వీటిని ఆటో క్లేవ్‌లో ఉంచి స్టీమ్ ద్వారా తేమ తొలగిస్తారు. గోదాములో భద్రపరచి మార్కెట్‌కు తరలిస్తారు.

మార్కెటింగ్: ఈ బోర్డులను ప్రధానంగా భవన నిర్మాణంలో మాత్రమే కాకుండా గృహ, పారిశ్రామిక, వాణిజ్య, ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లోని నిర్మాణదారులకు వీటిని మార్కెట్ చేయాల్సి ఉంటుంది. ఫ్యాక్టరీలు, గోదాములు, స్టోర్ కాంప్లెక్స్‌లు, హెల్త్ క్లబ్స్, సూపర్ మార్కెట్లు, మల్టీ ప్లెక్సులు, గృహ సముదాయాలకు వీటిని విస్తృతంగా వినియోగించవచ్చు. కాబట్టి భవన నిర్మాణదారులు, కాంట్రాక్టర్లును టార్గెట్ చేసి డైరెక్ట్ మార్కెటింగ్ పద్ధతిలో అమ్మకాలు జరుపుకోవాల్సి ఉంటుంది.

పరిశ్రమ వివరాలు:

ఉత్పత్తి సామర్థ్యం: రోజుకు 2,000 బోర్డులు(122 ౖ 244 సెం.మీ)


పరిశ్రమ వ్యయం: రూ.650 లక్షలు(రూ.6.50 కోట్లు)

What is the total number of...

QUANTITATIVE APTITUDE

Direction (1-5): Study the following bar graph and table carefully and answer the given question.

Bar graph shows the number of employees working in YES & YES Publication in different departments and table shows the ratio between male and female employees



Departments	Male	Female
Content	7	18
Typing	2	3
Account	7	8
Production	2	3
Selling	19	6
HR	4	8

1. What is the total number of males working in all the departments together?
(1) 755 (2) 925 (3) 988 (4) 784 (5) None of these
2. What is the number of females working in the HR department?
(1) 458 (2) 428 (3) 436 (4) 400 (5) None of these
3. What is ratio between the total number of males working in the Production department and Selling department?
(1) 8 : 19 (2) 18 : 7 (3) 14 : 15 (4) 17 : 8
(5) None of these
4. In which department is the lowest number of Females working?
(1) Content (2) Production (3) HR
(4) Account (5) None of these
5. What is the total number of employees from all the departments together in YES & YES Publication?
(1) 1500 (2) 1575 (3) 1525 (4) 1625
(5) None of these
6. A man borrows ₹ 3000 at rate of 10% compounded annually. At the end of each year, he pays back ₹ 1000. How much amount should be pay at the end of the 3rd year to clear all his dues?
(1) ₹1583 (2) ₹1789 (3) ₹1600 (4) ₹1683
(5) None of these
7. How many 4 letter words with or without meaning can be formed out of the letters of the word, 'LOGARITHMS', if repetition of letters is not allowed?
(1) 40 (2) 400 (3) 5040 (4) 2520
(5) None of the above
8. In a lottery, there are 10 prizes and 25 blanks. A lottery is drawn at random. What is the probability of getting a prize?
(1) $\frac{1}{10}$ (2) $\frac{2}{5}$ (3) $\frac{2}{7}$ (4) $\frac{5}{7}$ (5) None of these
9. How many five-digit numbers can be formed using the digits 2, 3, 8, 7, 5 exactly once such that the number is divisible by 125?
(1) 0 (2) 1 (3) 4 (4) 3 (5) 5
10. Bipin invested ₹ 1,50,000 in a business. After 5 months, Lucky invested ₹ 6,25,000 in the same business while Bipin invested an additional ₹ 3,00,000. Due to its rising popularity, Jawed also invested ₹ 5,00,000 in the same. If the profit earned at the end of one year by Bipin is ₹ 37,400 and by Lucky is ₹ 42,000, then find the profit earned by Jawed.
(1) ₹ 25,200 (2) ₹ 28,800 (3) ₹ 31,200
(4) ₹ 32,200 (5) ₹ 34,280

Direction (11- 15): In the following question two equations I and II are given. Solve the equations and answer the questions.

Give Answer if
(1) $x > y$ (2) $x \geq y$ (3) $x < y$ (4) $x \leq y$
(5) $x = y$ or Relation between x and y cannot be established.

11. I. $\sqrt{1225x} + \sqrt{4900} = 0$
II. $(81)^{1/4} y + (343)^{1/3} = 0$



B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching
Centre, Guntur.

RRB, PO's & Clerks Special

12. I. $\frac{18}{x^2} + \frac{6}{x} - \frac{12}{x^2} = \frac{8}{x^2}$
II. $y^3 + 9.68 + 5.64 = 16.95$
13. I. $\frac{(2)^5 + (11)^3}{6} = x^3$
II. $4y^3 = -(589 \div 4) + 5y^3$
14. I. $12x^2 + 11x + 12 = 10x^2 + 22x$
II. $13y^2 - 18y + 3 = 9y^2 - 10y$
15. I. $(x^{7/5} \div 9) = 169 \div x^{3/5}$
II. $y^{1/4} \times y^{1/4} \times 7 = 273 \div y^{1/2}$

Answers With Explanation

(1-5) :

1. (3) Required total
$= \frac{100}{25} \times 7 + \frac{200}{5} \times 2 + \frac{300}{15} \times 7 + \frac{400}{5} \times 2 + \frac{500}{25} \times 19 + \frac{600}{12} \times 4$
$= 28 + 80 + 140 + 160 + 380 + 200$
$= 988$
2. (4) Required no. of female in HR department
$= 600 \times \frac{8}{12} = 400$
3. (1) Required ratio
$= 400 \times \frac{2}{5} : 500 \times \frac{19}{25}$
$= 160 : 380$
$= 8 : 19$
4. (1) No. of females working in Content department
$= \frac{100}{25} \times 18 = 72$
Production department
$= \frac{400}{5} \times 3 = 240$
HR department $= \frac{600}{12} \times 8 = 400$
Account department $= \frac{300}{15} \times 8 = 160$
∴ Required answer is Content department
5. (5) Required total
$= 100 + 200 + 300 + 400 + 500 + 600$
$= 2100$
6. (4) Let he should pay ₹ x at the third year.
ATQ,
$x = 3000 \left(1 - \frac{10}{100}\right)^3 - 1000 \left(1 + \frac{10}{100}\right)^2 - 1000 \left(1 + \frac{10}{100}\right)^1$
$\Rightarrow x = 3993 - 1210 - 1100$
$\Rightarrow x = ₹\ 1683$
7. (3) 'LOGARITHMS' contains 10 different letters.
Required no. of words
= No. of arrangement of 10 letters, taking 4 at a time.
$= 10_{P_4} = \frac{10 \times 9 \times 8 \times 7 \times 6!}{6!}$
$= 5040$
8. (3) Here, n(s) = 10 + 25 = 35
and n(E) = 10
So, P (E) = $\frac{n(E)}{n(S)}$
P (getting a prize) = $\frac{10}{10+25}$
$= \frac{10}{35} = \frac{2}{7}$
9. (4) Let us find some of the smaller multiples of 125. They are 125, 250, 375, 500, 625, 750, 875, 1000 ...
A five-digit number is divisible by 125, if the last three digits are divisible by 125. So the possibilities are 375 and 875, 5 should come in unit's place, and 7 should come in ten s place. Thousand's place should contain 3 or 8. We can do it in 2! ways. Remaining first two digits, we can arrange in 2! ways. So we can have 2! × 2! = 4 such numbers.
There are: 23875, 32875, 28375, 82375.
10. (2) Bipin invested ₹1,50,000 in an educational startup.
After 5 months, Lucky invested ₹ 6,25,000 in the same startup while Bipin invested an additional ₹ 3,00,000.
Total investment made by Bipin
= 150000 × 5 + 450000 × 7 = ₹ 39,00,000
Total investment made by Lucky
= 625000 × 7 = ₹ 43,75,000
Let the number of months for which Jawed made the investment be ₹ a
Ratio of profits
= 3900000 : 4375000 : 500000 a
= 156 : 175 : 20a
Let the total profits be ₹ b
Given, profit earned at the end of one year by Bipin is ₹ 37,440 and by Lucky is ₹ 42,000.
$\frac{156}{156+175+20a} \times b - 37440$
and $\frac{175}{156+175+20a} \times b - 42000$
Solving these two equations we get,
$a = 6$
and b = ₹ 1,08,240
Profit made by Jawed
= 108240 – 37440 – 42000
= ₹ 28,800

(11-15) :

11. (5) I. $\sqrt{1225x} + \sqrt{4900} = 0$
$\Rightarrow 35x = -70$
$\Rightarrow x = -2$
II. $(81)^{\frac{1}{4}} y + (343)^{\frac{1}{3}} = 0$
$\Rightarrow 3y = -7$
$\Rightarrow y = \frac{-7}{3}$
Clearly, $x > y$
12. (3) I. $\frac{18}{x^2} + \frac{6}{x} - \frac{12}{x^2} = \frac{8}{x^2}$
$\Rightarrow \frac{18 + 6x - 12}{x^2} = \frac{8}{x^2}$
$\Rightarrow 6x + 6 = 8$
$\Rightarrow 6x = 2 \quad \Rightarrow x = \frac{2}{6} = \frac{1}{3}$
II. $y^3 + 9.68 + 5.64 = 16.95$
$\Rightarrow y^3 = 16.95 - 15.32$
$\Rightarrow y^3 = 1.63 \quad \Rightarrow y = \sqrt[3]{1.63}$
Clearly, $x < y$
13. (1) I. $\frac{(2)^5 + (11)^3}{6} = x^3$
$\Rightarrow \frac{32 + 1331}{6} = x^3 \quad \Rightarrow \frac{1363}{6} = x^3$
$\Rightarrow x^3 = 227.16$
II. $4y^3 = -(589 \div 4) + 5y^3$
$\Rightarrow y^3 = \frac{589}{4} \quad \Rightarrow y^3 = 147.25$
Clearly, $x > y$
14. (2) I. $12x^2 + 11x + 12 = 10x^2 + 22x$
$\Rightarrow 2x^2 - 11x + 12 = 0$
$\Rightarrow 2x^2 - 8x - 3x + 12 = 0$
$\Rightarrow 2x(x - 4) - 3(x - 4) = 0$
$\Rightarrow (2x - 3)(x - 4) = 0$
$\Rightarrow x = \frac{3}{2}, 4$
II. $13y^2 - 18y + 3 = 9y^2 - 10y$
$\Rightarrow 4y^2 - 8y + 3 = 0$
$\Rightarrow 4y^2 - 2y - 6y + 3 = 0$
$\Rightarrow 2y(2y - 1) - 3(2y - 1) = 0$
$\Rightarrow (2y - 3)(2y - 1) = 0$
$\Rightarrow y = \frac{3}{2}, 1$
Clearly, $x \geq y$
15. (5) I. $\left(x^{\frac{7}{5}} \div 9\right) = 169 \div x^{\frac{3}{5}}$
$\Rightarrow \frac{x^{\frac{7}{5}}}{9} = \frac{169}{x^{\frac{3}{5}}}$
$\Rightarrow x^{\frac{7}{5}+\frac{3}{5}} = 169 \times 9$
$\Rightarrow x^{\frac{10}{5}} = 169 \times 9$
$\Rightarrow x^2 = 169 \times 9 \quad \Rightarrow x = 39 - 39$
II. $y^{\frac{1}{4}} \times y^{\frac{1}{4}} \times 7 = 273 \div y^{\frac{1}{2}}$
$\Rightarrow y^{\frac{1}{2}+\frac{1}{2}} = \frac{273}{7} \quad \Rightarrow y = 39$
Clearly, $x \geq y$

ఉద్యోగాలు

గెయిల్ ఇండియా

గెయిల్ ఇండియా లిమిటెడ్- ఎస్ 3, ఎస్ 5 గ్రేడ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 151
ఎస్ 5 గ్రేడ్ పోస్టులు
ఫోర్‌మన్
విభాగం: ఎలక్ట్రికల్ **ఖాళీలు:** 40
అర్హత: 60 శాతం మార్కులతో డిప్లొమా(ఎలక్ట్రికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్) ఉత్తీర్ణులై ఉండాలి
విభాగం: ఇన్‌స్ట్రుమెంటేషన్ **ఖాళీలు:** 35
అర్హత: ఫస్టుక్లాస్ మార్కులతో డిప్లొమా (ఇన్‌స్ట్రుమెం టేషన్/ ఇన్‌స్ట్రుమెంటేషన్ & కంట్రోల్ ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్/ ఎలక్ట్రికల్ & ఇన్‌స్ట్రుమెంటేషన్/ ఎలక్ట్రానిక్స్ / ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్) పూర్తిచేసి ఉండాలి
జూనియర్ కెమిస్ట్ **ఖాళీలు:** 12
అర్హత: 55 శాతం మార్కులతో ఎమ్మెస్సీ(కెమిస్ట్రీ) ఉత్తీర్ణులై ఉండాలి
జూనియర్ సూపరింటెండెంట్
విభాగం: అఫీషియల్ లాంగ్వేజ్ **ఖాళీలు:** 5
అర్హత: 55 శాతం మార్కులతో డిగ్రీ (హిందీ లిటరేచర్)/ డిగ్రీ + డిప్లొమా(ట్రాన్స్‌లేషన్ ఇన్ హిందీ టు ఇంగ్లీష్ వైస్ వర్సా) పూర్తిచేసి ఉండాలి ఇంగ్లీష్ ఒక సబ్జెక్టుగా ఉండాలి. కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి.
ఎస్ 3 గ్రేడ్ పోస్టులు
అసిస్టెంట్
విభాగం: స్టోర్స్ & పర్చేజ్ **ఖాళీలు:** 15
అర్హత: 55 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణత+ కంప్యూటర్ అప్లికేషన్ స్కిల్స్
అకౌంట్స్ అసిస్టెంట్ **ఖాళీలు:** 24
అర్హత: 55 శాతం మార్కులతో బికాం డిగ్రీ ఉత్తీర్ణత + కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి
మార్కెటింగ్ అసిస్టెంట్ **ఖాళీలు:** 20
అర్హత: 55 శాతం మార్కులతో బిబిఎ/ బిబిఎస్/ బిబిఎం/ బిఎంఎస్ ఉత్తీర్ణత + కంప్యూటర్ అప్లికేషన్స్‌లో బేసిక్ నాలెడ్జ్ & ఎమ్మెస్ ఆఫీస్ పరిజ్ఞానం ఉండాలి
వయసు: దరఖాస్తు నాటికి 18 ఏళ్లు నిండి ఎస్ 5 గ్రేడ్ పోస్టులకు 30 ఏళ్లు, ఎస్ 3 గ్రేడ్ పోస్టులకు 28 ఏళ్లు మించరాదు
ప్రొబెషన్: ఏడాది
ఎంపిక: రాత పరీక్ష, ట్రేడ్ టెస్ట్, స్కిల్ టెస్ట్, కంప్యూటర్ ప్రొఫిషియెన్సీ టెస్ట్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.50
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
వెబ్‌సైట్: www.gailonline.com

అడ్మిషన్స్

ఎన్ఐఇఎల్ఐటి

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ & ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎన్ఐఇఎల్ఐటి)- 24 వారాల **పీజీ డిప్లొమా (ఇండస్ట్రియల్ ఆటొమేషన్ సిస్టం డిజైన్)** కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సు ప్రారంభం: సెప్టెంబరు 25 నుంచి
అర్హత: బిఇ/ బిటెక్ ఉత్తీర్ణత
వెబ్‌సైట్: http://nielit.gov.in/calicut

మేనేజ్

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ మేనేజ్‌మెంట్(మేనేజ్)- పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ మేనేజ్‌మెంట్ (అగ్రి బిజినెస్ మేనేజ్‌మెంట్) కోర్స్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సు వ్యవధి: రెండేళ్లు
అర్హత: కనీసం 50 శాతం మార్కులతో ఏదేని డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ నిర్వహించే క్యాట్ 2017లో అర్హత పొంది ఉండాలి.
దరఖాస్తు స్వీకరణకు ఆఖరు తేదీ: 2018 జనవరి 1
వెబ్‌సైట్: www.manage.gov.in

మానవత సదన్‌కు

అమ్మలేని లోటు లేకుండా చూస్తా..

● ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డి



మానవత సదన్‌లో మాట్లాడుతున్న ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డి

డిచ్‌పల్లి: గతంలో జిల్లా కలెక్టర్‌గా పనిచేసి మానవతసదన్‌ను ఏర్పాటు చేసి ఇటీవలే హైదరాబాద్ బదిలీపై వెళ్లిన యోగితారాణా లేని లోటును సదన్ విద్యార్థులకు అన్ని విధాలుగా అండగా ఉంటూ ఎల్లప్పుడు తోడునీడగా ఉంటానని ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం మానవత సదన్‌లో ఏర్పాటు చేసిన గణపతి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ఇన్‌చార్జి కలెక్టర్ దంపతులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థుల బాగోగులను వారు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి కలెక్టర్ మాట్లాడుతూ సదన్ విద్యార్థులకు ఎలాంటి లోటు రాకుండా అన్ని విధాలుగా సహాయ సహకారాలను అందిస్తామని తెలిపారు. ఎలాంటి సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని పీడీ సుధాకర్‌రావు, కేర్‌టేకర్ రమేష్‌లకు కలెక్టర్ ఆదేశించారు. మానవతా సదన్ విద్యార్థులకు ఏది అవసరమున్నా తనకు ఫోన్‌ద్వారా తెలియజేయాలని పేర్కొన్నారు. విద్యార్థులు చక్కగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని విద్యార్థులకు భోజనం, బోధన విషయంలో ఎలాంటి లోటు రాకుండా చూడాలని సిబ్బందిని ఆయన ఆదేశించారు. నిర్మాణంలో ఉన్న భవన నిర్మాణం పనులను తక్షణం పూర్తి చేయాలని ఇన్‌చార్జి కలెక్టర్ కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. పవర్‌గ్రీడ్ అధికారులతో మాట్లాడి విద్యార్థులకు సోలార్‌ఫెన్సింగ్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటానని కలెక్టర్ హామీ ఇచ్చారు. విద్యార్థులకు మిఠాయిలు, వాటర్ బాటిళ్లను పంపిణీ చేశారు.

'చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి'


ఖిల్లా: పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులు చట్టాలపై అవగాహనను కలిగి ఉండాలని న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి సూర్యచంద్రకళా విద్యార్థులకు సూచించారు. సుప్రీంకోర్టు, హైకోర్టు ఆదేశాల మేరకు పాఠశాలల్లో విద్యార్థులకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగానే శనివారం నగరంలోని మాడ్రన్ పబ్లిక్ స్కూల్‌లో 7,8,9 ,10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చట్టాలపై అవగాహన కలిగి ఉండడం వల్ల నేరాలు చేయడానికి ముందస్తు చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందన్నారు. అందు కోసం విద్యార్థులు చట్టాలను తెలుసుకోవాలని పేర్కొన్నారు. ఈ సదస్సులో సీనియర్ న్యాయవాదులు రాజ్‌కుమార్‌సుబేదార్, ఆశనారయణ, ప్రిన్సిపాల్ సురేందర్, మాడ్రన్ స్కూల్ సిబ్బంది. విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కొలువుదీరిన గణనాథుడు

● ఘనంగా భక్తుల నీరాజనాలు

● ప్రారంభమైన గణేష్ నవరాత్రి ఉత్సవాలు

● శోభాయమానంగా మారిన గణేష్ మండపాలు



నవీపేటలోని కౌండిన్య గణేష్ మండలి ఆధ్వర్యంలో పెన్సిళ్లు, షార్ప్‌నర్‌లతో తయారు చేసిన గణపతి

నిజామాబాద్ కల్చరల్: జిల్లాలో గణపతి ఉత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. జిల్లా వ్యాప్తంగా గణపతి నామస్మరణతో ప్రారంభమైన ఉత్సవాలు 11 రోజులపాటు జరుగుతాయి. సర్వ విఘ్నాలను తొలగించు గణనాథుడా అంటూ భక్తులు వేడుకుంటూ గణనాథుడికి ప్రత్యేక పూజలు చేశారు. గణనాథుడిని మండపాలకు తరలించే ఊరేగింపుతో వీధులన్నీ గణపతి బప్ప మోరియా నామస్మరణతో మారుమోగాయి. గణపతి ప్రతిమలను మేళతాళాలతో గణపతి మండలి వరకు ఊరేగింపుగా తీసుకొచ్చి ప్రతిష్ఠాపన చేశారు. పలు సంఘాల గణపతి మండలి నిర్వాహకులు ఒకే రకమైన దుస్తులను ధరించి ఊరేగింపుగా వస్తూ చూపరులను ఆకట్టుకున్నారు. నగరంలో రామమందిరంలో గణపతి మండళ్ల నిర్వాహకులు ప్రత్యేక పూజలు, భజనలు నిర్వహించారు. అనంతరం గణపతి మండలి వద్ద ప్రత్యేకంగా ఆలంకరించిన గద్దెలపై గణపతిని ప్రతిష్ఠించారు. ఉదయం నుంచి రాత్రి వరకు గణపతిల ప్రతిష్ఠాపన, పూజలు కొనసాగాయి. నగరంలోని శివాజీనగర్, వినాయక్‌నగర్, కుమార్‌గల్లి, వర్నిచౌరస్తా, దుబ్బమున్నూరుకాపు సంఘం, కిషన్‌గంజ్, కంఠేశ్వర్, తదితరప్రాంతాల్లో భారీ ఎత్తున ఉండే విగ్రహాలను ఏర్పాటు చేశారు. నగరంలో 12వేలపైన విగ్రహాలను స్థాపించారు. జిల్లా కేంద్రం నుంచి భారీ సంఖ్యలో విగ్రహాలను చుట్టూ పక్కల గ్రామాలకు తరలించడంతో బైపాస్‌రోడ్ల వద్ద భారీ సంఖ్యలో వాహనాలు నిలిచిపోయి. ఈ యేడాది స్వచ్ఛంద సంస్థలు పర్యావరణ ప్రేమికులు పిలుపునిచ్చిన దృష్ట్యా మట్టి గణపతులను ప్రతిష్ఠించి పూజలు జరిపారు.

భక్తులతో కిటకిటలాడిన గణపతి ఆలయాలు

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని నగరంలోని గణపతి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. సర్వజనిక్ గణపతి ఆలయంలో ఉదయం గణపతి పంచామృతాభిషేకం, నూతన వస్త్రాలంకరణ నిర్వహించారు. ఆలయప్రధాన అర్చకులు వేలేటి పశుపతిశర్మ భక్తులచే సామూహిక వ్రతాని నిర్వహించారు. గాయత్రినగర్‌లోని, సిద్ధివినాయక, బ్రహ్మపురిలోని వరసిద్ధి, బోర్గాంలో లక్ష్మీగణపతి, రఘునాథచెరువు వద్ద గల వినాయక ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నగరంలోని మహాగణపతి ఆలయంలో వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు రాజుశర్మ వినాయకుడికి పంచామృత అభిషేకం చేశారు.

వెల్లివిరిసిన మతసామరస్యం



గణనాథుడికి లడ్డూను సమర్పిస్తున్న ముస్లింలు

రుద్రూరు: కుల, మతం అనే భేదం లేకుండా పలువురు ముస్లింసోదరులు గణనాథుడి సన్నిధిలో తరించారు. మండల కేంద్రంలోని అడపగల్లీలో గల శ్రీహనుమాన్ గణేష్ మండలి వద్ద శుక్రవారం ప్రతిష్ఠించిన గణనాథుడి చేతిలో ముస్లింసోదరులు లడ్డు సమర్పించారు.

విదేశాల్లో వినాయకుడికి ఘనంగా పూజలు

ఆర్మూర్ రూరల్ : ఆర్మూర్‌కు చెందిన ప్రవాస భారతీయులు శుక్రవారం ఇజ్రాయిల్‌లోని టెల్ అవీ,, పట్టణంలో హిందూ ధర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ప్రవాస భారతీయులు వినాయకుడిని ప్రతిష్ఠించి పూజలు నిర్వహించారు. రమేష్‌రెడ్డి, అంకాపూర్ గంగాధర్, సల్ల చిన్నబోజన్న, తిరుపతి గౌడ్, వంశీగౌడ్, గంగాధర్, రాజు, దాసరి శ్రీకాంత్, శ్రీనివాస్‌రెడ్డి, ఏలెటి గంగారెడ్డి, వేణుగౌడ్, మోహన్, నరేష్, సాయిలు, మహేష్ పాల్గొన్నారు.

దుబాయ్ సోనాపూర్‌లో..

భీమగల్ : భీమ్‌గల్ మండలానికి చెందిన కర్క నారాయణ రెడ్డి తన స్నేహితులతో కల్సి దుబాయ్ సోనాపూర్‌లో శుక్రవారం వినాయక మండల ఏర్పాటు చేసి గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భాస్కర్, ప్రవీణ్, శ్రీను, కాశీరాంఉన్నారు.

బహెరాన్‌లో...



బహెరాన్‌లో వినాయక చవితి వేడుకలు

కమ్మర్‌పల్లి: పద్మశాలీ సమాజ్ బహెరాన్ ఆధ్వర్యంలో శుక్రవారం వినాయకచవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం పద్మశాలీ ద్వితీయ వవార్షికోత్సవం, జంధ్యాల పౌర్ణమి, జాతీయ చేనేత దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు. పద్మశాలీ సమాజ్ బహెరాన్ చైర్మన్ అల్లె గంగాధర్, అధ్యక్షుడు కట్టాల జనార్దన్ తదితరులు ఉన్నారు.

సీఎంను కలిసిన టీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి

ఇందూరు: అగ్రికల్చరల్ లీడర్‌షిప్ అవార్డు వరించిన సీఎం కేసీఆర్‌ను, నారీ ప్రతిభా పురస్కారం అందుకున్న ఎంపీ కవితను టీఆర్ఎస్ జిల్లా అధికార ప్ర తినిధి దాదన్నగారి విఠల్‌రావు కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. శనివారం హై దరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో జిల్లా వెలమ సంఘం అధ్యక్షులు, టీఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి దాదన్నగారి విఠల్‌రావు అవార్డులు అందుకున్న ఇరువురిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్‌కు, ఎంపీ కవితకు అవార్డు రావడంతో సముచిత గౌరవం దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు నాయకులు ఉన్నారు.

లోతట్టు ప్రాంతాల్లో పర్యటించిన మేయర్

◆ యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశం


లోతట్టు ప్రాంతాలను పరిశీలిస్తున్న మేయర్

ఇందూరు: నగరంలో కురిసిన భారీ వర్షానికి జలమయమైన లోతట్టు ప్రాంతాలను శనివారం మేయర్ ఆకుల సుజాత శ్రీశైలం పర్యటించారు. 18,22,35 డివిజన్‌లలో వర్షపునీరు నిలిచిన ప్రదేశాలను పరిశీలించారు. నగరంలోని రోటరీనగర్, న్యాల్‌కల్‌రోడ్, సంతోష్‌నగర్, ఇంద్రపూర్ కాలనీలలో అధికారులతో కలిసి వెళ్లి పరిస్థితి సమీక్షించారు. నీరునిలిచిన ప్రదేశాలలో స్థానిక కాలనీ వాసులను పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. నీరు నిలువకుండా తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. వెంటనే పక్కనున్న అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సహాయక చర్యలు చేపట్టాలని మరోసారి నీరునిలిచి ప్రజలకు ఇబ్బందులు కలిగితే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. అనంతరం కార్పొరేషన్ కార్యాలయంలోని తన చాంబర్‌లో ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, పారిశుద్ధ్య విభాగం అధికారులతో అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేసి లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలువకుండా తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులతో చర్చించారు. వెంటనే అవసరమైన చోట ప్యాచ్‌వర్కులు, ఆక్రమణలు తొలగించాలని ఆదేశించారు. ఎన్నిసార్లు చెప్పిన అధికారులు పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని హెచ్చరించారు. ప్రజలకు ఇబ్బందులు కలిగేలా అధికారులు ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకోక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్, నరేందర్‌గౌడ్, సదానందం, పంచరెడ్డిసూరి, అధికారులు తదితరులు ఉన్నారు.


పూజలు చేస్తున్న పోలీసు కమిషనర్ కార్తికేయ

పోలీసు శాఖలో కొలువుదీరిన గణనాథుడు

• పూజలు నిర్వహించిన సీపీ కార్తికేయ

ఖిల్లా: వినాయక చవితిని పురస్కరించుకుని పోలీసు శాఖ ఆధ్వర్యంలో గణేష్ మండపాన్ని ఏర్పాటు చేసి వినాయక విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా పోలీసు కమిషనర్ కార్తికేయ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ డి.ఆనంద్‌కుమార్, నగర ఇన్‌స్పెక్టర్ సుభాష్ చంద్రబోస్, ఒకటోటౌన్ ఎస్ హెచ్‌వో నాగం రవీందర్, రిజర్వు ఇన్‌స్పెక్టర్ సీహెచ్ మల్లికార్జున్, హెడ్ క్వార్టర్ సిబ్బంది పాల్గొన్నారు.

పోచమ్మగల్లి గణపతి వద్ద అన్నదానం

• పాల్గొన్న కాంగ్రెస్ నాయకుడు మహేష్‌గౌడ్

నిజామాబాద్ అర్బన్: నగరంలోని పోచమ్మగల్లిలో గల రవితేజ గణేష్ మం డలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అతిపెద్ద కొబ్బరికాయ గణపతి వద్ద శనివారం అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. అర్బన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మహేష్ గౌడ్, ఇతర నేతలు వినాయకున్ని దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు అన్నదానం చేశారు. ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, వర్షాలు కురవాలని ప్రార్థించినట్లు మహేష్‌గౌడ్ తెలిపారు. విఘ్నాలు తొలగి ప్రతీ ఒక్కరి జీవితంలో విజయాలు కలిగేలా చూడాలని వినాయకున్ని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలోనే అతిపెద్ద వినాయకుడి విగ్రహాన్ని కొబ్బరి కాయలతో తయారు చేయడం అభినందనీయమమన్నారు. ఈ సందర్భంగా రవితేజ గణేష్ మండలి నిర్వహకులు కిరణ్, రాజు, తదితరులను అభినందించారు. గణేష్ మండలి నిర్వహకులు మహేష్‌గౌడ్, ఇతర నేతలను సన్మానించారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ నాయకులు నరేందర్‌గౌడ్, బుజ్జి, నాగరాజు, అమృతపూర్ గంగాధర్, దయాకర్‌గౌడ్, శేఖర్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

మట్టి గణపతి విజేతలకు బహుమతుల ప్రదానం

ఇందూరు: వినాయక చవితిని పురస్కరించుకొని వివిధ పాఠశాలల విద్యార్థులకు మట్టి గణపతి తయారీలో పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశామని రోటరీ క్లబ్ అధ్యక్షులు జితేంద్రమాలాని అన్నారు. శనివారం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మట్టి గణపతుల తయారీ లో ప్రతిభ కనబర్చిన విజేతలకు బహుమతి కార్యక్రమం జరిగింది. అనంతరం విద్యార్థులకు జ్ఞాపికలు, సర్టిఫి కెట్లను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి బాస ప్రకాశ్, వీరేం ద్రకుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

'మట్టి గణపతిని పంపిణీ చేయడం అభినందనీయం'

ఇందూరు: పర్యావరణ పరిరక్షణకు యువత నడుం బిగిస్తూ ప్రతీ యేడు మట్టి గణపతులు ఉచితంగా అందజేయడానికి ముందుకు రావడం అభినందనీయమని టీఆర్ఎస్ సీనియర్ నాయకులు ధర్మపురి సురేందర్ అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అ తిథిగా విచ్చేసిన ధర్మపురి సురేందర్ చేతుల మీదుగా సుమారు 500 గణ పతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు నాంచారి యతిన్ కృష్ణ, దాత్రిక రమేష్, చైతన్యకృష్ణ, శ్రీహరి, రమేష్ పాల్గొన్నారు.

మట్టి గణపతులను పంపిణీ చేసిన కార్పొరేటర్

నిజామాబాద్ కల్చరల్: వినాయక చవితి పురస్కరించుకొని నగరంలోని అరోమా దాబా హోటల్‌లో శుక్రవారం జరిగిన మట్టిగణపతుల పంపిణీ కార్యక్రమంలో కార్పొరేటర్ కొండపాక జ్యోతి ముఖ్య అతిథిగా పాల్గొని భక్తులకు మట్టి గణపతులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మధు మాట్లాడుతూ ఐదేళ్లుగా పర్యావరణాన్ని కాపాడాలనే ఉద్దేశ్యంతో మట్టి గణపతులను ఉచి తంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ యేడాది మూడు రకాల 350 గణ పతులను పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాజు, నవీన్, శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.


సుభాష్‌నగర్‌లోని పార్వతీపుత్ర గణేష్ మండలి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుడు

ఆర్ఎంపీ, పీఎంపీలు అల్లోపతి మందులు రాయకూడదు

◆ ఐఎంఏ జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ రామ్మోహన్‌రావు


మాట్లాడుతున్న డాక్టర్ రామ్మోహన్‌రావు

పెద్దబజార్: గ్రామీణ ప్రాంతంలో ఇష్టా రాజ్యంగా ప్రజలను మోసం చేస్తున్న ఆర్ఎంపీ, పీఎంపీలు అల్లోపతి మందులు రాయకూడదని ఐఎంఏ జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ రామ్మోహన్‌రావు అన్నారు. శనివారం నగరంలోని ఖలీల్‌వాడీలోని విజన్ హాస్పిటల్‌లో ఐఎంఏ ఆధ్వర్యంలో ని ర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ఆర్ఎంపీ, పీఎంపీలు పని చేస్తున్న వారికి క్వాలిఫై డాక్టర్లు కాదని ప్రైవేటు హాస్పిటల్ రెండు, మూడేళ్ల ట్రెయినింగ్ చేసిన పీఎంపీలు గ్రామీణ ప్రాంతంలో వారిని డాక్టర్లు అని పిలుస్తారన్నారు. ఈ ట్రైనింగ్ చేసిన పీఎంపీలు సర్టిఫికెట్‌లు ఎక్కడ నుంచి తెస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. పీఎంపీ అసోసియేషన్ నుంచి సర్టిఫికెట్ కావాలన్నా ఎవరో ఇస్తారో ఇంతవరకు తెలియదన్నారు. పీఎంపీ సర్టిఫికెట్ కోసం 3వేల నుంచి 5వేల వరకు డబ్బులు తీసుకొని పీఎంపీ సర్టిఫికెట్ ఇస్తున్నారన్నారు. మాజీ ఐఎంఏ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ వినోద్‌కుమార్ గుప్త మాట్లాడుతూ ఇష్టం వచ్చినట్లు రాజకీయ నాయకులు పీఎంపీలతో చెప్పిన మాట గ్రామీణ ప్రజలు వింటారని రాజకీయ నాయకులు పీఎంపీలను ముందు పెట్టుకొని పార్టీల నాయకులు ఎదుగుతుంటారన్నారు. ప్రజలను మోసాలు చేస్తున్న రాజకీయ నాయకులు పీఎంపీలకు మద్దతు ఇస్తున్నారన్నారు. ఈ సమావేశంలో ఐఎంఏ ప్రధాన కార్యదర్శి డాక్టర్ అజ్జ శ్రీనివాస్, డాక్టర్ సుభాష్, డాక్టర్ నీలి రాంచందర్, డాక్టర్ దీపక్ రాథోడ్, డాక్టర్ కృష్ణ మూర్తి, డాక్టర్ కౌలయ్య, బాన్సువాడ డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

జెండాజాతర వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ


వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

నిజామాబాద్ కల్చరల్: నగరంలోని శ్రీజెండా బాలాజీ దేవస్థానం యందు శ్రీజెండా జాతర ఉత్సవాలు 2017 సందర్భంగా శనివారం జెండా బాలాజీ ఆలయంలో గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి జెండా బాలాజీ దేవస్థానం ఈవో శ్రీరాంరవీందర్‌గుప్త, 18వ డివిజన్ కార్పొరేటర్ గంగామణి నరేందర్‌గౌడ్, మోర సాయిలు, అజయ్‌సంగ్వాయి, సూర్యప్రకాష్, యుగంధర్, ఆలయ అర్చకులు వి.నాగరాజుచారి, ఉషా పాల్గొన్నారు.

వేతనాలు పెంచాలని అధ్యాపకుల వినతి

నిజామాబాద్ అర్బన్: జిల్లాలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో అతిథి అధ్యాపకులుగా పనిచేస్తున్న లెక్చరర్స్‌కు వేతనాలు పెంచాలని తెలంగాణ డిగ్రీ లెక్చరర్స్ ఫోరం ఆధ్వర్యంలో శనివారం ఇంచార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రస్తుతం 8వేలు వేతనం ఇస్తున్నారని సమానపనికి సమాన వేతనం అనే ప్రాథమిక హక్కును తాము పొందడం లేదన్నారు. దశాబ్ధకాలంలో రెండుసార్లు పేరివిజన్ కమిటీ వేసినప్పటికీ తమ పట్ల వివక్ష కొనసాగుతుందని కేవలం పిరియడ్‌కు రూ.100 నుంచి 500లు ఇస్తున్నారనిన్నారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్స్ హరిసన్, వసంత్, దిక్రాంత్, సందీప్, పాల్గొన్నారు.

మధర్ థెరిసాను ఆదర్శంగా తీసుకోవాలి: ఇన్నర్‌వీల్ క్లబ్


నర్సులను సన్మానిస్తున్న దృశ్యం


జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

ఇందూరు: సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టి నిరుపేదలను ఆదుకున్న గోప్ప సంఘ సేవకురాలు మధర్ థేరిస్సాను ఆధర్శంగా తీసుకుని ముందుకు సాగాలని ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలు జయశ్రీ అన్నారు. శనివారం మధర్ థేరిసా జయంతిని పురస్కరించుకుని ప్రభుత్వ ఆసుపత్రి నర్సులకు ఇన్నర్ వీల్ క్లబ్, జేసిరేట్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కారక్రమాన్ని ఉద్దేశించి అధ్యక్షురాలు జయశ్రీ మాట్లాడుతూ నర్సింగ్ వృత్తి ద్వారా పరోక్షంగా రోగులకు నర్సులు సేవ చేస్తున్నారని కోనియాడారు. ఉత్తమ సేవలందిస్తున్న ఆరుగురు నర్సులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విశాల్, క్లబ్ కార్యదర్శి మూడ శిరిష, ప్రతినిధులు మూడ నాగభూషణం, డాక్టర్ పోల మీరా నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

ఇందూరు యువత ఆధ్వర్యంలో..

నిజామాబాద్ కల్చరల్: మానవమూర్తి సేవా తత్పరులు మధర్‌థెరిసా జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. ఇందూరు యువత ఆధ్వర్యంలో నెహ్రూ యువ కేంద్రంలో జరిగిన ఈ వేడుకల్లో మధర్‌థెరిస్సా చిత్రపటానికి పూలమాలలు వేసి వేడుకలను జరిపారు. ఈ సందర్భంగా నెహ్రూ యువ కేం ద్రం సమన్వయకర్త రాంచందర్‌రావు మాట్లాడుతూ సేవా అనే పదానికి సరైన నిర్వచనాన్ని ఇచ్చిన ఘనత మధర్ థెరిసా అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు సాయిబాబా, వినయ్, దీషా, ప్రసాదచారి, భాస్కరా చారి, శ్రీ కాంత్, ఆరాధన, ఆకాశ్, కిశోర్ పాల్గొన్నారు.

ప్రతీ విద్యార్థి ఐదు మొక్కలు నాటాలి: ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ నలిని

మోపాల్: ప్రతీ విద్యార్థి ఐదు మొక్కలను నాటాలని సాంఘిక సంక్షేమ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ నలిని విద్యార్థులకు సూచించారు. శనివారం కళాశాల ఆవరణలో విద్యార్థులచే పూలమొక్కలను నాటించారు. ఇప్పటికే కళాశాల ప్రాంగణంలో సుమారు వెయ్యి మొక్కలను నాటించాలన్నారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా ప్రాంగణంలో మొలసిన పిచ్చిమొక్కలను విద్యార్థులందరూ సమిష్టిగా తొలగిస్తారని అన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు ప్రతినిత్యం వ్యాయామం, క్రీడా పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. మొక్కలు నాటే కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

విద్యుత్ సమస్య పరిష్కారానికి కృషి



ఏఈ నాగశర్వాని, మోపాల్

ఆంధ్రజ్యోతి: మీ పరిధిలో ఎన్ని గ్రామాలు, ఎన్ని కాలనీలు ఉన్నాయి ?

ఏఈ: బోర్గాం(పి), మాధవనగర్, పాంగ్రా గ్రామాలతో పాటు ఆర్యనగర్, బ్యాంక్ కాలని, మహాలక్ష్మినగర్, న్యూ హౌసింగ్ బోర్డు కాలనీలు ఉన్నాయి.

ఆంధ్రజ్యోతి: మీ పరిధిలో వ్యవసాయ విద్యుత్ కనెక్షన్‌లు ఎన్ని ఉన్నాయి? విద్యుత్ కనెక్షన్‌లు ఎన్ని ఉన్నాయి ?

ఏఈ: గృహ, పంప్ కనెక్షన్‌లు ఎనిమిది వేల మూడు వందల వ్యవసాయ కనెక్షన్‌లు ఉన్నాయి.

ఆంధ్రజ్యోతి: సిబ్బంది కొరత ఉందా? ఇంకా ఎంతమంది అవసరం ఉంది ?

ఏఈ: సిబ్బంది కొరత ఉంది. ఒకరు లైన్ ఇన్‌స్పెక్టర్, ఇద్దరు లైన్‌మెన్‌లు, ఇద్దరు అసిస్టెంట్ లైన్‌మెన్‌లు కావాలి.

ఆంధ్రజ్యోతి: విద్యుత్ సబ్ స్టేషన్‌లో కెపాసిటిని ఎంతవరకు పెంచారు ?

ఏఈ: ప్రజలకు విద్యుత్ అంతరాయం కలగకుండా ఉండేందుకు సుమారు రూ. కోటితో వ్యవసాయానికి రెండు 5 ఎంవీఏ ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: ప్రతీ నెల విద్యుత్ బకాయిల వసూళ్ల టార్గెట్ ఎంత?

ఏఈ: ప్రతీ నెల విద్యుత్ బకాయిల వసూళ్ల టార్గెట్ సుమారు 65లక్షల వరకు ఉంటుంది.

ఆంధ్రజ్యోతి: ఆర్యనగర్ కాలనీలో హై టెన్షన్ వైర్లతో ఇంట్లో ఉన్న టీవీలు, ఫ్రిడ్జ్‌లు విద్యుత్ మీటర్లు కాలిపోతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వారికి ఏదైనా నష్ట పరిహారం అందిస్తున్నారా?

ఏఈ: బాధితులు తమకు దరఖాస్తు చేసుకుంటే నష్టపరిహారం ఇచ్చే విధంగా చూస్తాం.

- మోపాల్

నియోజకవర్గంలో విస్తారంగా వర్షాలు

- నిండుతున్న చెరువులు
- పారుతున్న కాల్వలు
- చురుగ్గా సాగుతున్న వ్యవసాయ పనులు

నిజామాబాద్ రూరల్: మండలంలో రెండు రోజులుగా వరుసగా కురుస్తున్న వర్షాల వల్ల రూరల్ మండలంలో 8 మి.మీ.ల వర్షం నమోదైనట్లు వాతావరణ శాఖ అధికారుల అంచనా. కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలతో మండలంలోని ఖానాపూర్, ఆకుల కొండూరు, కాలూరు, పాల్దా, గుండారం, సారంగపూర్ చెరువుల్లోకి నీరు వచ్చి చేరింది. కొత్తపేట నుంచి ఖానాపూర్, పాల్దా వరకు ఉన్న నిజాం సాగర్ కెనాల్‌తో పాటు పులాంగ్ వాగు ప్రవహిస్తోంది. వర్షాకాలం ముగిసే సమయంలో వర్షాలు ఓ మోస్తరుగా కురవడంతో ఈసారి ఖరీఫ్ సీజన్‌కు వేసిన పంటలకు ఊరటనిచ్చినట్లయింది.

కళకళలాడుతున్న చెరువులు

మోపాల్: మండలంలో శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షంతో ఆయా గ్రామాల్లో ఉన్న చెరువుల్లోకి నీరు వచ్చి చేరడంతో రైతులు, ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని మంచిప్ప, కొండెం చెరువు, కులాస్‌పూర్, పెద్ద చెరువులతో పాటు ఆయా గ్రామాల్లో కుంటలు వర్షంతో నిం డిపోతున్నాయి. రైతుల పొలాల్లోకి నీరు రావడంతో సంతో షాన్ని వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని మోపాల్ గ్రామం లో నవీన్‌కు చెందిన నివాసపు ఇళ్లు వర్షానికి కూలిపోయింది.

తెగిన వంతెన.. నీటమునిగిన పొలాలు

డిచ్‌పల్లి: ఇందల్వాయి మండలంలోని ఇందల్వాయి తండా చిన్నవాగు వంతెన వర్షందాటికి కొట్టుకు పోయింది. దీంతో వాగు పక్కనే ఉన్న వ్యవసాయ పంటపొలాలు నీటమునిగాయి. వర్షం దాటికి పొలాల్లో ఇసుకమేటలు పెట్టాయి. దీంతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్దన్, రెవెన్యూ వ్యవసాయ శాఖ అధికారులు వెంటనే వాగును సందర్శించి నష్టపరిహారాన్ని అంచనా వేసి నివేదికలు ప్రభుత్వానికి పంపాలని ఆదేశించారు. భారీ వర్షంతో సిర్నాపల్లి చెరువు అలుగు ఎల్లగ ఇందల్వాయి చెరువు 75 శాతం నిండి ఒకవైపు రైతుల్లో ఆనందం వెల్లివిరుస్తుండగా మరోవైపు తండా రైతులు వంతెనను తక్షణం మరమ్మతులు చేయించి రాకపోకలను క్రమ బద్ధీకరించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



నిండిన మంచిప్ప చెరువు



కలిగోట్‌లో వర్షానికి కూలిపోయిన ఇళ్లు

కలిగోట్‌లో వర్షానికి కూలిన ఇళ్లు

జక్రాన్‌పల్లి: కురుస్తున్న వర్షానికి మండలంలోని కలిగోట్ గ్రామంలో శనివారం అంతాగౌడ్, నారాగౌడ్, శంకర్‌గౌడ్‌లకు చెందిన నాలుగు నివాసపు పెంకుటిళ్లు కూలిపోయాయి. ఇండ్లు కూలే సమయంలో ఇళ్లలో ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పిందని గ్రామస్తులు తెలిపారు. ఈ సమయంలో కుటుంబ సభ్యులు పనులకు వెళ్లారు. విషయం తెలుసుకున్న బాధిత కుటుంబ సభ్యులు ఇంటికి వచ్చి కూలిపోయిన ఇళ్లను చూసి బోరున విలపించారు. ఘటన స్థలాన్ని తహసీల్దార్ గంగారాం సందర్శించి పరిశీలించారు. తహసీల్దార్‌తో పాటు సర్పంచ్ గంగాధర్, ఎంపీటీసీ సునీత, ఉపసర్పంచ్ శ్రీనివాస్, కొలిప్యాక్ సింగిల్‌విండో చైర్మన్ ఆత్మకూరి నర్సయ్య, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కరుణాకర్‌గౌడ్, వీడీసీ సభ్యులు కూలిపోయిన ఇళ్లను సందర్శించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదు కోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

టీఆర్‌ఎస్ ప్రభుత్వం నిరుపేదలది: ఎమ్మెల్యే బాజిరెడ్డి



లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే బాజిరెడ్డి

డిచ్‌పల్లి: సీఎం కేసీఆర్ పేదల అభ్యున్నతి కోసం అంకుఠిత దీక్షతో పనిచేస్తున్నారని నిరుపేదల పాలిట కేసీఆర్ దేవుడని ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్దన్ అన్నారు. శనివారం ఇందల్వాయి తహసీల్దార్ కార్యాలయంలో కల్యాణ లక్ష్మీ చెక్కులను ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. గతంలో ఏ ప్రభుత్వాలు చేయని అభివృద్ధిని టీఆర్‌ఎస్ ప్రభుత్వం చేసి చూపుతుందని రాబోయే ఎన్నికల్లో ప్రతీఒక్కరు ప్రభుత్వానికి అం డగా నిలవాలని ఇచ్చిన హామీని నిలుపుకున్న ఘన త కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఈ సందర్భంగా ఇందల్వాయి గ్రామంలో 4, తిర్మన్‌పల్లి 2, ధర్మారం 4, నల్లవెల్లి 2, అన్సాన్‌పల్లి 2, ఎల్లారెడ్డిపల్లి 2, సిర్నాపల్లి 2 చెక్కులను ఎమ్మెల్యే బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఇందిర, పార్టీ అధ్యక్షుడు రమేష్‌నాయక్, కృష్ణ, నాయకులు నర్సయ్య, జగన్, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

'కల్యాణలక్ష్మీ' పేదలకు కొండంత అండ: ఎమ్మెల్యే

నిజామాబాద్ రూరల్: పెళ్లిళ్లు చేసే తల్లిదండ్రులకు కళ్యాణలక్ష్మి పథకం వరం లాంటిదని ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్దన్ అన్నారు. శనివారం బ్యాంక్‌కాలనీలోని ఆయన నివాసంలో రూరల్ మండలంలోని గ్రా మాలకు చెందిన 61 మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సంతోష్, సర్పంచ్‌లు పద్మావతి, అశోక్, నాగయ్య, పోశెట్టి, ఒడ్డెన్న, పెద్దులు పాల్గొన్నారు.

కొలువుదీరిన ఘననాథులు

నిజామాబాద్ రూరల్: మండలంలోని అన్ని గ్రామాల్లో వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని గణనాథులు కొలువుదీరారు. 11 రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాల్లో భాగంగా తొలిరోజు సాయంత్రం భక్తులు మేళతాళాలతో, డప్పు వాయిద్యాలతో నృత్యాలు చేస్తూ విఘ్నేశ్వరుడిని ప్రతిష్ఠించారు.

గ్రామాల్లో కొలువుదీరిన విఘ్నేశ్వరుడు..

డిచ్‌పల్లి: మండలంలోని 23 గ్రామాల్లో, 10 గిరిజన తండాలలో శుక్రవారం గణపయ్యలు కొలువుదీరారు. రంగురంగుల విద్యుత్ దీపాలతో మండపాలను నిర్వాహకులు సుందరంగా అలంకరించారు. గణనాథుల పూజలకు పెద్ద సంఖ్యలో గ్రామీణ ప్రజలు, స్తానికులు హాజరై మొక్కులు తీర్చుకున్నారు.

గ్రామ గ్రామాన వినాయకుల ప్రతిష్ఠాపన

సిరికొండ : వినాయక చవితి సందర్భంగా గ్రామాల్లో వినాయకుల విగ్రహాలను భక్తులు అత్యంత భక్తితో ప్రతిష్ఠించారు. ప్రతి గ్రామంలో యువకులు గణేష్ మండపాలను ఏర్పాటు చేసి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠిం చారు.

జక్రాన్‌పల్లిలో..

జక్రాన్‌పల్లి: మండలంలోని అన్ని గ్రామాల్లో శుక్రవారం గణేష్ మండళ్ల భక్తులు మండపాలలో వినాయకులను ప్రతిష్టించి ప్రత్యేక పూజలు చేశారు. శనివారం జక్రాన్‌పల్లిలో గణేష్ మండపంలో ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్దన్ పాల్గొని వినాయకుడికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అప్పల పెద్ద రాజన్న, టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు భోజన్న, ఎంపీటీసీలు దీకొండ శ్రీనివాస్, మాసం లక్ష్మినర్సు, ఉపసర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్, నాయకులు బాల కిషన్, గాజుల నర్సయ్య, కైలాస్ శ్రీనివాస్, గణేష్ మండపాల భక్తులు పాల్గొన్నారు.

మండలంలో గణేష్ విగ్రహాల ప్రతిష్ఠాపన

మోపాల్: మండలంలోని ఆయా గ్రామాలలో శుక్రవారం గణేష్ విగ్రహాలను ప్రతిష్టాపన చేశారు. మండలంలోని బోర్గాం(పి), ఠాణాకుర్దు, మోపాల్, కంజర్, కులాస్‌పూర్, ముల్లంగి, నర్సింగ్‌పల్లి, బాడ్సి, ముదక్‌పల్లి, మంచిప్ప, కాల్పోల్, ఎల్లమ్మకుంట, సిర్పూర్, న్యాల్‌కల్ గ్రామాల్లో యువకులు, గ్రామపెద్దలు ఆధ్వర్యంలో గణేష్ విగ్రహాలను ప్రతిష్టించారు.

బీజేపీలో వైసీపీ జిల్లా అధ్యక్షుడు చేరిక

డిచ్‌పల్లి: జిల్లా వైఎస్‌ఆర్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నాయుడు ప్రకాష్ శనివారం రాత్రి బీజేపీలో చేరారు. బీజేపీ ప్రతినిధి రామ్ మాధవ్ ఆధ్వర్యంలో నాయుడు ప్రకాష్ బీజేపీ కండువాను హైదరాబాద్‌లోని ఇంపీరియల్ గార్డెన్‌లో వేసుకున్నట్లు ఆయన తెలిపారు. 20ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలో సెక్రెటరీగా పని చేసిన నాయుడు ప్రకాష్ నాలుగేళ్లుగా వైఎస్‌ఆర్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. రాజకీయ భవిష్యత్తు కోసమే తాను పార్టీ మారానని ప్రకాష్ 'ఆంధ్రజ్యోతి'తో చెప్పారు.

పరిపాలన భవనం ముందు పీడీఎస్‌యూ నాయకుల నిరసన

డిచ్‌పల్లి: తెలంగాణ విశ్వవిద్యాలయం పరిధిలోని నిజామాబాద్ డిగ్రీ కళాశాలల మొదటి సెమిస్టర్ ఫలితాలు వచ్చిన ఇంతవరకు మెమోలు ఇవ్వని పరిస్థితి దాపురించిందని శనివారం పరిపాలన భవనం ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో పీడీ ఎస్‌యూ నాయకులు సరిత, సౌందర్య, అన్వేష్ పాల్గొన్నారు.

ఉత్తమ మెమోరియల్ అవార్డును అందుకున్న శాస్త్రవేత్త



అవార్డును అందుకుంటున్న శాస్త్రవేత్త రాజేశ్వర్

సిరికొండ: ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి వ్యవ సాయ శాస్త్రవేత్త సిరికొండ మండలవాసి డాక్టర్ ఎం.రాజేశ్వర్ నాయక్ మథర్ థెరిస్సా జన్మదినం సందర్భంగా మదర్‌థెరిస్సా మెమోరియల్ అవార్డును అందుకున్నారు. తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ సామాజిక సేవ సంస్థ ఈ అవార్డును ప్రధానం చేసింది. వ్యవసాయ కళాశాలలో శనివారం జరిగిన కార్యక్రమంలో డాక్టర్ రాజేశ్వర్ నాయక్ మెమోంటోను అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కళశాల డీన్ డాక్టర్ జె.సత్యనారాయణ రాజేశ్వర్ నాయక్ చేసిన సేవలను కొనియాడారు. అవార్డు రావడం పట్ల సర్పంచ్ కెతావత్ మంజుల బాల్‌సింగ్, ఎంపీటీసీ సభ్యులు మాలవల్ శీలా బాయి ఆనందం వ్యక్తం చేస్తూనే తమ ముషీర్‌నగర్ ఘనతను రాష్ట్ర స్థాయిలో చాటిచెప్పిన రాజేశ్వర్‌నాయక్‌ను అభినందించారు.

మానవత మూర్తి మథర్‌థెరిస్సా

నోబెల్ అవార్డు గ్రహిత భారత రత్నా మధర్‌థెరిస్సా మానవ సేవలకు పెట్టింది పేరని సత్యాశోధక్ నర్సయ్య అన్నారు. మధర్‌థెరిసా జయంతి సందర్భంగా సత్యశోధక్ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో థెరిస్సా చిత్రపటానికి ప్రిన్స్‌పాల్ నర్సయ్య పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. నర్సయ్య మాట్లాడతూ సమాజంలో ఆపదలో ఉన్నవారందరికి అమ్మగా తన సేవలను అందించిన గొప్ప మానవత మూర్తి అని కొనియాడారు. కార్యక్రమంలో చిన్ననర్సయ్య, ఉపా.ధ్యాయులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
బోధన్
17
నిజామాబాద్ । ఆదివారం 27 ఆగస్టు 2017
బోధన్ । ఎడపల్లి । రెంజల్ । నవీపేట । కోటగిరి । వర్ని । రుద్రూరు

'సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళనలు ఉధృతం'

బోధన్‌టౌన్: మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని ము న్సి పల్ కార్మికులు స్పష్టం చేశారు. ఈ నెల 29,30వ తేదీల లో డిమాండ్ల సాధన కోసం కార్మికులు నిర్వహించనున్న సమ్మె నోటీసును శనివారం మున్సిపల్ కమిషనర్ స్వామి నాయక్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణప్రగతిశీల మున్సి పల్ వర్కర్స్ యూనియన్(ఐఎఫ్‌టీయూ)రాష్ట్ర నాయకులు బి. మల్లేష్, నాయకులు పర్వయ్య, గంగారాం, పోశెట్టి, గంగామణి, కళావతి పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

దోమల నివారణకు ప్రత్యేక చర్యలు



మహ్మద్ సోఫీ, ఈవోపీఆర్డీ, రెంజల్

ఆంధ్రజ్యోతి: మండలంలోని గ్రామాల్లో దోమల నివారణ చర్యలు చేపడుతున్నారా?

ఈవోపీఆర్డీ: 14వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా అన్ని గ్రామాల్లో దోమల నివారణ మందులను పిచికారి చేసి మురికి కాలువలను శుభ్రపర్చాలని ఆదేశాలను జారీ చేశాం. దోమల నివారణ మందును పిచికారి చేయలేదని ఎవరైన ఫిర్యాదు చేస్తే సంబంధిత కార్యదర్శులపై చర్యలు తీసుకుంటాం.

ఆంధ్రజ్యోతి: మండలంలో ఎన్ని గ్రామాల్లో వందశాతం పన్నులు వసూలయ్యాయి.?

ఈవోపీఆర్డీ: మండలంలోని బాగేపల్లి, కూనేపల్లి గ్రామాల్లో వందశాతం ఇంటి పన్నుల వసూలయ్యాయి. కొన్ని గ్రామాలలో 90శాతం మేరకు వసూలయ్యాయి. త్వరలో అన్ని గ్రామాలలో ఇంటిపన్నులు వసూలు చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం.

ఆంధ్రజ్యోతి: వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం లక్ష్యం పూర్తయ్యేదెప్పుడు?

ఈవోపీఆర్డీ: ప్రతి ఒక్కరికి వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంపై అవగాహన కల్పించాం. ఇప్పటికే 60శాతంపైనే వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేశాం. బాగేపల్లి, కందకుర్తి గ్రామాలలో వంద శాతం మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తయ్యాయి. త్వరలో మిగతా గ్రామాలలో పూర్తి చేస్తాం. మరుగుదొడ్ల నిర్మాణాలు చేపట్టకపోతే చర్యలు తీసుకుంటాం.

-రెంజల్

లెన్స్ స్టోరీ

గుహగా మారిన బస్టాండ్



రుద్రూరు: మండలంలోని రాణంపల్లి ఎక్స్‌రోడ్డు వద్ద ఉన్న బస్టాండ్ గుహగా మారింది. ఇటీవలే రోడ్డు విస్తరణ పనుల్లో ఎత్తు ఎక్కువగా పెంచడంతో ఈ బస్టాండ్ కాస్త గుహగా మారడంతో ప్రయాణికులు బస్టాండ్‌లోకి వెళ్లడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బస్టాండ్‌లో నిల్చోలేని పరిస్థితులు తలెత్తాయి. లోనికి వెళ్తే వచ్చే బస్సులు కనిపించకుండా పోతున్నాయి. బస్టాండ్ ఎత్తుపెంచాలని ప్రయాణికులు కోరుతున్నారు.

మోచీ కాలనీలో అస్తవ్యస్తంగా డ్రైనేజీ

బోధన్‌టౌన్: పట్టణంలోని 31వ వార్డు మోచికాలనీలో సీసీడ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. దీంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధ్వానంగా మారిన డ్రైనేజీలలోని మురుగు నీరు ఇళ్ల ముందుకు రావడంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నామని కాలనీ వాసులు ఆవే దన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి అస్తవ్యస్తంగా మారిన డ్రైనేజీని బాగు చేయించాలని స్థానికులు కోరుతున్నారు.



ఇళ్ల ముందుకు మురుగు నీరు ఇలా..

కొలువుదీరిన గణనాథులు



కోటగిరిలో..



రుద్రూరులో కొలువుదీరిన గణనాథుడు

బోధన్: వినాయక చవితి సందర్భంగా శుక్రవారం బోధన్ నియోజకవర్గంలోని మండలాలు, గ్రామాల్లో అన్ని గ్రామాల్లో మండపాల్లో గణనాథుడిని ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేశారు. పట్టణంలోని శివాలయ ప్రాంగణంలో వినాయకుడి ప్రతిమను ప్రతిష్ఠించారు. డీసీసీబీ చైర్మన్ గంగాధర్‌పట్వారీ, మున్సిపల్ చైర్మన్ ఆనంపల్లి ఎల్లమయ్య, మున్సిపల్ కమిషనర్ స్వామినాయక్ పాల్గొన్నా రు. శివాలయం, మారుతీమందిరం కమిటీ చైర్మన్లు సాయినాథ్, గుమ్ముల అశోక్‌రెడ్డి, మాజీఆలయ కమిటీ చైర్మన్లు బుజ్జి, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు పాల్గొన్నారు.

రుద్రూరులో..

రుద్రూరు: మండలంలోని శుక్రవారం ఆయా గ్రామాల్లో గణనాథులను ప్రతిష్ఠించారు. రుద్రూరులోని సార్వజనిక్ గణేష్ మండలి 67వ వార్షికోత్సవంలో భాగంగా గణనాథుడి ప్రతిష్ఠాపన ఘనంగా నిర్వహించారు. మండల వైస్ఎంపీపీ సంజీవ్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ చంద్రశేఖర్, మార్కెట్‌కమిటీ చైర్మన్ నారోజిగంగారాం, ఎంపీటీసీలు తోటవిజయలక్ష్మీపాల్గొన్నారు.

కోటగిరిలో..

కోటగిరి: మండలంలో శుక్రవారం వినాయక చవితిని పురస్కరించుకుని పోతంగల్‌లో మట్టి వినాయకుల ప్రతిమలను ఉచితంగా అందజేశారు. మండలంలో ఆ యా సంఘాల ఆధ్వర్యంలో గణేష్ మండపాలను ఏ ర్పాటు చేసి గణనాథులను ప్రతిష్ఠించారు. జడ్పీటీసీ శ ంకర్, ఎంపీపీ సులోచన, సర్పంచ్ పాల్గొన్నారు.

రూరల్‌లో..

బోధన్‌రూరల్/రెంజల్: మండలంలోని ఆయా గ్రామాల్లో శుక్రవారం వినాయక చవితి పర్వదిన వేడుక లను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుం చి గణపతి మండపాలు, ఆలయాల్లో ప్రతిష్ఠించిన విగ్రహాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్థులు, మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

ఎడపల్లిలో..

ఎడపల్లి: మండలంలోని అన్ని గ్రామాల్లో శుక్రవారం వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. గణేష్ మండపాల్లో గణనాథులను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

వర్నిలో ..

వర్ని: మండలంలో శుక్రవారం గణేష్ చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తగిలేపల్లిలో వీఎంఆర్ చా రిటబుల్‌ట్రస్టు అధినేత మాల్యాద్రిరెడ్డి సహకారంతో మైక్ సెట్‌ను అందించారు. జడ్పీటీసీ గుత్పభాస్కర్‌రెడ్డి, ఎంపీపీ చింగ్లీబాయిభజ్యానాయక్, మండలకాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు పాండు, శంకర్, మొబైల్‌శ్రీను పాల్గొన్నారు.

'నవీపేట ఆసుపత్రి.. మోడల్ పీహెచ్‌సీగా రూపుదిద్దుకోవాలి'

నవీపేట: నవీపేట ప్రభుత్వ ఆసుపత్రి మోడల్ కమ్యూనిటీ హెల్త్‌సెంటర్(పీహెచ్‌సీ)గా రూపుదిద్దుకోవాలని డీఎంహెచ్‌వో వెంకట్ అన్నారు. శనివారం నవీపేట ప్రభుత్వ ఆసుపత్రిని డీఎంహెచ్‌వో ఆకస్మికంగా తనిఖీ చేశారు. నిజామాబాద్ మెడికల్ కళాశాలకు అనుబంధంగా ఉన్న నవీపేట కమ్యూనిటీ హెల్త్‌సెంటర్‌లోని ఆపరేషన్ థియేటర్‌లో కాన్పుల ఆపరేషన్ చేయడానికి అత్యాధునికరమైన యంత్రసామగ్రిని సమకూర్చమని తెలిపారు. త్వరలోనే ఆసుపత్రిలో కాన్పుల ఆపరేషన్లు ప్రారంభించడానికి చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. డెంగ్యూ, స్వైన్‌ఫ్లూ వ్యాధుల నివారణకు తగిన చర్యలు తీసుకుంటున్నామని ఆయన వివరించారు. ఈ కార్య క్రమంలో మెడికల్ ఆఫీసర్ అరవింద్, సబ్‌యూనిట్ ఆఫీసర్ వెంకటేశ్వర్‌రావు, కంటివైద్యులు సతీష్ పాల్గొన్నారు.

ఎడపల్లిలో భారీ వర్షం.. నీటమునిగిన పంటపొలాలు

ఎడపల్లి: మండలంలో శుక్రవారం రాత్రి భారీవర్షం కురిసింది. రాత్రంత భారీవర్షం పడటంతో పలు గ్రామాల్లోని చెరువులకు జలకళ సంతరించుకుంది. జాన కంపేట శివారులోని పంటపొలాలు నీటమునిగాయి. మంగళ్‌పాడ్ గ్రామంలోని పాఠశాల ప్రాంగణం జలమయమై చెరువును తలపించింది.

రెంజల్‌లో 6సెంటిమీటర్ల వర్షం

●మళ్లి తెగిన మొండివాగు

రెంజల్: మండలంలో శుక్రవారం అర్ధరాత్రి కురిసిన భారీ వర్షానికి రెంజల్ మొండివాగు తాత్కాలిక వంతెన మళ్లి తెగింది. నీళ్ల ప్రవహించడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తాయి. మండలంలో 6సెంటిమీటర్లు, 8 మిల్లిమీటర్ల వర్షం కురిసినట్లు తహసీల్దార్ వినయ్‌సాగర్ తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ బూత్ కమిటీల ఏర్పాటు

బోధన్: బోధన్ మండలంలోని గ్రామగ్రామాన కాంగ్రెస్‌పార్టీ బూత్ కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు కాంగ్రెస్‌పార్టీ జిల్లాప్రధాన కార్యదర్శి అల్లెరమేష్ అన్నారు. శనివారం బోధన్ మండలంలోని తగ్గెల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్‌పార్టీ రాబోయే రోజుల్లో అధికారంలోకి వస్తుందని స్పష్టం చేశారు. యూత్‌కాంగ్రెస్ నాయకులు నరేందర్‌రెడ్డి, దేవురావు, నాగరాజు, లక్ష్మణ్ పాల్గొన్నారు.

రెంజల్‌లో..

రెంజల్: మండలంలోని కందకుర్తి, బాగేపల్లి, తాడ్‌బిలోలి తదితర గ్రామాలలో కాంగ్రెస్‌బూత్‌కమిటీ ఎన్నికలను నిర్వహించారు. శనివారం కందకుర్తిలో మండల పార్టీ అధ్యక్షుడు సాయిరెడ్డి, సాటాపూర్ సర్పంచ్ మహ్మ ద్ జావీద్, బాగేపల్లిలో జడ్పీటీసీ నాగభూషణంరెడ్డి, తాడ్‌బిలోలిలో ఎంపీపీ మొబిన్‌ఖాన్ ఆధ్వర్యంలో గ్రామబూత్‌కమిటీ నియామకాలు జరిగాయి. కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సోయాబీన్ సస్యరక్షణపై అవగాహన సదస్సులు

రెంజల్: సోయాబీన్‌పంటకు ఆశిస్తున్న తెగుళ్లు, సస్యరక్షణ చర్యలపై బోర్గాం, కందకుర్తి గ్రామాలలో ప్రొజెక్టర్ ద్వారా శిక్షణ అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈసందర్భంగా ఏవో సిద్దిరామేశ్వర్ పలు అంశాలపై వివరించారు. వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ఘనంగా పురాణం సమాప్తి

రుద్రూరు: మండలంలోని రాణంపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గల లసులేమాన్‌ఫారం గైనిగుట్టపై గల బసవేశ్వర శివమందిరంలో శనివారం పురాణం సమాప్తి కార్యక్రమంలో భాగంగా భక్తులకు ప్రతి సంవత్సరంలాగే ఈ ఏడాది కూడా పుంటికూర, జొన్నరొట్టెలు, అన్నదాన కార్యక్రమాన్ని పెద్దఎత్తున ఏర్పాటు చేశారు. అంతకు ముందు భక్తులు మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు అనంత్‌మహరాజ్, నారాయణ రావుపటేల్, గంగాధర్‌దేశాయ్, శివరాం, సాయాగౌడ్ పాల్గొన్నారు.

'గోహత్యలు జరగకుండా చర్యలు తీసుకోవాలి'

కోటగిరి: హిందూవులు దైవంగా భావించే గోమాతను బక్రీద్ సందర్భంగా గోహత్యలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని మండల బీజేపీనాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం కోటగిరి ఎస్సై బషీర్‌అహ్మద్‌కు వినతిపత్రం అందజేశారు. బీజేపీ మండల అధ్యక్షుడు కట్టురమేష్ రాజు మహరాజ్, గజానన్, సాయిలు, శ్రీనివాస్, మహేష్, మల్లేష్ పాల్గొన్నారు.

ఘనంగా అడ్కాస్ లింగమయ్య జాతర

కోటగిరి: పంచలింగాలలో ఒక్కటైన అడ్కాస్‌లింగమయ్య జాతర శనివారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని అడ్కాస్‌పల్లి సమీపంలో లింగ మయ్య ఆలయంలో ప్రత్యేకపూజలు చేశారు. ఆయా మండలాల నుంచి భక్తులు పెద్దసంఖ్యలో భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు.

'మహిళా లోకానికి ఎంపీ కవిత ఆదర్శం'

కోటగిరి: తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషిస్తూ తెలంగాణ సా. దించేంత వరకు అవిశ్రాంతంగా పోరాడిన ప్రజాప్రతినిధి ఎంపీ కవిత మహిళలకు ఆదర్శమని కోటగిరి సర్పంచ్ స్వరూప పేర్కొన్నారు. మండల కేంద్రంలో శనివారం ఎంపీకవిత చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. వెంకటరమణ, లలిత, కవిత, సరిత, గంగామణి, సావిత్రి, లక్ష్మీ పాల్గొన్నారు.

ఆవుల అమ్మకాలపై పోలీసుల నిఘా..

రెంజల్: బక్రీద్‌పండుగను దృష్టిలో ఉంచుకుని శనివారం సాటాపూర్ సంత కావడంతో భారీ బందోబస్తు ఏర్పాటు చేశామని ఆవులను విక్రయించకుండా ముందస్తుగా మండలంలోని అన్ని సరిహద్దుల్లో పోలీసు చెక్‌పోస్టు లను ఏర్పాటు చేసినట్లు బోధన్‌రూరల్ సీఐ గోవర్ధనగిరి అన్నారు. శనివారం ఆయన మండలలోని సాటాపూర్, కందకుర్తి చెక్‌పోస్టులను పరిశీలించారు. సంతలో ఎస్సై ప్రభాకర్ నేతృత్వంలో క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టా రు. ఆయన వెంట రెంజల్ ఎస్సై ప్రభాకర్, తదితరులున్నారు.

కందకుర్తి సర్పంచ్‌గా యాదవ్‌రావు

రెంజల్: మండలంలోని ఎంపీ కవిత దత్తత తీసుకున్న కందకుర్తి గ్రామ సర్పంచ్‌గా యాదవరావును నియమిస్తూ ఉత్తర్వులను ఈవో పీఆర్‌డీ మహ్మద్‌సోఫీ అందజేశారు. గ్రామకార్యదర్శి శివచరణ్ పాల్గొన్నారు.

నాగన్‌పల్లి ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నభోజనం తనిఖీ

బోధన్‌రూరల్: బోదన్ మండలంలోని నాగన్‌పల్లి ప్రభుత్వ పాఠశాలలో శని వారం తహసీల్దార్ గంగాధర్ మధ్యాహ్నభోజనాన్ని తనిఖీ చేశారు. విద్యార్థు లకు నాణ్యమైన భోజనాన్ని అందించాలన్నారు. సర్పంచ్ శ్రీనివాస్ రావు, పా ఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో స్కూల్ బ్యాగుల పంపిణీ

రుద్రూరు: మండల కేంద్రంలోని ఎస్సీ, ఎస్టీ కాలనీలలో గల అంగన్‌వాడీ సెంటర్‌లో శనివారం లయన్స్‌క్లబ్ ఆఫ్ బోధన్‌సేవా ఆధ్వర్యంలో నాగమణి జ్ఞాపకార్థం విద్యార్థులకు స్కూల్‌బ్యాగులు, పలకలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ ప్రతినిధులు శ్యాంసుందర్, ఎంవీ.గంగారాం, శివసాయిప్రసాద్, అంగన్‌వాడీ టీచర్ గంగామణి పాల్గొన్నారు.

'బీసీ వర్గీకరణను స్వాగతిస్తున్నాం'

ఇందూరు: కేంద్రం బీసీల వర్గీకరణ చేపట్టాలని నిర్ణయం తీసుకోవడాన్ని స్వాగతిస్తున్నామని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు వెంకులు అన్నారు. శనివారం బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏబీసీడీ ఈ వర్గీకరణ దేశవ్యాప్తంగా జరగాలన్నారు. దీనిని బీసీ సంఘాలు స్వాగతిస్తున్నాయని తెలిపారు. బీసీలకు క్రిమిలేయర్ పద్ధతి ద్వారా ప్రభుత్వ ఉద్యోగాలు ఉన్నవారికి నష్టం జరుగుతుందన్నారు. బీసీ కేటగిరి చేపట్టడానికి కమిషన్ వేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అనంతరం బీసీ యువజన సంఘం జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మొగిలి గిద్ద రామ్మోహనచారీ, కోయేడి నర్సింలు, సంతోష్, రమేష్, రవి, నరేష్, నరేందర్ పాల్గొన్నారు.



ఆర్యనగర్ శివారులో వర్షం నీరు ఇలా..



బ్యాంకు కాలనీ సమీపంలో పొంగి ప్రవహిస్తున్న పొంగ్రా వాగు



రోటరీనగర్‌లో..

నగరంలో లోతట్టు ప్రాంతాలు జలమయం

◆ డ్రైనేజీ వ్యవస్థ లేక నిలిచిపోయిన వర్షపు నీరు ◆ ఇళ్లలోకి చేరిన వర్షం నీరు ◆ తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలు

ఇందూరు: నగరంలో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. శివారు కాలనీలలో శుక్ర, శనివారాల్లో కురిసిన వర్షానికి రోడ్లపైనే వర్షంనీరు నిలిచి చెరువులను తలపిస్తున్నాయి. కొత్తగా ఏర్పడిన కాలనీల్లో డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో ప్రజలకు శాపంగా మారింది. చిన్నపాటి వర్షానికి రోడ్లన్నీ వర్షం నీటితో నిండిపోయి పారడానికి తోవ లేకుండా పోతుంది. రోడ్లపై నిలిచిన వర్షం నీరు పరిసరాల్లోని ఇండ్లలోకి చేరిపోయాయి. రాత్రంతా శివారు కాలనీలైన రోటరీనగర్, న్యాల్‌కల్‌రోడ్, ఇంద్రాపూర్‌కాలనీ, అహ్మదాపూర్ కాలనీ, సంతోష్ నగర్, ఆర్యనగర్, తదితర కాలనీలలో వర్షపు నీరు నిలిచిపోయాయి. వర్షంనీరు ఇళ్లలోకి చేరి పరిసరాలు దుర్గంధంగా తయారయ్యాయి. లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలు తమ నివాస గృహాల్లోకి వచ్చిన వర్షంనీటితో జాగారం చేశారు. నిద్రాహారాలు మాని తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. మురికి కాలువలు ఉన్న చోట ఆక్రమణలకు గురవవడంతో వర్షంనీటి ప్రవాహానికి ఆటంకం ఏర్పడుతుంది. దీంతో మురుగునీరు రోడ్లపై నుంచి పారుతుంది. మరికొన్ని చోట్ల శివారు కాలనీలలో ఖాళీ ప్లాట్లు, మట్టిరోడ్లలో వర్షంనీరు నిలిచి బురద గుంతలు, చెరువులా తయారై దర్శనమిస్తున్నాయి. నిలిచిపోయిన నీటిలో ఈగలు, దోమలు ఆవాసం ఏర్పర్చుకొని స్థానికంగా నివాసం ఉండే ప్రజలు రోగాలబారిన పడుతున్నామని వాపోతున్నారు. కాలనీలకు వచ్చే ప్రజాప్రతినిధులు, అధికారులకు ఎన్నిసార్లు చెప్పిన తమ మొరను పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వర్షం పడితే ఇళ్లలోకి నీరు చేరి నానా అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాలకులు, అధికారులు తమ సమస్యలు తీర్చాలని, చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.





సమావేశంలో మాట్లాడుతున్న తాహెర్

'పార్టీని బూత్ స్థాయి నుంచి బలోపేతం చేయాలి'

నిజామాబాద్ అర్బన్: పార్టీని బూత్‌స్థాయి నుంచి బలోపేతం చేసేందుకు ప్రతీ ఒక్క కార్యకర్త కృషి చేయాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాహెర్ బిన్ హందాన్ పిలుపునిచ్చారు. శనివారం సాయంత్రం జిల్లా కాంగ్రెస్ కార్యా లయంలో అర్బన్ ఇన్‌చార్జి మహేష్‌కుమార్‌గౌడ్, నగర అధ్య క్షుడు కేశ వేణుల తో కలిసి ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. నగరానికి సంబంధించిన బూత్ కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని మరింత బలోపేతం చేసేందుకు బూత్‌స్థాయి కమిటీలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతూ ప్రజల్లో ఉంటూ పార్టీని బలోపేతం చేయాలన్నారు. అధికార పార్టీ టీఆర్ఎస్ అవినీతిని ఎండగడుతూ ప్రజల్లోకి వెళ్లాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు బొబ్బిలి రామకృష్ణ, నాగరాజు, జావెద్ అక్రం, ఆకుల మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

ఇంజనీర్ కుటుంబానికి న్యాయం చేయాలి

- ధర్నా నిర్వహించిన పీఆర్ ఇంజనీర్లు

ఖిల్లా: జగిత్యాల జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీర్ ఆత్మహత్య చేసుకునే పరిస్థితులను కల్పించిన ఉన్నతాధికారిని వెంటనే సస్పెండ్ చేయాలని పంచాయతీరాజ్ ఇంజనీర్లు డిమాండ్ చేశారు. శనివారం జిల్లా పరిషత్ కార్యాలయం ఎదుట ఇంజనీర్ ఆత్మహత్యకు నిరసనగా ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఇంజనీర్లు మాట్లాడుతూ ఆసిఫాబాద్ జిల్లాలో డివిజన్ పంచాయతీరాజ్ శాఖ విజిలెన్స్ విభాగంలో క్వాలిటీ కంట్రోల్ ఇంజనీర్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీకాంత్ ఉన్న తాధికారి వేధింపుల కారణంగా ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. ఈ ధర్నాలో పంచాయతీరాజ్ ఇంజనీర్ల సంఘం రాష్ట్ర రిజినల్ కార్యాదర్శి, జిల్లా అధ్యక్షుడు బాబురావు, ప్రధానకార్యదర్శి రాజేశ్వర్, కోశాధికారి మహేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు నర్సింహా, కల్పన, ఇంజనీర్లు ప్రభాకర్‌గుప్త, డిప్యూటీ ఇంజనీర్ జలందర్, సిబ్బంది పాల్గొన్నారు.

అనుమతి లేకుండా వ్యాపారాలు చేస్తే చర్యలు

◆మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి



..మార్కెట్‌లో అక్రమంగా నిలువ ఉంచిన బెల్లం, ఉల్లిపాయలు

ఖిల్లా: పాత వ్యవసాయమార్కెట్(కిసాన్‌గంజ్)లో అనుమతులు లేకుండా వ్యాపారాలు నిర్వహిస్తే మార్కెట్ కమిటి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం ఆయన ఆకస్మీకంగా కిసాన్‌గంజ్‌లో తనిఖీలు చేశారు. మార్కెట్ యార్డ్‌లో అనుమతులు తీసుకుని మార్కెట్ ఫీజు చెల్లించకుండా ఉల్లిగడ్డల వవ్యాపారాలు చేస్తున్నట్లు ఆయన దృష్టికి వచ్చిందన్నారు. దీంతో ఇకపై జీరోలో వ్యాపారాలు నిర్వహించరాదని వ్యాపారస్తుడిని హెచ్చరించారు. అదే విధంగా అనుమతులు తీసుకోకుండా బెల్లం వ్యాపారం చేస్తూ మార్కెట్‌కమిటీ ఆదాయానికి గండికొడుతున్న బెల్లం వ్యాపారుడిని సైతం హెచ్చరించారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ గంజ్‌లో అనుమతులు లేకుండా వ్యాపారాలు చేస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. వ్యాపారస్తులు తప్పకుండా అనుమతులు(లైసెన్సులు) తీసుకోవాలని ఆదేశించారు. మార్కెట్ ఆదాయానికి గండి కొట్టే వారెవరైన సహించేది లేదని ఆయన అన్నారు. డైరక్టర్లు జుగల్‌కిషోర్‌పాండే, కూరగాయల మార్కెట్ కమిటీ సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా ఉపాధ్యాయుడికి తెలంగాణ రత్న అవార్డు

నిజామాబాద్ అర్బన్: జిల్లాకు చెందిన ఉపాధ్యాయుడు, వ్యక్తిత్వ వికాస నిపుణుడు హజారే శ్రీనివాస్ రాష్ట్రస్థాయి తెలంగాణ రత్న అవార్డుకు ఎంపికయ్యారు. విశాఖకు చెందిన అర్పిత సాహిత్య సాంస్కృతిక స్వచ్ఛంద సేవా సంస్థ 16వ వార్షికోత్సవ సందర్భంగా శ్రీనివాస్‌ను రాష్ట్రస్థాయి అవార్డుకు ఎంపిక చేశా రు. శ్రీనివాస్ జక్రాన్‌పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హిందీ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యారు. అక్టోబర్ 30న విశాఖపట్నంలోని కళాభారతి ఆడిటోరియం లో జరిగే కార్యక్రమంలో అవార్డును అందజేస్తారు.

నగరంలో నేడు..

.. ఐదో జోన్ కార్యవర్గ సమావేశం

పెద్దబజార్: నగరంలోని వర్నిరోడ్‌లోగల గుజరాత్ ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం ఉదయం 11గంటలకు భారతీయ జనతాపార్టీ నిజామాబాద్ ఐదో డివిజన్ కార్య వర్గం సమావేశం నిర్వహిస్తున్నట్లు ఐదో జోన్ అధ్యక్షుడు పుట్ట రవీందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ అర్బన్ మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారా యణ, జిల్లా అధ్యక్షుడు పల్లె గంగారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ధన్‌పాల్ సూర్యనారా యణ గుప్త, జిల్లా ప్రధాన కార్యదర్శి అడ్లూరి శ్రీనివాస్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు న్యా లంరాజు, బీజేపీ నగర అధ్యక్షుడు యెండల సుధాకర్ హాజరవుతారన్నారు. ఈ సమా వేశానికి 5వ జోన్‌లోని జాతీయ, రాష్ట్ర జిల్లా నాయకులు 5వ జోన్‌లోని 27,30,31, 32,33,34,36,37,38,39 డివిజన్‌లలోని బూత్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొంటారని ఆయన తెలిపారు.

..ఆర్యవైశ్య వధూవరుల పరిచయ వేదిక

ఇందూరు: సుమంగళి సేవాసంస్థ ఆధ్వర్యంలో ఆదివారం ఆర్యవైశ్య వధూవరుల పరిచయ వేదిక కార్యక్రమం నిర్వహించనున్నట్లు వ్యవస్థాపక అధ్యక్షులు పార్శిఆత్మారాం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో జరిగే కార్యక్రమానికి ఆర్యవైశ్య పెళ్లీడుకు వచ్చిన యువతి యువకులు విచ్చేయాలన్నారు. ఇష్టమైన జీవితభాగస్వామిని ఎంపిక చేసుకోవడానికి తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. వివరాలకు సెల్ నెంబర్ 9246913222ను సంప్రదించాలన్నారు.

..చిలుముల బ్రహ్మయ్య సంస్మరణ సభ

నిజామాబాద్ కల్చరల్: రూపశిల్పి కళాబ్రహ్మ స్వర్గీయ చిలుముల బ్రహ్మయ్య సంస్మరణ సభను ఆదివారం గౌతమీ కళాసమితి ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు కార్యదర్శి గంగాధర్ ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలోని మానిక్‌భవన్ పాఠశాలలో జరిగే సంతాపసభకు రంగస్థల కళాకారులు, కవులు, సాంకేతిక నిపుణులు, బ్రహ్మయ్య మిత్రులు, అభిమానులు విచ్చేయాలని కోరారు.

.. మెగా రక్తదాన శిబిరం

నిజామాబాద్ అర్బన్: తెలంగాణ సామాజిక పోరాటసమితి రాష్ట్ర నాయకుడు ఉప్పు సంతోష్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆదివారం జిల్లా కేంద్రంలోని రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంక్‌లో మెగా రక్తదానం శిబిరం ఏర్పాటు చేయనున్నారు. జిల్లాలోనే ఇదివరకు ఎప్పుడు జరగని విధంగా సుమారు 200 మంది రక్తదానం చేయనున్నారు. జిల్లా కేంద్రంతో పాటు బోధన్ పట్టణంలో 100 మంది, నియోజకవర్గంలోని నాలుగు మండలాలలో సైతం రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొననున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

ఆర్టీసీ విచారణ కేంద్రం

నిజామాబాద్	08462 - 220011
నిజామాబాద్	99592 26022
కామారెడ్డి	08468 - 220281
ఆర్మూర్	73828 43238